పేజీలు :12
వెల :5/-
జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com
# మీడియా టుడే
CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మన మీడియా - మన సమాజం
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham
సంపుటి : 01 సంచిక : 140 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) శుక్రవారం 21-8-2026 పేజీలు 12 వేల 5/-



హైదరాబాద్, ఆగస్టు 20
దేశవ్యాప్తంగా యువతను కబళిస్తున్న అతిపెద్ద ముప్పుగా డ్రగ్స్ మారుతున్నాయి. ఒకప్పుడు అంచులకే పరిమితమైన మత్తు పదార్థాలు నేడు పట్టణాలు, గ్రామాలు అన్న తేడా లేకుండా విద్యార్థుల జీవితాల్లోకి చొచ్చుకొస్తున్నాయి. చదువు, ఉద్యోగం, లక్ష్యాలు అనే మాటలు వెనక్కి నెట్టబడుతూ, క్షణిక ఆనందం పేరుతో యువత తమ భవిష్యత్తును తామే కాల్చుకుంటున్న దృశ్యం సమాజాన్ని ఆందోళనకు గురిచేస్తోంది. డ్రగ్స్ బారిన పడుతున్న యువతలో ఎక్కువ మంది మొదటిసారి మత్తును "ట్రై చేయడమే" అని భావిస్తున్నారు. స్నేహితుల ఒత్తిడి, పార్టీల సంస్కృతి, సామాజిక మాధ్యమాల్లో కనిపించే తప్పుడు గ్లామర్‌ఇవన్నీ కలిసి మత్తు పదార్థాలను సాధారణ విషయంలా చూపిస్తున్నాయి. ఒకసారి అలవాటు పట్టిన తర్వాత బయటపడటం ఎంత కష్టమో అనుభవించే వరకు ఎవరికీ అర్థం కావడం లేదు. ఈ మత్తు వ్యసనం వ్యక్తిగత సమస్యగా మాత్రమే మిగలడం లేదు. కుటుంబాలను చీల్చేస్తోంది, చదువులను మధ్యలో ఆపేస్తోంది, నేరాలకు దారి తీస్తోంది. డ్రగ్స్ కోసం డబ్బు అవసరమై చిన్న చిన్న తప్పులు, ఆపై పెద్ద నేరాలు జరిగే పరిస్థితులు పెరుగుతున్నాయి. యువత చేతుల్లో డ్రగ్స్ ఉంటే, సమాజం చేతుల్లో భద్రత ఉండదన్న భయానక వాస్తవం నేడు స్పష్టంగా కనిపిస్తోంది. గ్రామీణ ప్రాంతాలూ ఇప్పుడు ఈ ముప్పు నుంచి తప్పించుకోలేకపోతున్నాయి. పట్టణాల నుంచి గ్రామాలకు డ్రగ్స్ నెట్‌వర్క్ విస్తరిస్తోంది. పేదరికం, నిరుద్యోగం, నిరాశఈ మూడు కలిసి యువతను మత్తు వైపు నెట్టేస్తున్నాయి. ఉపాధి అవకాశాలు లేక, దారి చూపించే వ్యవస్థ బలహీనపడితే డ్రగ్స్ వారికి తాత్కాలిక తప్పించుకునే మార్గంగా కనిపిస్తోంది. డ్రగ్స్‌ను ఎదుర్కోవడం కేవలం పోలీస్ చర్యలతో సాధ్యం కాదు. ఇది సామాజిక యుద్ధం. కుటుంబం మొదటి గోడగా నిలవాలి. పిల్లలతో మాట్లాడే సంస్కారం, వారి మనసులో జరిగే మార్పులను గమనించే శ్రద్ధ తల్లిదండ్రుల్లో పెరగాలి. పాఠశాలలు, కళాశాలలు కేవలం పాఠాలు చెప్పే కేంద్రాలుగా కాకుండా, జీవిత విలువలు నేర్పే వేదికలుగా మారాలి. ప్రభుత్వాలు డ్రగ్స్ సరఫరాపై కఠినంగా వ్యవహరించడమే కాకుండా, పునరావాస కేంద్రాలు, కౌన్సిలింగ్ వ్యవస్థలను బలోపేతం చేయాలి. డ్రగ్స్ బారిన పడిన యువతను నేరస్తులుగా కాకుండా, మార్గం తప్పిన పిల్లలుగా చూసే దృక్పథం అవసరం. వారిని తిరిగి సమాజంలోకి తీసుకొచ్చే ప్రయత్నమే నిజమైన పరిష్కారం. యువతే దేశానికి బలం. అదే యువత మత్తుకు బానిసైతే దేశ భవిష్యత్తు చీకట్లోకి వెళ్లినట్లే. "డ్రగ్స్ వద్దు – జీవితం కావాలి" అనే స్పష్టమైన సందేశం ప్రతి వీధిలో, ప్రతి తరగతి గదిలో, ప్రతి ఇంట్లో మారుమోగాల్సిన సమయం ఇది. లేకపోతే, రేపటి సమాజం మనల్ని క్షమించదు.

- యువత చేతుల్లో డ్రగ్స్
- సమాజం ఎటు వెళ్తోంది?
- పాఠశాలలు, కళాశాలల వరకూ చొచ్చుకొస్తున్న మత్తు వల
- స్నేహం పేరుతో పరిచయం అలవాటు పేరుతో బానిసత్వం
- కుటుంబాలు, భవిష్యత్తును మింగేస్తున్న నిశ్శబ్ద విషం

# డ్రగ్స్ మత్తులో యువత



### ఆ భూముల్లో వారసత్వ సంపద
## ఆనవాళ్లు లేవు..
**హెరిటేజ్ ప్రాంతం దుర్గం చెరువు బఫర్ జోన్‌లో ఉంది**
**దానికి.. వేలం జరిగే ప్లాట్లకు సంబంధం లేదు**
**రాయదుర్గ్ పాన్‌మక్త ప్లాట్ల వేలంపై హైకోర్టులో ప్రభుత్వం వాదనలు**

హైదరాబాద్, ఆగస్టు 20 మీడియా టుడే
రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం రాయదుర్గ్ పాన్‌మక్త సర్వే నెంబర్ 83/1లోని దాదాపు పది ఎకరాల విస్తీర్ణం కలిగిన రెండు ప్లాట్ల వేలాన్ని కావాలనే కొందరు అడ్డుకోవాలని చూస్తున్నారని ప్రభుత్వం ఆరోపించింది. ఆ భూమిలో ఎలాంటి వారసత్వ సంపద ఆనవాళ్లు లేవని తెలిపింది. వేలానికి ప్రతిపాదించిన ప్లాట్లలో పురాతన శిలలకు సంబంధించిన ఆధారాలు ఉన్నాయని, ఆ భూమిని వేలం వేయరాదని పేర్కొంటూ డాక్టర్ రవీంద్రనాథ్ సూరి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై గురువారం జస్టిస్ నగేశ్ భీమపాక ధర్మాసనం విచారణ చేపట్టింది. ప్రభుత్వం తరఫున ఏఏజీ రజినీకాంత్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. 2013, 2026లో టెక్నికల్ కమిటీ ఇచ్చిన నివేదిక ప్రకారం హెరిటేజ్ ఏరియా దుర్గం చెరువు బఫర్ జోన్‌లో ఉందని, ప్రస్తుత ప్లాట్లకు దానికి సంబంధం లేదని తెలిపారు. వాదనలు విన్న ధర్మాసనం.. ప్రభుత్వం కౌంటర్ వేయాలని పేర్కొంటూ విచారణను సెప్టెంబర్ 16వ తేదీకి వాయిదా వేసింది. మరోవైపు, రాయదుర్గ్ పాన్‌మక్తలోని 83/1, 83/(పార్ట్) లలో తమకు 11.12 ఎకరాల భూమి ఉందని.. ప్రభుత్వం హద్దులు గుర్తించకుండానే అక్కడ వేలం నిర్వహణకు సంబంధించిన పనులు చేస్తోందని.. వాటిని అడ్డుకోవాలని కోరుతూ రమాదేవి, మరో 24 మంది హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ ఎన్వీ శ్రవణ్‌కుమార్ ధర్మాసనం విచారణ చేపట్టింది. కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీచేస్తూ విచారణను ఈనెల 27వ తేదీకి వాయిదా వేసింది.

### పార్టీ లైన్ దాటి మాట్లాడితే
## చర్యలు తప్పవు
**మంత్రి కొండా సురేఖ, చిన్నారెడ్డికి నోటీసులు ఇచ్చాం..**
**22-ఏపై బీఆర్ఎస్‌ది అనవసర రాద్ధాంతం: మహేశ్ గౌడ్**

నిజామాబాద్, ఆగస్టు 20 మీడియా టుడే
సీనియర్లు, జూనియర్లు ఎవరు పార్టీ లైన్ దాటి మాట్లాడినా చర్యలు తప్పవని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ హెచ్చరించారు. సీఎం రేవంత్‌రెడ్డిపై కొండా సుస్మిత చేసిన వాఖ్యలు బాధాకరమని, దానిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గురువారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం మహేశ్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. సుస్మిత వ్యాఖ్యలపై మంత్రి కొండా సురేఖకు షోకాజ్ నోటీసులు ఇచ్చామని, ఆమె వివరణ ఆధారంగా తదుపరి చర్యలు ఉంటాయని చెప్పారు. సీనియర్ నాయకుడు చిన్నారెడ్డి సైతం అలా మాట్లాడి ఉండకూడదని.. ఎలాంటి పరిస్థితిలో అలా మాట్లాడారో వివరణ కోరామన్నారు.

## 22ఏ పేరిట కాంగ్రెస్ సర్కార్ భూదోపిడీ: లక్ష్మణ్



న్యూఢిల్లీ, ఆగస్టు 20: మీడియా టుడే
తెలంగాణలో 22ఏ నిషేదిత భూముల జాబితా పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం భూదోపిడీకి పాల్పడుతోందని బీజేపీ ఎంపీ కె.లక్ష్మణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కొనసాగేది ప్రజా పాలన కాదని.. దోపిడీ పాలన అని విమర్శించారు. ఢిల్లీలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ వచ్చాక 22ఏ జాబితా నుంచి ఎన్ని వేల ఎకరాలు తొలగించారు? అందులో బడా కంపెనీలు, మంత్రుల బినామీలు ఎవరున్నారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 22ఏ పేరుతో జరిగిన అక్రమాలపై సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించే దమ్ముందా? అని ప్రశ్నించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్షమాపణలు చెప్పారంటేనే... స్కాం జరిగిందని ప్రభుత్వం ఒప్పుకొన్నట్లేనని చెప్పారు. హైదరాబాద్ చుట్టుపక్కల విలువైన స్థలం కనిపిస్తే చాలు.. రాత్రికి రాత్రే నిషేధిత జాబితాలో పెట్టేసి, 30–40% కమీషన్లు డిమాండ్ చేస్తున్నారని ధ్వజమెత్తారు. కాగా, బహిరంగ ప్రదేశాల్లో పాలిచ్చే తల్లులు, శిశువుల సంరక్షణ కోసం గౌరవప్రదమైన, సురక్షితమైన, గోప్యతతో కూడిన మౌలిక సదుపాయాలను కల్పించాలని జాతీయ మహిళా కమిషన్‌కు బీజేపీ ఎంపీ కె.లక్ష్మణ్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం మహిళా కమిషన్ చైర్మన్ విజయ కిశోర్ రహాత్కర్‌కు సామాజిక కార్యకర్త నేహాతో కలిసి ఆయన వినతిపత్రం అందించారు. తల్లి, శిశు సంరక్షణ మౌలిక సదుపాయాల కల్పన, వారి హక్కులను పరిరక్షించడం కోసం చట్టాన్ని రూపొందించేందుకు కేంద్రానికి సిఫార్సు చేయాలని విన్నవించారు.

# దేశాభివృద్ధికి దక్షిణ రాష్ట్రాలే మూలస్తంభాలు

**వీటి ప్రగతి నీటిపైనే ఆధారపడింది: అమిత్‌షా**
**రాష్ట్ర ప్రయోజనాలు కాపాడుకోవాల్సిందే**
**అయితే కొన్ని రాష్ట్రాలు ఏళ్ల తరబడి**
**నీటి కొరతను ఎదుర్కొంటున్నాయి**
**నీరు సముద్రంలోకి పోతే ఎవరికి లాభం?**
**జలవివాదాలను పరిష్కరించుకోండి**
**దక్షిణ ప్రాంతీయ మండలి సమావేశంలో**
**కేంద్ర హోం మంత్రి పిలుపు**
**నీటి ప్రాజెక్టులకు నిధులివ్వండి**
**'కాళేశ్వరం, పాలమూరు'లకు సహకరించండి**
**ఆ 19 గ్రామాలను తిరిగి తెలంగాణకివ్వండి**
**నదుల దిగువ రాష్ట్రాల హక్కులకు భంగం**
**కలగకుండా చూడండి: భట్టి, తుమ్మల**



చెన్నై, ఆగస్టు 20 మీడియా టుడే
దక్షిణ భారత రాష్ట్రాలు జలవివాదాలను పరిష్కరించుకోవాలని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా సూచించారు. దేశ ప్రగతికి ఈ రాష్ట్రాలే ప్రధాన స్తంభాలన్నారు. ఈ రాష్ట్రాల ప్రగతి నీటిపైనే ఆధారపడి ఉందని చెప్పారు. తమిళనాడులోని చెంగల్పట్టు జిల్లా మహాబలిపురం సమీపంలో గురువారం జరిగిన 31వ దక్షిణ ప్రాంతీయ మండలి (సదరన్ జోనల్ కౌన్సిల్) సమావేశంలో ఆయన ప్రసంగించారు. 'ఒకరి రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుకోవడం తప్పు కాదు. అయితే రాష్ట్రాలు ఏళ్ల తరబడి నీటి కొరతను ఎదుర్కొంటుండగా.. ఆ నీరు సముద్రంలోకి వృథాగా పోతుంటే ఎవరికీ ప్రయోజనం చేకూరదు' అని స్పష్టం చేశారు. కేంద్ర జలశక్తి, హోం శాఖలు, అంతర్రాష్ట్ర మండలి, ఆయా రాష్ట్రాల భాగస్వామ్యంతో జరిగే సంయుక్త సమావేశాల ద్వారా దక్షిణ రాష్ట్రాలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న నీటి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాల్సిన అవసరం ఉందని నొక్కిచెప్పారు. 'ఉత్తర భారతదేశంలో నదీ జలాల పంపిణీకి సంబంధించిన 8 సమస్యల్లో ఐదు బ్రిటిష్ పూర్వకాలం నుంచే కొనసాగుతున్నాయి. ఐదు నెలల క్రితం వీటిపై తుది ఒప్పందం కుదిరింది. బ్రహ్మపుత్ర నుంచి గోదావరి, కావేరి వరకు ప్రధాన నదులను అనుసంధానించడం ద్వారా.. రాబోయే వందేళ్ల పాటు దేశం నీటి కొరతను ఎదుర్కొనకుండా చూడవచ్చు. ఈ చొరవ బహుళ జలమార్గాల ఏర్పాటుకు కూడా దోహదపడుతుంది. ఇంధనం ఆదా అవడమే కాకుండా పర్యావరణం మెరుగుపడుతుంది. అంతేగాక తక్కువ ఖర్చుతో కూడిన రవాణా వ్యవస్థ కూడా ఏర్పడుతుంది' అని తెలిపారు. ఐటీ, ఆటోమొబైల్స్, ఔషధ తయారీ, మౌలిక సదుపాయాల కల్పన వంటి రంగాల్లో దక్షిణ భారతం కీలకపాత్ర పోషిస్తోందని.. అందుకే భారీ మొత్తంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డీఐ) ఈ ప్రాంతానికి వచ్చాయని అమిత్‌షా ప్రశంసించారు. 'దక్షిణాది అభివృద్ధి ప్రస్థానం ప్రధానంగా మూడు స్తంభాలపై ఆధారపడి ఉంది. అవి.. అధిక అక్షరాస్యత రేటు, నైపుణ్యం కలిగిన మానవ వనరులు, సముద్ర వనరుల వినియోగంలో సాంకేతిక నైపుణ్యం. ఆవిష్కరణలు, ఆదాయ వనరుల పెంపుదలలో దక్షిణాది ప్రజలు, ఇక్కడి ప్రభుత్వాలు ఉత్తమ సంప్రదాయాలను నెలకొల్పారు. ఈ రెండు అంశాల్లో భారతదేశం మొత్తం దక్షిణ భారతం నుంచి స్ఫూర్తి పొందాలి' అని చెప్పారు.త

## మహారాష్ట్ర విద్యా మంత్రి రాజీనామా చేయాలి: అభిజీత్ దీప్కే

లాతూర్, ఆగస్ట్ 20: మీడియా టుడే
మహారాష్ట్రలో ప్రభుత్వ పాఠశాలల దుస్థితిపై కాక్రోచ్ జనతా పార్టీ కన్వీనర్ అభిజీత్ దీప్కే తీవ్ర విమర్శలు చేశారు. విద్యార్థుల కంటే మంత్రుల పెంపుడు కుక్కలు మెరుగైన వసతులు పొందుతున్నాయని వ్యాఖ్యానించారు. పాఠశాలల అభివృద్ధిలో విఫలమైన మహారాష్ట్ర పాఠశాల విద్యాశాఖ మంత్రి దాదా భూసే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పాఠశాలల అభివృద్ధి కోరుతూ 'స్కూల్ ఠీక్ కరో' పేరుతో సీజేపీ గతవారం ఒక ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇందులో భాగంగా దీప్కే గురువారం.. మహారాష్ట్రలోని లాతూర్ జిల్లా ఉజని గ్రామంలో జిల్లా పరిషత్ స్కూల్‌ను సందర్శించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల దుస్థితికి ప్రజాప్రతినిధులు, మంత్రులను బాధ్యులుగా చేయాలన్నారు. చాలా పాఠశాలల్లో సరైన తరగతి గదులు, బెంచీలు, మరుగుదొడ్లు వంటి కనీస సదుపాయాలు లేవని, ఇక కొన్ని పాఠశాలల్లో విద్యార్థులను జంతువుల కంటే దారుణంగా చూస్తున్నారని మండిపడ్డారు. మంత్రులు, ఎమ్మెల్యేలు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని.. అప్పుడు సగటు విద్యార్థులు పడే బాధలు వారికి తెలిసి వస్తాయన్నారు.

## 22ఏపై ప్రతి ఫిర్యాదునూ పరిష్కరిస్తాం
**ప్రజలకు భరోసా కల్పించేలా 'రెవెన్యూ' చర్యలు.. నేటి నుంచి జిల్లాల వారీగా రెవెన్యూ సమీక్షలు**

హైదరాబాద్, సత్తుపల్లి, ఆగస్టు 20 మీడియా టుడే
22ఏ భూముల విషయంలో ప్రజలకు భరోసా కల్పించేలా రెవెన్యూ శాఖ చర్యలు ఉంటాయని, అర్హత ఉన్న ప్రతి ఫిర్యాదును పరిష్కరించి, దరఖాస్తుదారుకు న్యాయం జరిగేలా చూస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. నిషేధిత భూముల విషయంలో ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. 22ఏపై ఫిర్యాదులు, వాటి పరిష్కారంపై టెలికాన్ఫరెన్స్ ద్వారా గురువారం మంత్రి సమీక్ష నిర్వహించారు. అలాగే, ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం నారాయణపురంలో భూ రీ సర్వేపై అవగాహన సదస్సులోనూ ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కోర్ అర్బన్ పరిధిలో ఉన్న నాలుగు జిల్లాల్లో 22ఏ అంశంపై ప్రస్తుత పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు సుమారు 400 ఫిర్యాదులు వచ్చినట్లు అధికారులు వివరించారు. కాల్ సెంటర్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదును



పరిష్కరించే దిశగా పని చేయాలని అధికారులను ఆదేశించారు. దరఖాస్తుదారు పూర్తి వివరాలను ఆర్డీవో, తహశీల్దార్, సబ్ రిజిస్ట్రార్లకు పంపాలని సూచించారు. అలాగే, సమస్య పరిష్కారమయ్యే వరకు పురోగతిని పర్యవేక్షించాలని ఆదేశించారు. కాల్ సెంటర్ నుంచి ఆన్‌లైన్‌లో ఫిర్యాదు స్వీకరించిన అధికారులు తక్షణమే స్పందించాలని, ఒకసారి ఫిర్యాదు చేశాక.. మళ్లీ మళ్లీ ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా చూడాలని ఆదేశించారు. రెవెన్యూ సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిష్కరించేలా శుక్రవారం నుంచి జిల్లాల వారీగా రెవెన్యూ సమీక్షలు, ఇందిరమ్మ ఇళ్ల పథకంపైనా సమీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో వేలాది ఎకరాల అక్రమాస్తులను బీఆర్ఎస్ నాయకులు కొల్లగొట్టారని, 22ఏను భూతంగా చూపి ఆయా ఆస్తులను క్రమబద్ధీకరణ చేసుకునేందుకు కుట్ర చేస్తున్నారని, ఈ క్రమంలోనే నిషేధిత జాబితాలో చేర్చారంటూ అమాయకులను ముందుపెట్టి ఆ పార్టీ నేతలు డ్రామాలాడుతున్నారని మండిపడ్డారు. వారు చేసిన అక్రమాలను తమ ప్రభుత్వంపై రుద్దాలని చూస్తున్నారని, వారి బెదిరింపులు, ఆరోపణలకు తాను గానీ, ప్రభుత్వం గానీ భయపడేది లేదని స్పష్టం చేశారు. భూ భారతి చట్టం వచ్చే ఎన్నికలకు రెఫరెండమన్నారు. పైలట్ ప్రాజెక్టు కింద 25 రెవెన్యూ గ్రామాల్లో రీ సర్వే పూర్తి కావొచ్చిందన్నారు. ఏడాదిన్నరలో రాష్ట్రంలోని భూముల రీ సర్వే పూర్తి చేస్తామని ప్రకటించారు.

# ఆధునిక సాంకేతిక విప్లవానికి ఆద్యుడు రాజీవ్ గాంధీ

**దేశం కోసం ప్రాణాలర్పించిన ఘనత ఆ మహనీయుడి సొంతం**

**నీలం మధు ముదిరాజ్ -చిట్కుల్ లో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు**

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఆగస్ట్ 20 :** ఆధునిక సాంకేతిక విప్లవానికి ఆద్యుడు, టెలికాం రంగంలో సరికొత్త సంస్కరణలు తెచ్చి భారత దేశాన్ని టెక్నాలజీలో పరుగులు పెట్టించిన మహా ఘనత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకి దక్కుతుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ అన్నారు. మంగళవారం రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని చిట్కుల్ లోని ఎన్ఎంఆర్ క్యాంపు కార్యాలయంలో రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ భారతదేశంలో డిజిటల్ విప్లవానికి నాంది పలికింది రాజీవ్ గాంధీ అని అన్నారు. సైన్స్ అండ్ టెక్నాలజీకి పెద్దపీట వేస్తూ పలు సంస్కరణలు తీసుకొని వచ్చి సాంకేతిక విప్లవాన్ని అభివృద్ధి దిశగా నడిపించారని కొనియాడారు. సైన్స్ అండ్ టెక్నాలజీ అభివృద్ధి కోసం విమానయానం టెలి కమ్యూనికేషన్ కంప్యూటర్ల ఉత్పత్తులపై పన్నులు తగ్గించి ఆ రంగాన్ని ప్రోత్సహించాడని తెలిపారు. ఆ మహనీయుడు ప్రవేశపెట్టిన ఆ సంస్కరణలతోనే ప్రస్తుతం దేశం టెక్నాలజీలో ముందుకు దూసుకుపోతుందని వివరించారు. దేశాన్ని మరింత అభివృద్ధి దిశగా నడిపించే ప్రయత్నంలో దేశం కోసం ప్రాణాలర్పించిన ఘనత ఆ మహనీయుడీ సొంతమన్నారు. భారత దేశ అభివృద్ధికి ఆయన ప్రవేశపెట్టిన సంస్కరణలు చిరస్థాయిగా నిలిచిపోతాయని తెలిపారు. ఆ మహానుభావుడిని ఆదర్శంగా తీసుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణని ప్రపంచంలో



అభివృద్ధి లో మేటిగా నిలిపేందుకు కృషి చేస్తున్నాడన్నారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సంగన్నగారి గోపాల్, దస్తగిరి, మన్నే రాఘవేంద్ర, నారాయణదాసు, సంపత్, నాయకులు అశోక్, శ్రీనివాస్, వీరేష్, అనిల్, రాజ్ కుమార్, కాంగ్రెస్ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

# శివాని టెక్నో స్కూల్ లో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**మిర్యాలగూడ, ఆగస్టు 20 (మీడియా టుడే)** మిర్యాలగూడ పట్టణంలోని శివాని టెక్నో స్కూల్ లో మాజీ ప్రధానమంత్రి, భారత రత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ 82వ జయంతి వేడుకలను విద్యార్థులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, రాజీవ్ గాంధీ చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశ ఆధునిక అభివృద్ధికి రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని దేశంలో కంప్యూటర్, సాంకేతిక పరిజ్ఞానానికి ప్రాధాన్యత కల్పించిన దూరదృష్టి కలిగిన నాయకుడు రాజీవ్ గాంధీ అని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో యువత పాత్ర అత్యంత కీలకమని గుర్తించిన రాజీవ్ గాంధీ, యువతకు రాజకీయ ప్రక్రియలో భాగస్వామ్యం కల్పించే దిశగా ఓటు హక్కు వయస్సును 21 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాలకు తగ్గించేందుకు కృషి చేశారని తెలిపారు. రాజీవ్ గాంధీ ఆలోచనలు, ఆశయాలు నేటి విద్యార్థులు, యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. అందుకే విద్యార్థులతో కలిసి ఆయన జయంతి వేడుకలను నిర్వహించేందుకు శివాని టెక్నో స్కూల్‌కు విచ్చేశామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 82 వ జయంతి వేడుకలు

**మీడియా టుడే వలిగొండ ఆగస్టు : 20** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో గురువారం రోజు భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 82వ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు బత్తిని సహదేవ్ గౌడ్ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి పట్టణ అధ్యక్షులు పోలేపాక జానకి రాములు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు వాకిటి అనంతరెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి మస్కు నరసింహ తదితరులు హాజరై రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలు వేసి నివాళులర్పించారు. అనంతరం సీనియర్ నాయకులు ఐటిపాముల రవీంద్ర మాట్లాడుతూ రాజీవ్ గాంధీ అతి చిన్న వయసులోనే భారతదేశ ప్రధానిగా బల్గు బలహీన వర్గ నిరుపేదలకు సేవలందించారని తెలియకమ్యూనికేషన్ ఐటీ రంగాలలో అభివృద్ధి చేయడం ఆయన ప్రధానిగా ఉన్న సమయంలోనే ఇలాంటి సేవలను అభివృద్ధి చేశారని దేశం కోసం ప్రాణాలర్పించిన రాజీవ్ గాంధీకి ఘనంగా నివాళులర్పించారు. నాయకులు వాటి ఆనంద రెడ్డి మాట్లాడుతూ రాజీవ్ గాంధీ చేసిన సేవలు కొనియాడుతూ ఆయనకు ఘనంగా నివాళులర్పించారు డిసిసి ప్రధాన కార్యదర్శి మస్కు నరసింహ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ అతి చిన్న వయసులో ప్రధానిగా దేశానికి దేశ యువతకు వివిధ రంగాలలో అభివృద్ధి పథకాలను అమలు చేసిన గొప్ప వ్యక్తి అని ఆయన కొనియాడారు మండల పార్టీ అధ్యక్షుడు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ హయంలో జరిగిన ఎన్నో సంస్కరణలు ఇప్పటి ప్రభుత్వ అమలు చేస్తూ అనాడు అమలు చేసిన సంస్కరణలు ముందు చూపుకు చేసిన సంస్కరణలు ఆయన కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలోని ఇందిరమ్మ ఇల్లు తదితర కార్యక్రమాల్లో అభివృద్ధి చెందిన విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు ఆనాడు జరిగిన అభివృద్ధి కొనసాగుతుందని రాబోయే రోజులలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకుని మంత్రిగా చూడాలని నియోజకవర్గ ప్రజలు ఆకాంక్షనీ ఆయన ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు రేసు బుచ్చిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి చెరుకు శివయ్య గౌడ్ మండల రైతు సంఘం అధ్యక్షులు మామిడి నరేందర్ రెడ్డి, శాఖ




గ్రంథాలయ అధ్యక్షులు ఆదిమూలం సోమేశ్, సింగిల్ విండో డైరెక్టర్ ఎమ్మె మల్లేశం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాచమల్ల తిరుపతయ్య, మాజీ ఉప సర్పంచ్ పబ్బు సురేందర్, మాజీ ఎంపీటీసీ రేఖల ప్రభాకర్, మాజీ సర్పంచ్ ఉలిపే మల్లేశం, సీనియర్ నాయకులు కాసుల వెంకన్న, మైసోళ్ళ యాదగిరి, కొండూరు భాస్కర్ చిలుగూరి సత్తిరెడ్డి ఎమ్మె లక్ష్మయ్య షర్ఫోద్దీన్ రాగీరు సత్యనారాయణ దండే మల్లికార్జున్ బత్తిని బాల్ శెట్టి అబ్దుల్ సందాని కొండూరు సాయి మారగోని బిక్షపతి గోద అచ్చయ్య ఉక్కుర్తి స్వామి బత్తిని రవీందర్ తదితర నాయకులు కార్యకర్తలు జయంతి వేడుకల్లో పాల్గొని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.

# కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి సిపిఎం డిమాండ్

**వలిగొండ తహసిల్దార్ -కార్యాలయం వద్ద సిపిఎం పార్టీ ధర్నా**



**మీడియా టుడే వలిగొండ ఆగస్టు : 20** ఏటా రెండు కోట్ల ఉద్యోగాలంటూ గద్దెనెక్కిన కేంద్ర బీజేపీ ప్రభుత్వం,రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోస్టులన్నింటిని భర్తీ చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేస్తున్నాయని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిర్పంగి స్వామిలు అన్నారు. గురువారం రోజు సిపిఎం ఆధ్వర్యంలో వలిగొండ తహసిల్దార్ కార్యాలయం వద్ద కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని ధర్నా నిర్వహించిన అనంతరం తహసిల్దార్ దశరథ నాయక్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన 12 సంవత్సరాల కాలంలో ఉద్యోగాలను భర్తీ చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. నిరుద్యోగులు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని పోరాడుతుంటే వారిపై దేశద్రోహులని ముద్ర వేసేందుకు కుట్ర చేస్తుందన్నారు ప్రస్తుతం దేశంలో 1 కోటి 83 లక్షల ఖాళీ పోస్టులు ఉన్నాయని ఒక్క రైల్వే డిపార్ట్మెంట్ లోనే 1.08 లక్షల పోస్టులు ఖాళీలు ఉన్నాయని వీటన్నిటినీ వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రంలో ప్రభుత్వ శాఖల్లో 2 లక్షల ఖాళీ పోస్టులు ఉన్నాయని తాము అధికారంలోకి వస్తే రెండేళ్లలో ఖాళీ పోస్టులన్నిటిని భర్తీ చేస్తామని చెప్పిన కాంగ్రెస్ సర్కార్ వాటిని భర్తీ చేయడంలో విఫలమయ్యారని విమర్శించారు.యూత్ డిక్లరేషన్ హామీని వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు వెంకటేశం, కూర శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు కలుకూరి రామచంద్రర్, వలిగొండ పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ, నాయకులు రాధారపు మల్లేశం, కొండూరు సత్తయ్య, వేముల చంద్రయ్య ,శీలం ఇందిర, వేముల లక్ష్మయ్య, గంగాపురం వెంకటేశం, మైసోల్ల నరేందర్, దొడ్డి ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి డీసీసీ అధ్యక్షుడి ఎంపికపై అభిప్రాయ సేకరణ

**పటాన్‌చెరులో కాంగ్రెస్ శ్రేణుల అభిప్రాయాలు సేకరించిన ఏఐసీసీ, టీపీసీసీ పరిశీలకులు**



**పటాన్‌చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఆగస్ట్ 20 :** జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడి నియామక ప్రక్రియలో భాగంగా పటాన్‌చెరు లో సితార హోటల్ లో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో అభిప్రాయ సేకరణ కార్యక్రమం కొనసాగింది. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ పరిశీలకులు దీపక్ రాథోడ్, టీపీసీసీ పరిశీలకులు రియాజ్, నెరేళ్ల శారద హాజరయ్యారు. పటాన్‌చెరు నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తల నుంచి డీసీసీ అధ్యక్షుడి ఎంపికపై అభిప్రాయాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ ఇంచార్జి నీలం మధు, సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శివానందం, తదితర ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

# శాతవాహన జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వం




**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఆగస్టు 20 :** కరీంనగర్ శాతవాహన విశ్వవిద్యాలయంలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యం లో రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వం కార్యక్రమం యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య యు ఉమేశ్ కుమార్ ప్రారంభించారు. యూనివర్సిటీ లో టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్, విద్యార్థులు సభ్యత్వ కార్యక్రమాన్ని కొనసాగించాలని, సమాజ శ్రేయస్సు కోసం విశ్వవిద్యాలయం రెడ్ క్రాస్ సొసైటీ తో కలిసి పనిచేస్తుందని తెలియచేశారు. ఇప్పటికీ శాతవాహనలో దాదాపు 350 సభ్యులు సభ్యత్వం తీసుకున్నారని ఇంకా ఈ ప్రక్రియ కొనసాగుతుందని ఆచార్య ఉమేశ్ కుమార్ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య పి. సతీష్ కుమార్, జాతీయ సేవా పథకం సమన్వయ కర్త డా. ఇ మనోహర్, పరీక్షల నియంత్రణాధికారి డా.సురేష్ కుమార్. అసిస్టెంట్ రిజిస్ట్రార్. కిషోర్, ప్రోగ్రాం ఆఫీసర్ డా. విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లు లబ్దిదారులు ఇళ్ల నిర్మాణాలు వెంటనే చేపట్టాలి

**-ఎమ్మెల్యే కవ్వంపల్లి సూచన**



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఆగస్టు 20 :** ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు ఏమాత్రం జాప్యం చేయకుండా వెంటనే నిర్మాణ పనులు చేపట్టాలని మానకొండూర్ ఎమ్మెల్యే,టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు. గురువారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ లో ఆయన మానకొండూర్ మండలం పచ్చునూరు గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పచ్చునూరు గ్రామానికి రెండో విడుతలో 11 మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినట్టు చెప్పారు. లబ్ధిదారులు వెంటనే నిర్మాణాలు చేపట్టి నిర్ణీత గడువులోగా గృహప్రవేశాలు జరపుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పచ్చునూరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ రొంటాల లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కనకం అశోక్, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బాలగోని మల్లయ్య, నాయకులు కుమార్, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణరాష్ట్రమానవహక్కులపరిరక్షణ సంస్థ రాష్ట్రప్రధాన కార్యదర్శిగాఎం బాబురావు నియామకం

**నేలకొండపల్లి ఆగస్టు20 మీడియా టుడే ప్రతినిధి** తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల పరిరక్షణ సంస్థ హెచ్ఆర్సీసిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్, డాక్టర్ ఎం బాబురావును నియమిస్తూ మానవ హక్కుల పరిరక్షణ సంస్థ ఎస్ఆర్సిసిఐ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు సింగమాల వెంకటరమణయ్య ఉత్తర్వులు జారీ చేసి ఆర్డర్ కాపీని అందజేసినట్లు గురువారం వెల్లడించారు. బాబురావు గతంలో మానవ హక్కుల పరిరక్షణ సంస్థలో రాష్ట్ర కార్యదర్శిగా పని చేసిన నేపథ్యంలో తదుపరి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పిస్తూ నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాన్య స్థాయి నుండి అంచెలంచెలుగా అనేక పదవులు తమను వరించటం తమకెంతో సంతోషంగా ఉందని చెప్పారు. నిరుపేద రైతు కూలి కుటుంబంలో మారుమూల ప్రాంతమైన ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గంలోని కొనిజర్ల మండలం సింగరాయపాలెం గ్రామంలో చిన్న పెద్దలు పిచ్చమ్మ దంపతులకు జన్మించటం వారు పడినటువంటి శ్రమ కష్టం ఫలితంగా ఈనాడు వారిచ్చినటువంటి అవకాశంతో ఈనాడు ఇటువంటి అవకాశాలు పొందటానికి వరంగా లభించింది అని చెప్పారు. గతంలో అనేక సేవా కార్యక్రమాలు, స్వచ్ఛంద కార్యక్రమాలు చేపట్టి ఎందరో అనాధలకు నిరుపేద విద్యార్థులకు వృద్ధులకు మానసిక వికలాంగులకు బ్లైండ్ డెఫెండమ్ వంటి ఎందరికో తమ వంతు సహకారంతో తమకున్న శక్తి మేర సహాయ సహకారాలు అందించిన విషయాన్ని ఈ సందర్భంగా బాబురావు తెలియజేశారు. ఈ నేపథ్యంలో సీనియర్ జర్నలిస్టుగా 24 సంవత్సరాలుగా పని చేస్తున్నటువంటి సందర్భంలో తమకు ఎన్నో జాతీయ అవార్డులు డాక్టరేట్లో అందుకునే అవకాశం లభించిందని చెప్పారు. మాజీ రాష్ట్రపతి స్వర్గీయ ఏపీజే అబ్దుల్ కలాం, మదర్ తెరిసా, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, మహనీయుల యొక్క జాతీయ అవార్డులు తోపాటు అమెరికా కాలిఫోర్నియా ఇండియా సంయుక్త యూనివర్సిటీల ఆధ్వర్యంలో చేయూత సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ద్వారా డాక్టరేట్ పట్టాను కూడా అందుకున్న విషయాన్ని సందర్భంగా వారు తెలియజేశారు. రానున్న కాలంలో మరిన్ని సేవా కార్యక్రమాలతో పాటు తమకు ఇంతటి అవకాశం కల్పించినటువంటి సంస్థలకు మేలు చేసే విధంగా కష్టపడి పనిచేసి మరింత ముందుకు సాగుతానని తెలియజేశారు. తమకు ఈ అవకాశాలు రావడానికిసహకరించినటువంటి తమ



తల్లిదండ్రులకు తమ కండగా నిలిచినటువంటి సతీమణికి వివిధ రంగాలలోని ప్రముఖులకు సంస్థలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా తమ కృతజ్ఞతలు తెలిపారు. రానున్న కాలంలో తమ బాధ్యత మరింత పెరిగిందని వాటిని పదవులను అలంకరణగా కాకుండా గౌరవం తెచ్చే విధంగా ముందుకు సాగి సమాజ అభివృద్ధిలో ముఖ్యంగా బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచి నిరుపేదలకు అండగా నిలిచి ముందుకు సాగుతానని వారు తెలియజేశారు.తమకు ఈ పదవిని అప్పగించినటువంటి జాతీయఅధ్యక్షుడు సింగమాల వెంకట రమణయ్య,రాష్ట్ర చైర్మన్ డాక్టర్ కిషోర్ కుమార్ రాష్ట్ర కమిటీ బృందానికి జిల్లా కమిటీలకు తమ ధన్యవాదాలు తెలిపారు.

## సమన్వయ కేటగిరీలో జిల్లాకు రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం

- పోర్టల్స్ వినియోగంలో ఉత్తమ ప్రతిభ

సైబర్ క్రైమ్ సిబ్బందిని అభినందించిన ఎస్పీ రోహిత్ రాజు



**భద్రాద్రి కొత్తగూడెం ,ఆగస్టు 20(మీడియా టుడే**

మినిస్ట్రీ ఆఫ్ హోమ్ అఫైర్స్ ఆధ్వర్యంలోని ఎంఆర్ఎమ్, జిఆర్ఎమ్, సమన్వయ, సహాయోగ్ వంటి పోర్టల్స్‌ను సమర్థవంతంగా వినియోగించిన తెలంగాణ పోలీస్ యూనిట్లలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు లభించింది. పనితీరు ఆధారంగా ప్రకటించిన జాబితాలో సమన్వయ కేటగిరీలో జిల్లా మొదటి స్థానాన్ని సాధించింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఉత్తమ ప్రతిభ కనబరిచిన సైబర్ క్రైమ్ అధికారులు, సిబ్బందిని అభినందించారు. సైబర్ నేరాల నియంత్రణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించి బాధితులకు వేగంగా సేవలు అందించాలని సూచించారు.

**యువతకు సైబర్ అవగాహన...**

జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో స్పార్క్ క్లబ్ ద్వారా యువతకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రియదర్శిని డిగ్రీ కళాశాల, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు సైబర్ క్రైమ్, ఆన్‌లైన్ మోసాలు, ఫేక్ లింకులు, ఓటీపీ మోసాలు, సోషల్ మీడియా మోసాలు, డిజిటల్ అరెస్టులపై అవగాహన కల్పించారు. సైబర్ నేరాల నియంత్రణలో యువతలో అవగాహన కీలకమని ఎస్పీ తెలిపారు. విద్యార్థులు సైబర్ భద్రతపై అవగాహన పెంచుకుని తమ కుటుంబ సభ్యులు, స్నేహితులకు కూడా అవగాహన కల్పించాలని సూచించారు. ఎంహెచ్ఏ పోర్టల్స్‌లో జిల్లాకు లభించిన గుర్తింపు పోలీసు అధికారులు, సైబర్ క్రైమ్ సిబ్బంది సమిష్టి కృషికి నిదర్శనమని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సైబర్ సెల్ సీఐ జితేందర్, ఎస్సై జుబేదా బేగం, సైబర్ సెల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## శిశు మందిర్ పాఠశాల లో ప్రశిక్షణ ఆచార్యులతో పథకమూరి శ్రీనివాస్ రావు సమావేశం.



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ; మీడియా టుడే , ఆగస్టు 20 :**

కరీంనగర్ స్థానిక శ్రీ సరస్వతీ శిశుమందిర్ కరినగర్ సంకులం లో ప్రశిక్షణ పూర్తి చేసుకున్న ఆచార్యులతో ప్రాంత సంఘటనా కార్యదర్శి శ్రీ పథకమూరి శ్రీనివాస రావు సమావేశం నిర్వహించి మార్గదర్శనం చేయడం జరిగింది. తర్వాత కరినగర్, వేములవాడ, సిరిసిల్ల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు ప్రబంధకారిణి సమావేశం నిర్వహించడం జరిగింది. పలు అంశాలపై చర్చించి తగు సూచనలు చేయడం జరిగింది. తదనంతరం జిల్లా మరియు విభాగ్ కార్యకారిణి సమావేశం నిర్వహించడం జరిగింది.కార్యక్రమంలో ప్రాంత సహ శైక్షణిక ప్రముఖ్ కడార్ల కుమార్, విభాగ్ అధ్యక్షులు ముక్కాల సీతారాములు , కార్యదర్శి మేచినేని దేవేందర్ రావు , శైక్షణిక ప్రముఖ్ కాటం రవీందర్ , కరినగర్, వేములవాడ మరియు సిరిసిల్ల ప్రధానాచార్యులు, కరినగర్ పాఠశాల కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి , ఉప్పిడి వకుళాదేవి, కొత్తూరి ముకుందం మరియు ప్రబంధకారిణి పాల్గొన్నారు.

## సిపిఎస్ రద్దు చేయాలని ధర్నా పోస్టుల ఆవిష్కరణ




**నడిగూడెం, ఆగస్టు 20(మీడియా టుడే)–**

సిపిఎస్ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పద్ధతిలో ప్రభుత్వ ఉద్యోగులకు పింఛన్ అమలు చేయాలని కోరుతూ ఈనెల 23న హైదరాబాదులో నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ సిపిఎస్ ఉద్యోగులు గురువారం నడిగూడెం మండల పరిషత్ కార్యాలయం ఎదుట పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు శ్రీధర్ కృష్ణ మహేష్ ఈశ్వర్ నాగరాజు వెంకటేశ్వరరావు శ్రీనివాసరావు రజిత తేజస్విని సుజాత రెవెన్యూ పంచాయతీరాజ్ ఇతర డిపార్ట్మెంట్ల ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఇంద్రేశం దర్గా నుంచి రామేశ్వరం బండ రోడ్డు మరమ్మతులు

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఆగస్ట్ 20 :**



ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలోని ఇంద్రేశం దర్గా నుంచి రామేశ్వరం బండ వెళ్లే రహదారిలో గుంతల సమస్యను స్వయంగా గుర్తించి, ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని రోడ్డు మరమ్మత్తు పనుల ను రామేశ్వరం బండ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐలాపురం నాగరాజు ముదిరాజ్, ఐలాపూర్ నవీన్ లు ముందుండి చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల మధ్యలో ఉంటూ నిరంతరం ప్రజలకు సేవ చేస్తామన్నారు. గుంతల రోడ్డుపై ప్రయాణం చేయలేక వాహనదారులు అవస్థలు పడుతున్నారని, రోడ్డు మరమ్మత్తులు చేయించినట్లు తెలిపారు. ప్రజల కోసం ముందడుగు వేసే నాయకత్వం...సమస్య కనిపిస్తే స్పందించే మనసు...అదే నిజమైన ప్రజాసేవన్నారు. ప్రజల సమస్యే తన సమస్యగా భావించి, పరిష్కారం కోసం ముందుకు రావడం నిజమైన నాయకత్వానికి నిదర్శనమన్నారు.

# కార్మికులకు అండా ఏఐటీయూసీ జెండా

## నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి - సిఐటియు జిల్లా కార్యదర్శి : ఎం.డి ఇమ్రాన్




**మీడియా టుడే వలిగొండ ఆగష్టు : 20**

కార్మికులకు అండగా ఏఐటీయూసీ నిరంతరం పోరాడుతుందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ అన్నారు. గురువారం రోజు వలిగొండ మండల కేంద్రంలోని దేవి శ్రీ గార్డెన్స్‌లో ఏఐటీయూసీ మండల 3వ మహాసభ చొప్పరి వెంకటేశం అధ్యక్షతన జరిగింది. మహాసభకు ఇమ్రాన్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు కార్మికుల హక్కులను బలహీనపరిచే విధంగా ఉన్నాయని విమర్శించారు. కార్మికులు ఎన్నో దశాబ్దాల పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను హరించే ఈ నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ఉద్యోగ భద్రత, కనీస వేతనాలు, పని ప్రదేశాల్లో రక్షణ, ఈఎస్ఐ, పీఎఫ్, పెన్షన్ వంటి సామాజిక భద్రతా సౌకర్యాలను పటిష్టంగా అమలు చేయాలని కోరారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానాలను రద్దు చేసి కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం 26,000 ఇవ్వాలని, అందరికి ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, భవన నిర్మాణ కార్మికులు, హమాలీలు, ఆటో కార్మికులు, పారిశ్రామిక కార్మికులు, స్కీం వర్కర్లు తదితర అసంఘటిత రంగ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని అన్నారు. కార్మికులపై పెరుగుతున్న పని భారాన్ని తగ్గించి, కనీస వేతనాలను పెంచాలని, ధరల పెరుగుదలకు అనుగుణంగా వేతనాలను సవరించాలని డిమాండ్ చేశారు. కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా అన్ని రంగాల కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఆగస్టు 26న భువనగిరిలోని సుమంగళి ఫంక్షన్ హాల్‌లో జరిగే ఏఐటీయూసీ యాదాద్రి భువనగిరి జిల్లా 3వ మహాసభను జయప్రదం చేయాలని, జిల్లాలోని కార్మికులు, ఏఐటీయూసీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై జిల్లా మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి సలిగంజి వీరస్వామి, సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్, సిపిఐ సీనియర్ నాయకులు ఎలగందుల అంజయ్య, పోలేపాక యాదయ్య , సల్వాద్రి రవీందర్, బొడిగె సుదర్శన్, సుద్దాల సాయికుమార్, ఏఐటియుసి నాయకులు కనకబోయిన ఆంజనేయులు, కందుకూరి సంజీవ, నానంచర్ల వెంకటేష్, ఐలపాక స్వామి, గద్దల నరసింహ, బొలుగుల రామ్మూర్తి, కసరబోయిన మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అరూర్ వేములకొండ గ్రామాలలో పలు అంశాలను పర్యవేక్షించిన అదనపు కలెక్టర్ ఎ. భాస్కరరావు

**మీడియా టుడే వలిగొండ ఆగష్టు : 20**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వేములకొండ, అర్రూర్ గ్రామాలలో స్థానిక సంస్థల సహాయ కలెక్టర్ ఏ. భాస్కర్ రావు గురువారం రోజు విస్తృతంగా పర్యటించి వైద్య సేవలు, పారిశుద్ధ్యం, మొక్కల పెంపకం, వర్షపు నీటి సంరక్షణ, అంగన్‌వాడీ సేవలు, చెయూత పింఛన్లకు సంబంధించిన అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వేములకొండ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (గ్రాంజ) సందర్శించిన ఏ. భాస్కర్ రావు ఆసుపత్రి హాజరు రిజిస్టర్లను పరిశీలించి, వైద్య సిబ్బంది అందుబాటులో ఉన్నారా, అవసరమైన మందులు తగినంతగా ఉన్నాయా, ఆసుపత్రికి వస్తున్న రోగుల వివరాలు, నమోదవుతున్న కేసుల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో ప్రజలకు అవసరమైన మందులు ముందుగానే సమృద్ధిగా అందుబాటులో ఉంచుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. అనంతరం గ్రామంలో ఫారం పాండ్లు (చిన్న నీటి కుంటలు) కోసం స్థలాల గుర్తింపు, వాటి నిర్మాణ పురోగతి, వర్షపు నీటి నిల్వ కోసం సోక్ పిట్స్, మ్యాజిక్ సోక్ పిట్స్ నిర్మాణంపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఎల్ నినో ప్రభావంతో వర్షపాతం తక్కువగా ఉన్న నేపథ్యంలో అందుబాటులోకి వచ్చే వర్షపు నీటిని సమర్థవంతంగా నిల్వ చేసుకునేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. అర్రూర్ గ్రామంలో పర్యటించి ఏ. భాస్కర్ రావు గ్రామ పంచాయతీకి సంబంధించిన హాజరు రిజిస్టర్లను పరిశీలించి పారిశుద్ధ్య నిర్వహణ, మొక్కల పెంపకం, వర్షపు నీటి నిల్వ కోసం అనువైన ప్రదేశాల గుర్తింపు, వాటి నిర్మాణానికి సంబంధించిన పురోగతిని సమీక్షించారు. అనంతరం అర్రూర్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి సిబ్బంది హాజరు రిజిస్టర్లను పరిశీలించారు. గర్భిణులు, శిశువుల హాజరు, కేంద్రంలో అందుబాటులో ఉన్న స్టాక్, నిల్వ సామగ్రి నాణ్యతను పరిశీలించారు. అంగన్‌వాడీ చిన్నారులతో స్వయంగా మాట్లాడి వారికి అందిస్తున్న ఆహారం నాణ్యత, రుచి మరియు ఆహారం సక్రమంగా అందుతున్న తీరుపై వివరాలు తెలుసుకున్నారు. తదుపరి అరూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, అందుబాటులో ఉన్న సౌకర్యాలు, అత్యవసర పరిస్థితుల్లో వైద్య సేవలు





అందించేందుకు సిబ్బంది అందుబాటులో ఉండే సమయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆన్‌లైన్ చేయూత పింఛన్ దరఖాస్తుల నమోదుపై కూడా సంబంధిత సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. జలంధర్ రెడ్డి చేయూత పింఛన్‌కు దరఖాస్తు చేసుకున్న ఒంటరి మహిళల వివరాలను పరిశీలించారు. దరఖాస్తుల్లో పేర్కొన్న సమాచారం వాస్తవమా కాదా నిర్ధారించేందుకు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించారు. ఈ క్షేత్రస్థాయి పర్యటనలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. జలంధర్ రెడ్డి, మండల పంచాయతీ అధికారి వై. ప్రేమలత, ఏపీఓ టి. పరశురాములు, సంబంధిత గ్రామాల పంచాయతీ కార్యదర్శులు డి. రమేష్ (అర్రూర్), ఆర్. క్రాంతి (వేములకొండ), వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది, వేములకొండ గ్రామ సర్పంచ్ ఏర్పుల వెంకటేశం, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు




**మిర్యాలగూడ, ఆగస్టు 20 (మీడియా టుడే):**

భారత రత్న, స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 82వ జయంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మొదట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు రాజీవ్ గాంధీ చిత్రపటానికి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పట్టణంలోని హౌసింగ్ బోర్డు ఎస్పీ కన్వెన్షన్ నందు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగాప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ, ఎస్ఐఆర్ కార్యక్రమం నల్గొండ పార్లమెంట్ ఇంచార్జ్ బల్మూర్ వెంకట్, పార్లమెంట్ కోఆర్డినేటర్ కస్ప శ్రీనివాస్ రావు, డీసీసీ అధ్యక్షులు పున్నా కైలాష్ నేత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశాన్ని ఆధునిక, సాంకేతికతతో కూడిన దేశంగా తీర్చిదిద్దడంలో రాజీవ్ గాంధీ కీలకమైన పాత్ర పోషించారన్నారు. యువతకు ప్రాధాన్యత, విద్య, సాంకేతిక రంగాల అభివృద్ధి, కంప్యూటర్, టెలికమ్యూనికేషన్ రంగాల్లో ఆయన తీసుకొచ్చిన సంస్కరణలు నేటి ఆధునిక భారతదేశానికి బలమైన పునాదులు వేశాయన్నారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లో ఉందని నమ్మిన రాజీవ్ గాంధీ ఆలోచనలు నేటి తరానికి కూడా ఎంతో స్ఫూర్తిదాయకం. గ్రామీణ స్థాయి నుంచి దేశ అభివృద్ధి వరకు ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలనే ఆయన ఆలోచనలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్తపై ఉందనీ అన్నారు. రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయన దేశానికి అందించిన సేవలను స్మరించుకోవడంతో పాటు, సమాజంలోని ప్రతి వర్గానికి సమాన అవకాశాలు, యువతకు మెరుగైన భవిష్యత్తు, సాంకేతిక అభివృద్ధి, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. అనంతరం ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన సందర్భంగా మిర్యాలగూడ నియోజకవర్గం బిఎల్ఏ లతో కృతజ్ఞత సభ నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎస్ఐఆర్ కార్యక్రమం విజయవంతం కావడంలో నియోజకవర్గంలోని బిఎల్ఏ లు క్షేత్రస్థాయిలో చేసిన కృషి, సమన్వయం, అంకితభావం అభినందనీయం అని పేర్కొన్నారు. పార్టీ సంస్థాగత బలోపేతానికి ప్రతి కార్యకర్త, ప్రతి బిఎల్ఏ కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. ప్రజలకు, పార్టీకి మధ్య వారధిగా పనిచేస్తున్న బిఎల్ఏ ల సేవలను గుర్తించి, వారికి తగిన ప్రోత్సాహం అందిస్తాం. రాబోయే రోజుల్లో కూడా ఇదే ఐక్యత, సమన్వయంతో పార్టీని మరింత బలోపేతం చేద్దాం అని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన నాయకులు, ప్రజాప్రతినిధులు, బిఎల్ఏ లు, పార్టీ కార్యకర్తలు, ఇతరులకు భోజన సదుపాయాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, మండల అధ్యక్షులు, టౌన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లు, కౌన్సిలర్లు, ఇంచార్జులు, బిఎల్ఏలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీస్తు శేషులు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు



**త్రిపురారం మండలం, నల్లగొండ జిల్లా , నల్లగొండ బ్యూరో**

గురువారం నాడు త్రిపురారం మండల కేంద్రంలోమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అలంపల్లి జానయ్య గారి ఆధ్వర్యంలో భారతదేశ మాజీ ప్రధాని గౌ,, కీ,, శే, రాజీవ్ గాంధీ గారి జయంతి వేడుకలు త్రిపురారం మండల కేంద్రంలో ఘనంగా చేశారు. కేక్ కట్ చేసి పండ్ల పంపిణీ చేశారు,,, రాజీవ్ గాంధీ గారి సేవలు మరువలేనివి అన్నారు. నల్గొండ జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు గోపగాని మాధవి. మాజీ నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ మర్లచంద్రారెడ్డి గారు, మాజీ పిఎస్ఏ చైర్మన్ అనుముల నర్సిరెడ్డి గారు,మాజీ జెడ్పిటిసి భారతి భాస్కర్ నాయక్ గారు, మాజీ ఎంపీపీ మండల గౌరవ సలహాదారుడు అనుముల శ్రీనివాస్ రెడ్డి గారు,మాజీ మండల అధ్యక్షులు బుచ్చి రెడ్డి గారు,యువజన కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు కసిరెడ్డి నరేష్, మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు పి బి రవి, ఎస్ సి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆవిరెండ్ల వీరయ్య, త్రిపురారం గ్రామ పార్టీ అధ్యక్షులు అనుముల వెంకట్ రెడ్డి,చంద్రారెడ్డి,బిట్టు రవి, సైదులు,బాలకృష్ణ, పీ.నాగరాజు,పల్లెబోయిన రాము,పాండు నాయక్, మాజీ ఏంపిటిసి లు అంబటి రాము, సాంబయ్య, మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఓటు హక్కు విలువను చిన్ననాటి నుంచే నేర్పించాల్సిన బాధ్యత అందరిపై ఉంది

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఆగస్ట్ 20 :**



ఓటు హక్కు విలువలు చిన్ననాటి నుంచి నేర్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరు పై ఉండాలి టిఆర్ఎస్ నాయకులు, ఎండిఆర్ ఫౌండేషన్ ముఖ్య ప్రతినిధి మాద్రి పృథ్వీరాజ్ అన్నారు. పటాన్ చెరు శాంతినగర్‌లోని గీతా స్కూల్ ఆధ్వర్యంలో విద్యార్థుల స్కూల్ లీడర్ ఎన్నికల కార్యక్రమం ఎంతో ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎక్స్అఫీషియో మెంబర్‌గా, ముఖ్యఅతిథిగా మాద్రి పృథ్వీరాజ్ హాజరై విద్యార్థుల ఓటింగ్ ప్రక్రియను పరిశీలించారు. “నాయకుడిని ఎలా ఎన్నుకోవాలి? ఓటు ఎందుకు వేయాలి? మన ఓటుతో ఎలాంటి మార్పు తీసుకురావచ్చు?”అనే విషయాలను చిన్ననాటి నుంచే విద్యార్థులకు పరిచయం చేయడం అభినందనీయం. ప్రజాస్వామ్యంలో ఓటు కేవలం ఒక హక్కు మాత్రమే కాదు... మన భవిష్యత్తును నిర్ణయించే బాధ్యత. నాయకుడిని ఎన్నుకునేటప్పుడు వ్యక్తిగత పరిచయాలు, ప్రలోభాలు కాకుండా నాయకత్వ లక్షణాలు, బాధ్యత, నిజాయితీ, సేవాభావం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని విద్యార్థులకు అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రత్యేకత. ఎన్నికైన నాయకుడు తనను ఎన్నుకున్న విద్యార్థుల సమస్యలతో పాటు, వారి తల్లిదండ్రులు, పాఠశాల అవసరాల పట్ల కూడా బాధ్యతగా వ్యవహరించాలనే భావనను చిన్న వయసులోనే విద్యార్థుల మనసుల్లో నాటడం ద్వారా భవిష్యత్‌లో బాధ్యతాయుతమైన పౌరులను తీర్చిదిద్దే గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఈరోజు స్కూల్‌లో వేసిన ఓటు... రేపటి సమాజంలో వేసే బాధ్యతాయుతమైన ఓటుకు తొలి అడుగన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మంత్రి సీతక్క, సూర్యలపై అసంబద్ధ ఆరోపణలు చేస్తే ఊరుకోం

**బీఆర్ఎస్ నేత వై. సతీష్ రెడ్డిపై అంకం సురేష్ ముదిరాజ్ తీవ్రస్థాయిలో ధ్వజం**

**ప్రజాపాలనలో ములుగు జిల్లా అభివృద్ధిని చూసి ఓర్వలేకనే విమర్శలు**

**యువత, క్రీడాకారులను ప్రోత్సహించే సూర్య కార్యక్రమాలపై బురదజల్లడం తగదు**

**గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనపై బహిరంగ చర్చకు సిద్ధమా?**

**నిరాధార ఆరోపణలు చేస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారు**




**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్టు 20 (మీడియా టుడే )** ములుగు జిల్లా మల్లంపల్లి మండల కేంద్ర ఉప సర్పంచ్, జిల్లా ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు అంకం సురేష్ ముదిరాజ్ బీఆర్ఎస్ నాయకుడు వై. సతీష్ రెడ్డిపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. గత కొన్ని రోజులుగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, ఆమె తనయుడు సూర్యపై సతీష్ రెడ్డి చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అసంబద్ధమైనవని, అర్థరహితమైన విమర్శలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు.ములుగు జిల్లాలో కాంగ్రెస్ ప్రజాపాలనలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేకనే బీఆర్ఎస్ నాయకులు రాజకీయ విమర్శలకు దిగుతున్నారని అంకం సురేష్ ఆరోపించారు. ప్రజలకు వాస్తవాలు తెలుసని, ఎవరెన్ని ఆరోపణలు చేసినా ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు.సొంత గ్రామంలో వార్డు మెంబర్‌గా గెలిపించుకోలేని వ్యక్తి సీతక్కను విమర్శిస్తారా?సొంత గ్రామంలో కనీసం ఒక వార్డు మెంబర్‌గా కూడా గెలిపించుకోలేని వ్యక్తి, ప్రజల మద్దతుతో వరుసగా రాజకీయ ప్రస్థానం కొనసాగిస్తున్న మంత్రి సీతక్కను విమర్శించడం హాస్యాస్పదంగా ఉందని అంకం సురేష్ అన్నారు.సీతక్క పేదలు, గిరిజనులు, మహిళలు, రైతులు, యువత సమస్యలపై నిరంతరం పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల్లో విస్తృత ఆదరణ ఉన్న నాయకురాలిపై వ్యక్తిగత విమర్శలు చేయడం ద్వారా రాజకీయంగా లబ్ధి పొందాలని ప్రయత్నించడం సతీష్ రెడ్డి అవివేకమని విమర్శించారు.గిరిజన యువత, క్రీడాకారులను ప్రోత్సహిస్తుంటే బెట్టింగ్ మాఫియా అంటారా?ములుగు జిల్లా గిరిజన యువత, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు సూర్య ఆధ్వర్యంలో స్పోర్ట్స్ టోర్నమెంట్లు నిర్వహిస్తున్నారని అంకం సురేష్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులకు వేదిక కల్పించడం, యువతను క్రీడల వైపు మళ్లించడం అభినందనీయమైన విషయమన్నారు.అలాంటి కార్యక్రమాలకు ‘బెట్టింగ్ మాఫియా’ అంటూ సంబంధం లేని ఆరోపణలు చేయడం ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఏదైనా ఆరోపణ ఉంటే ఆధారాలతో మాట్లాడాలని, లేకపోతే నిరాధార ఆరోపణలు చేసి ప్రజలను గందరగోళానికి గురిచేయడం మానుకోవాలని సూచించారు.యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడలు, విద్య, ఉద్యోగాల వైపు ముందుకు వెళ్లేలా ప్రోత్సహించడం సమాజ బాధ్యత అని అన్నారు. అటువంటి కార్యక్రమాలను కూడా రాజకీయ రంగు పులమడం దురదృష్టకరమని పేర్కొన్నారు.పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ములుగుకు ఏం చేశారు?గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ములుగు జిల్లాకు ఏం చేశారో సతీష్ రెడ్డి ప్రజలకు వివరించాలని అంకం సురేష్ డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సామాన్య ప్రజలు రేషన్ కార్డులు, ఇండ్లు, పెన్షన్ల కోసం సంవత్సరాల తరబడి కార్యాలయాల చుట్టూ తిరిగిన పరిస్థితులు ఉన్నాయని ఆరోపించారు.ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజాపాలనలో అర్హులైన ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. పేదలకు ఇండ్లు, పెన్షన్లు, రేషన్ కార్డులు వంటి సంక్షేమ ప్రయోజనాలు అందుతున్న సమయంలో బీఆర్ఎస్ నాయకులు వాటిని జీర్ణించుకోలేక విమర్శలు చేస్తున్నారని అన్నారు.బహిరంగ చర్చకు సిద్ధమా?గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎన్ని ఇండ్లు ఇచ్చారు? ఎన్ని పెన్షన్లు మంజూరు చేశారు? ఎన్ని రేషన్ కార్డులు అందించారు? ములుగు జిల్లాకు ఎన్ని అభివృద్ధి పనులు తీసుకొచ్చారు? అనే అంశాలపై బహిరంగ చర్చకు రావాలని అంకం సురేష్ సవాల్ విసిరారు.కాంగ్రెస్ పార్టీకి చెందిన సాధారణ కార్యకర్తతోనైనా ఈ అంశాలపై సతీష్ రెడ్డి చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. గత పాలనకు సంబంధించిన వాస్తవాలను ప్రజల ముందు ఉంచితే ఎవరి పాలనలో ప్రజలకు మేలు జరిగిందో తేలిపోతుందని అన్నారు .పదవులు, రాజకీయ ప్రయోజనాలపై కూడా ప్రశ్నలుగత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఉద్యమకారులు, పార్టీ కోసం పనిచేసిన అనేక మందికి తగిన గుర్తింపు, పదవులు దక్కలేదని అంకం సురేష్ ఆరోపించారు. అయితే కొందరు మాత్రం అధికారానికి దగ్గరగా ఉండి పదవులు పొందారని విమర్శించారు.ఒడ్కో చైర్మన్ వంటి పదవుల విషయంలో కూడా సతీష్ రెడ్డి తన పాత్రను ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పాలనలో జరిగిన వ్యవహారాలపై ప్రశ్నలు ఎదురైనప్పుడు వాటికి సమాధానం చెప్పకుండా ప్రస్తుతం కాంగ్రెస్ నాయకులపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు.సీతక్కను ప్రజల నుంచి దూరం చేయడం ఎవరి వల్లా కాదుమంత్రి సీతక్కపై ఎన్ని విమర్శలు చేసినా ములుగు జిల్లా ప్రజల గుండెల్లో ఆమెకు ఉన్న స్థానం చెక్కుచెదరదని అంకం సురేష్ అన్నారు. సీతక్క ములుగు ప్రాంత ప్రజల కోసం నిరంతరం అందుబాటులో ఉంటూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు.ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్న నాయకురాలిపై వ్యక్తిగత ఆరోపణలు చేయడం ద్వారా ప్రజల అభిమానాన్ని దూరం చేయలేరని అన్నారు. సీతక్కకు ములుగు ప్రజలు ఎప్పటికీ అండగా ఉంటారని స్పష్టం చేశారు.సూర్యకు యువతలో మంచి ఆదరణయువతను క్రీడల వైపు ప్రోత్సహిస్తూ, క్రీడాకారులకు అవకాశాలు కల్పించే కార్యక్రమాలు నిర్వహిస్తున్న సూర్యకు యువతలో మంచి ఆదరణ లభిస్తోందని అంకం సురేష్ అన్నారు. రాజకీయ భేదాలు ఉన్నప్పటికీ యువత కోసం జరిగే మంచి కార్యక్రమాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.క్రీడా కార్యక్రమాలపై ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం ద్వారా క్రీడాకారులు, యువత మనోభావాలను దెబ్బతీయవద్దని సూచించారు.నిరాధార ఆరోపణలు మానుకోండి రాజకీయ విమర్శలకు కూడా ఒక హద్దు ఉంటుందని అంకం సురేష్ అన్నారు. రాజకీయంగా విభేదాలు ఉంటే విధానాలపై విమర్శలు చేయాలని, కానీ వ్యక్తిగతంగా నిరాధార ఆరోపణలు చేయడం సరికాదన్నారు.మంత్రి సీతక్క, సూర్యలపై ఇకపై కూడా అసంబద్ధమైన ఆరోపణలు చేస్తే తాము చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. ప్రజా జీవితంలో ఉన్న వ్యక్తులపై మాట్లాడేటప్పుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.ప్రజలే తగిన సమాధానం చెబుతారుస్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజలను గందరగోళానికి గురిచేసే ప్రయత్నాలను మానుకోవాలని అంకం సురేష్ ముదిరాజ్ హెచ్చరించారు. ములుగు ప్రజలు రాజకీయ పరిణామాలను నిశితంగా గమనిస్తున్నారని, ఎవరు ప్రజల కోసం పనిచేస్తున్నారు, ఎవరు కేవలం ఆరోపణలు చేస్తున్నారో వారికి స్పష్టంగా తెలుసన్నారు.రాబోయే రోజుల్లో కూడా ఇదే విధంగా నిరాధార ఆరోపణలు కొనసాగిస్తే ములుగు నియోజకవర్గ ప్రజలే ప్రజాస్వామ్య పద్ధతిలో తగిన బుద్ధి చెబుతారని అంకం సురేష్ ముదిరాజ్ స్పష్టం చేశారు.

# విద్య, వైద్యానికి పెద్దపీట

**ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ**



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , ఆగస్టు 20 :** కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు పెద్దపీట వేస్తోందని మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. గురువారం శంకరపట్నం మండలంలోని తాడికల్, కన్నాపూర్, మొలంగూర్, కొత్తగట్టు, కేశవపట్నం గ్రామాల్లో నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని భూమిపూజలు, ప్రారంభోత్సవాలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్య, వైద్యం ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడంతో పాటు విద్యార్థులకు మెరుగైన విద్యా వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు విద్య, వైద్య సేవలను మరింత అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. ప్రతి గ్రామంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టి, మౌలిక సదుపాయాలను బలోపేతం చేస్తున్నామని చెప్పారు. అభివృద్ధి పనులను నాణ్యతతో, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని అధికారులను, సంబంధిత కాంట్రాక్టర్లను ఎమ్మెల్యే ఆదేశించారు.గ్రామాల అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కీలకమని, స్థానిక సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు.ఈ కార్యక్రమాల్లో జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి డాక్టర్ రాజగోపాల్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి పనస అనిత, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, పార్టీ జిల్లా నాయకుడు గట్టు తిరుపతి, తాడికల్, గద్దపాక,మెట్పల్లి ప్యాక్స్ చైర్మన్లు కీసర సంపత్ ముదిరాజ్, గోపగోని బస్వయ్య గౌడ్, గాజుల మహేష్, సర్పంచులు దుర్గం సుజాత, నూనె రమ, పూదరి రాజు, మాడ సుజాత, గోదారి రాజేంద్రప్రసాద్, చింతిరెడ్డి పద్మ, ఎగ్గని శ్రీలత, ఉప సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఆకుబత్తిని విజయ్ కుమార్, మండల చైర్మన్ గొట్టె మధు, పార్టీ నాయకులు నాంపల్లి తిరుపతి, ఉప్పుగళ్ల మల్లారెడ్డి, సీసర వెంకటేశం, తాటికొండ సదానందం, నేరెళ్ల సంతోష్, టి.తిరుపతి, మొలంగూరి సదానందం, ఉప్పుగళ్ల మల్లారెడ్డి,కవ్వ పద్మ, ఎగ్గని రమేశ్, జనగామ రాజయ్య, ఆడెపు అజయ్, షారుఖ్ తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు తాడికల్,మొలంగూర్, కొత్తగట్టు గ్రామాల్లో వీవో భవన నిర్మాణం పనులకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ భూమి పూజలు చేయగా, కన్నాపూర్, కేశవపట్నం గ్రామాల్లో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం భవనాలను ఆయన ప్రారంభించారు.అలాగే కేశవపట్నం లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పత్రాలతోపాటు స్మార్ట్ రేషన్ కార్డులు ఎమ్మెల్యే అందజేశారు. గొల్లపల్లి , కొత్తగట్టు గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలలో ఎమ్మెల్యే హాజరయ్యారు.

# ఊపిరితిత్తుల శస్త్రచికిత్సలకు భయపడాల్సిన అవసరం లేదు




**సూర్యాపేట, ఆగస్టు 20 (మీడియా టుడే):** ఊపిరితిత్తుల వ్యాధులకు ప్రస్తుతం ఆధునిక శస్త్రచికిత్సలు అందుబాటులో ఉన్నాయని, ఊపిరితిత్తుల శస్త్రచికిత్సలపై ఉన్న భయాలను ప్రజలు వీడాలని యశోద ఆసుపత్రి సోమాజిగూడకు చెందిన థొరాసిక్ సర్జన్ డాక్టర్ రోహన్ రెడ్డి అన్నారు.గురువారం సూర్యాపేటలోని ఆర్ఆర్ఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.థొరాసిక్ సర్జరీ అనేది ఊపిరితిత్తులు, ఛాతీ భాగానికి సంబంధించిన శస్త్రచికిత్సలని తెలిపారు.ఊపిరితిత్తుల క్యాన్సర్, క్షయంతో దెబ్బతిన్న ఊపిరితిత్తులు, సీఓపీడీ, ఇతర వ్యాధులకు అవసరమైన శస్త్రచికిత్సలు ప్రస్తుతం మినిమల్ ఇన్వేసివ్, రోబోటిక్ పద్ధతుల్లో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. చిన్న కోతలతో చేసే ఈ శస్త్రచికిత్సల వల్ల రోగులు త్వరగా కోలుకునే అవకాశం ఉంటుందన్నారు.ఎండ్ స్టేజ్ లంగ్ డిసీజ్‌తో బాధపడుతున్న వారికి లంగ్ ట్రాన్స్‌ప్లాంట్ ద్వారా కొత్త జీవితం అందించే అవకాశం ఉందని తెలిపారు. యశోద ఆసుపత్రిలో పల్మనాలజీ, థొరాసిక్ సర్జరీ సేవలు 24 గంటలు అందుబాటులో ఉన్నాయని, లంగ్ ట్రాన్స్‌ప్లాంట్ సేవలు కూడా ప్రారంభించినట్లు వివరించారు.సూర్యాపేట, ఖమ్మం ప్రాంతాల నుంచి వచ్చిన పలువురు రోగులకు ఇప్పటికే శస్త్రచికిత్సలు నిర్వహించినట్లు డాక్టర్ రోహన్ రెడ్డి తెలిపారు. ఊపిరితిత్తుల సమస్యలు ఉన్నవారు భయపడకుండా నిపుణులను సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో యశోద ఆసుపత్రి సీనియర్ మేనేజర్ ఉమేష్, అసిస్టెంట్ మేనేజర్ రాంప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# మేదరి సైదులుకు బీజేపీ నల్గొండ జిల్లా SC మోర్చా ఉపాధ్యక్ష పదవి

**మీడియా టుడే ఆగస్టు 20 త్రిపురారం (నల్లగొండ జిల్లా బ్యూరో )**



నాగార్జునసాగర్ నియోజకవర్గం త్రిపురారం మండలం కంపసాగర్ గ్రామానికి చెందిన మేదరి సైదులును భారతీయ జనతా పార్టీ నల్గొండ జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులుగా నియమించారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, బీజేపీ బలోపేతం కోసం నిరంతరం పనిచేస్తున్న సైదులు గతంలో త్రిపురారం మండల బీజేపీ ప్రధాన కార్యదర్శిగా, నల్గొండ జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు.ఉపాధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మేదరి సైదులు మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి బాధ్యత అప్పగించిన నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇంచార్జి కంకణాల నివేదిత రెడ్డి, శ్రీధర్ రెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు క్రాంతి కిరణ్, ఉపాధ్యక్షులు ఆంకూరి నరసింహ, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు బాకీ నరసింహ, జిల్లా పార్టీ అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డితో పాటు రాష్ట్ర, జిల్లా, మోర్చా నాయకత్వానికి, పార్టీ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.నల్గొండ జిల్లాలో ఎస్సీ మోర్చాను మరింత బలోపేతం చేయడంతో పాటు గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని సైదులు పేర్కొన్నారు. ఎస్సీ వర్గాల సమస్యలను పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లి, వారి హక్కులు, అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తానని తెలిపారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీతో, పారదర్శకంగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ -ఎస్ఐఆర్ లో భాగంగా నోటీసుల జారీ, ధ్రువపత్రాల**

**పరిశీలన వరకు పక్కాగా చర్యలు చేపట్టాలి -సమగ్ర సవరణలో ఎన్నికల సంఘం నిర్దేశించిన**

**11 రకాల ధృవపత్రాలను పరిగణనలోకి తీసుకోవాలి**

**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**



ఖమ్మం : ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)లో భాగంగా నో మ్యాపింగ్, అనామలీస్ ఓటర్లకు భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేసి,తదుపరి ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు.గురువారం ఖమ్మం నియోజకవర్గం రఘునాథపాలెం మండలంలోని వి.వెంకటాయపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎస్ఐఆర్‌లో భాగంగా నో మ్యాపింగ్, అనామలీస్ ఓటర్ల పరిష్కార ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. నోటీసులు అందుకున్న ఓటర్లతో కలెక్టర్ స్వయంగా మాట్లాడి, వారి సమస్యలను తెలుసుకున్నారు. నోటీసుల జారీకి సంబంధించిన రికార్డులను, ఓటర్ల నుంచి స్వీకరిస్తున్న ధృవపత్రాలను పరిశీలించి, ప్రక్రియను నిబంధనల ప్రకారం నిర్వహించేందుకు అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ... ఎస్ఐఆర్‌లో ఓటర్ల మ్యాపింగ్, మ్యాపింగ్ కాని ఓటర్ల గుర్తింపు, ఓటరు వివరాల్లో వ్యత్యాసాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఫారాల పంపిణీ, సేకరణ ప్రక్రియ పూర్తయిన అనంతరం నో మ్యాపింగ్, వివరాల్లో వ్యత్యాసాలు ఉన్న ఓటర్లకు నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేయాలని సూచించారు.నోటీసులు అందుకున్న ఓటర్లు నిర్ణీత గడువు సమయంలో హాజరై తమ పౌరసత్వాన్ని నిర్ధారించే సంబంధిత ధ్రువపత్రాలను సమర్పించేలా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన 11 రకాల ధృవపత్రాలను నిబంధనల మేరకు పరిగణనలోకి తీసుకుని, ప్రతి దరఖాస్తును జాగ్రత్తగా పరిశీలించాలని స్పష్టం చేశారు.సెప్టెంబర్ 16 వరకు క్లెయిమ్‌లు,అభ్యంతరాలను స్వీకరించడంతో పాటు, అక్టోబర్ 15 వరకు నోటీసులు జారీ చేసి, నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. జిల్లాలోని మున్సిపాలిటీలు, మండలాలు, గ్రామాల పరిధిలో చేపట్టాల్సిన చర్యలపై స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకుని, నిర్ణీత గడువులో ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.ఎస్ఐఆర్ ప్రక్రియపై ఓటర్లకు పూర్తి అవగాహన కల్పించడం అత్యంత ముఖ్యమని కలెక్టర్ అన్నారు. నోటీసులు అందుకున్న ఓటర్లు అవసరమైన ధృవపత్రాలతో నిర్ణీత తేదీ, సమయంలో హాజరయ్యేలా బీఎల్ఓలు, సంబంధిత అధికారులు ముందస్తుగా సమాచారం అందించాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సహాయాన్ని అందించాలని తెలిపారు.గ్రామాలు, మున్సిపల్ పరిధిలో ధ్రువపత్రాల స్వీకరణకు తేదీ, సమయాలను ముందుగానే ఖరారు చేసి, ఓటర్లకు తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. ఎస్ఐఆర్‌లో గుర్తించిన అనామలీస్ కేసులు, మ్యాపింగ్ కాని కేసులకు సంబంధించి బీఎల్ఓల ద్వారా నోటీసు ప్రతిని తప్పనిసరిగా అందజేయాలని చెప్పారు. నోటీసు అందుకున్న ఓటరు నుంచి స్వీకరణ ధ్రువీకరణ తీసుకుని, సంబంధిత రికార్డుల్లో భద్రపరచాలని ఆదేశించారు.నోటీసుల జారీ, ధ్రువపత్రాల స్వీకరణ, పరిశీలన, క్లెయిమ్‌లు, అభ్యంతరాల పరిష్కారం తదితర ప్రతి దశను అధికారులు సమన్వయంతో పర్యవేక్షించాలని తెలిపారు. ఎస్ఐఆర్--2026 ప్రక్రియలో పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన సహాయాన్ని అందిస్తూ, ప్రతి కేసును నిబంధనల ప్రకారం పరిశీలించి, నిర్ణీత కాలపరిమితిలో ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రఘునాథపాలెం తహసీల్దారు శ్వేత, కలెక్టరేట్ ఎన్నికల విభాగం డీటీ అన్సారి, వి.వెంకటాయపాలెం గ్రామ సర్పంచ్ కాపా ఆదినారాయణ, బీఎల్ఓలు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 20(మీడియా టుడే):** భారతరత్న, మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా తుర్కయంజాల్ డివిజన్-56 పరిధిలోని తుర్కయంజాల్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి టీపీసీసీ కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ అభివృద్ధికి రాజీవ్ గాంధీ అందించిన విశేష సేవలు చిరస్మరణీయమని అన్నారు. యువతకు ప్రాధాన్యత కల్పించడంతో పాటు సాంకేతిక రంగం అభివృద్ధి, దేశ ప్రగతి పట్ల రాజీవ్ గాంధీకి ఉన్న దూరదృష్టి ఎంతో గొప్పదని కొనియాడారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తుర్కయంజాల్, తొర్రూర్ డివిజన్ అధ్యక్షులు ఓర్సు శ్రీనివాస్, కోశిక ఐలయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సామ భీంరెడ్డి, దాసరి సుధాకర్ రెడ్డి, కుంట గోపాల్ రెడ్డి, కొంతం వెంకట్ రెడ్డి, భద్రయ్య, గిరి, యూత్ కాంగ్రెస్ నాయకులు కొత్తకుర్మ యశ్వంత్, గుడ్ల అర్జున్, చెక్క ధన్‌రాజ్, చెక్క ప్రశాంత్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐకేఎంఎస్ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

### బండారు ఐలయ్య జిల్లా కార్యదర్శి

### ఆహ్వాన సంఘం అధ్యక్షులు డాక్టర్ గోపీనాథ్ కార్యదర్శి తాళ్లూరి వేణు




**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**

ఖమ్మం : సెప్టెంబర్ 28,29,30తేదీల్లో ఖమ్మం లో జరిగే అఖిలభారత మహాసభలకు విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆహ్వాన సంఘం అధ్యక్షులు డాక్టర్ యం యఫ్ గోపీనాథ్ కార్యదర్శి తాళ్లూరివేణు తెలిపారు.గురువారం స్థానిక టిఎన్జీవో హాలులో జరిగిన పాత్రికేయుల సమావేశంలో వారు పాల్గొని ప్రసంగించారు.దేశంలోని పంజాబ్, హర్యానా, పశ్చిమ బెంగాల్,ఉత్తర ప్రదేశ్, బీహార్, జార్ఖండ్, ఒరిస్సా, అస్సాం,ఆంధ్ర ప్రదేశ్,తెలంగాణా తదితర 16 రాష్ట్రాల నుండి సుమారు 500మంది రైతుకూలీ ప్రతినిధులు ఖమ్మం సభల్లో పాల్గొంటారని వారు తెలిపారు.మహాసభల్లోప్రసిద్ద వ్యవసాయ రంగనిపు నులు, శాస్త్ర వెత్తలు, బుద్ధిజీవులు, ప్రజాస్వామ్య మేధావులు పాల్గొంటారనితెలిపారు. ఆఖిలబారత రైతు కూలీ సంఘం మహాసభలు ప్రారంభం రోజున సెప్టెంబర్ 28న ఖమ్మం పట్టణంలో రైతుకూలీ లతో పెద్ద ప్రదర్శన, బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు.రైతుకూలీలు ఎదుర్కొంటున్న భూ సమస్యలు, జలవనరుల కల్పన,రైతు పంటల గిట్టుబాటు ధర,వ్యవసాయ చట్టాల్లో ఉన్న డొల్లతనం ,రైతు బీమా,రైతు రుణమాఫీ,తదితర అంశాలపై చర్చలు మహాసభల్లో జరుగుతాయని తెలిపారు.ఖమ్మంలో జరిగే అఖిలభారత రైతు కూలీ మహాసభలకు ఎంతో ప్రాధాన్యత ఉందని అన్నారు.16నెలలుగా డిల్లీ లో జరిగిన రైతు ఉద్యమం, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్పోరేట్ అనుకూల వ్యవసాయ సాగుచట్టాలను మోడీ ప్రభుత్వం వెనక్కు తీసుకున్నప్పటికీ దొడ్డి దారిన తిరిగి అమలు జరిపే కుతంత్రంకు కేంద్రం పాల్పడుతుందని అన్నారు.రైతుల గిట్టుబాటు ధర కోసం స్వామి నాదన్ కమీషన్ సిఫార్సులు అమలు జరపాలని,రైతులకు ఎరువులు పంపిణీలో సంక్లిష్టత తొలగించాలని కోరారు. ఈ సమావేశంలో అఖిలబారత రైతుకూలీ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వి.కోటేశ్వర రావు పాల్గొని మాట్లాడుతూ రైతుకూలీ సంఘం ఏర్పాటు, మహాసభలు చారిత్రక ప్రాధాన్యత వివరించారు.ఈసమావేశంలో రైతుకూలీ సంఘం రాష్ట్ర అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు మామిడాల భిక్షపతి,మండలవెంకన్నతదితరులు ప్రసంగించారు .ఆహ్వానం సంఘం తరపున ప్రముఖ రచయిత ఎన్.తిర్మల్, స్పర్శ అధ్యయన వేదిక బాష్కర్,న్యాయవాదులు బిచ్చాల తిరుమల రావు,,విప్లవ కుమార్,సి.బాబూరావు, యస్.పూర్ణ చందర్ రావు, రాష్ట్ర రైతుకూలీ సంఘం నాయకులు బండారిఐలయ్య, బజ్జూరి వెంకటరామి రెడ్డి, ప్రకాష్, రాజేంద్ర ప్రసాద్,గిరి,ఖాశీం సుదర్శ న్ మోహన్ రావు, జానకి సంగక సరస్వతి తదితరులు పాల్గొన్నారు.అఖిలబారత రైతుకూలీ సంఘం మహాసభలు జయప్రదం చేయడానికి ఖమ్మం జిల్లా,పట్టణ ప్రజలు సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

# కృష్ణా జలాలతో హుజుర్ నగర్ నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తా

### మహాత్మా గాంధీ ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పనులను పరిశీలించిన

### రాష్ట్ర నీటిపారుదల మరియు ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి.

**సూర్యాపేట / హుజుర్ నగర్ మీడియా టుడే. స్టాఫ్ రిపోర్టర్: ఆగస్టు 20.**

చింతలపాలెం మండలం పాత వెల్లటూరు వద్ద 1648 కోట్ల రూపాయలతో 53000 ఎకరాలకు నీరు అందించే మహాత్మా గాంధీ ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పనులను గురువారం రాష్ట్ర నీటిపారుదల మరియు ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి పరిశీలించారు. ముందుగా మంత్రి అండర్ గ్రౌండ్ నందు పంపు హౌస్ పనులను పరిశీలించి పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. తదుపరి సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ కృష్ణా నది మీద నిర్మిస్తున్న మహాత్మా గాంధీ ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ మొత్తం ఖర్చు 1,648 కోట్లు కాగా ఈ లిఫ్ట్ ఇరిగేషన్ 16 మెగా వాట్ల 4 మోటార్ల ద్వారా నీటిని పంపింగ్ చేయడం ద్వారా మట్టంపల్లి మండలంలో 9 గ్రామాలలో 20,466 ఎకరాలకు, మేళ్లచెరువు మండలంలో 5 గ్రామాలలో 15,829 ఎకరాలకు, చింతలపాలెం మండలంలో 9 గ్రామాలలో 16705 ఎకరాలకు మొత్తం 53000 ఎకరాలకు సాగునీరు అందించడం జరుగుతుందని దీని ద్వారా 5,080 ఎస్ టి , 3540 ఎస్ సి, 8470 బి సి, 2205 ఓ సి కుటుంబాలు మొత్తంగా 19,295 కుటుంబాలు లబ్ధి పొందుతాయని దీని కొరకు 191 ఎకరాల రైతుల భూములను కొనుగోలు చేసి వారికి నష్టపరిహారంగా 60 కోట్లు చెల్లించడం జరిగినదని, నాగార్జునసాగర్‌లో నీటి లభ్యత తక్కువగా ఉన్న సమయంలో పులిచింతల ప్రాజెక్టు బ్యాక్‌వాటర్‌ను వినియోగించుకుని ఈ ప్రాంతంలోని గ్రామాలను సస్యశ్యామలం చేయనున్నట్లు తెలిపారు. డిసెంబర్ నాటికీ ప్రాజెక్టు రూఫ్ టాప్ లెవెల్, పంప్ హౌస్ పనులు పూర్తి అవుతాయని వీలైనంత తొందరగా ప్రాజెక్టు పనులు పూర్తి చేసి సాగునీరు అందించాలని మంత్రి గుత్తందారులను




ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్పీ కె. నరసింహ, ఇరిగేషన్ సీఈ నాగభూషణం, ఆర్డీవో శ్రీనివాసులు, మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, , అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ--జడ్చర్ల జాతీయ రహదారిపై బస్టాండ్ లేక విద్యార్థులు, ప్రయాణికులు అవస్థలు

### ఆర్అండ్‌బీ అధికారులు సత్వరమే స్పందించి బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలని డిమాండ్-

### ప్రైవేటు లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు పుట్టపాక దశరథ యాదవ్.



**చిలుకూరు ఆగస్టు20 మీడియా టుడే-:**

కోదాడ--జడ్చర్ల జాతీయ రహదారిపై ఉన్న చిలుకూరు మండల కేంద్రంలో సరైన బస్టాండ్ సౌకర్యం లేక విద్యార్థులు,ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రవేటు కళాశాల లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు పుట్టపాక దశరథ యాదవ్ తెలిపారు . వివిధ గ్రామాల నుంచి పాఠశాలలు, కళాశాలలకు వచ్చే విద్యార్థులు బస్సుల కోసం రోడ్డుపక్కనే వేచి ఉండాల్సి వస్తోంది.ఎండ, వర్షాకాలము సమయంలో ప్రయాణికుల అవస్థలు పడుతున్నారని, వృద్ధులు, మహిళలు, చిన్నారులు సైతం బస్సుల కోసం రహదారి పక్కనే నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొంది. బస్సులు రోడ్డుపైనే ఆగడంతో ట్రాఫిక్ సమస్యలు, ప్రమాదాల బారిన పడే అవకాశం కూడా ఉందని స్థానికులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికిఆర్అండ్‌బీ అధికారులు సత్వరమే స్పందించి బస్సు షెల్టర్ ఏర్పాటు చేయాలని, కోదాడ--జడ్చర్ల జాతీయ రహదారిపై నిత్యం రద్దీగా ఉండే చిలుకూరు మండల కేంద్రంలో ప్రయాణికుల సౌకర్యార్థం బస్టాండ్ నిర్మాణానికి ఆర్అండ్‌బీ అధికారులు కోరుతున్నారు. బస్టాండ్ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని, అప్పటివరకు ప్రయాణికుల కోసం తాత్కాలిక షెడ్డు, తాగునీరు, మరుగుదొడ్లు మరియు ఇతర సౌకర్యాలు కల్పించాలని విద్యార్థులు, మరియు తల్లిదండ్రులు స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# ఎండాకాలం వర్షాకాలంలో ప్రయాణికులకు నిలువ నీడ లేనటువంటి చిలుకూరు మండల కేంద్రం కోదాడ

### -జడ్చర్ల జాతీయ రహదారిపై బస్టాండ్ లేక విద్యార్థులు,ప్రజల అవస్థలు

### ఆర్అండ్‌బీ అధికారులు, ఎమ్మెల్యే స్పందించాలంటున్న ప్రజలు

**చిలుకూరు ఆగస్టు20(మీడియా టుడే )**

కోదాడ--జడ్చర్ల జాతీయ రహదారిపై ఉన్న చిలుకూరు మండల కేంద్రంలో సరైన బస్టాండ్ సౌకర్యం లేక విద్యార్థులు,ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వివిధ గ్రామాల నుంచి పాఠశాలలు, కళాశాలలకు వచ్చే విద్యార్థులు బస్సుల కోసం రోడ్డుపక్కనే వేచి ఉండాల్సి వస్తోంది.ఎండ, వర్షం సమయంలో ప్రయాణికుల అవస్థలు మరింత పెరుగుతున్నాయి. వృద్ధులు, మహిళలు, చిన్నారులు సైతం బస్సుల కోసం రహదారి పక్కనే నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొంది. బస్సులు రోడ్డుపైనే ఆగడంతో ట్రాఫిక్ సమస్యలు, ప్రమాదాల భయం కూడా ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఆర్అండ్‌బీ అధికారులు, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి స్పందించి కోదాడ--జడ్చర్ల జాతీయ రహదారిపై నిత్యం రద్దీగా ఉండే చిలుకూరు మండల కేంద్రంలో ప్రయాణికుల సౌకర్యార్థం బస్టాండ్ నిర్మాణానికి ఆర్అండ్‌బీ అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే ఈ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి సంబంధిత అధికారులతో మాట్లాడి బస్టాండ్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.ఇప్పటికైనా ఎమ్మెల్యే, ఆర్అండ్‌బీ అధికారులు స్పందించి బస్టాండ్ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని, అప్పటివరకు ప్రయాణికుల కోసం



తాత్కాలిక షెడ్డు, తాగునీరు, ఇతర కనీస సౌకర్యాలు కల్పించాలని విద్యార్థులు, ప్రజలు కోరుతున్నారు.

# రాజీవ్ స్ఫూర్తితో దేశ సమగ్రతను కాపాడేందుకు పునరంకితమవుదాం

### డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది



**సూర్యాపేట, ఆగస్టు 20 (మీడియా టుడే)**

: దేశంలో సాంకేతిక విప్లవం తీసుకొచ్చిన ఘనత రాజీవ్ గాంధీదే అని డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది, మున్సిపల్ వైస్ చైర్మన్ యం.డి. షఫీ ఉల్లా అన్నారు. స్వర్గీయ మాజీ ప్రధాని,భారత రత్న, దివంగత నేత రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా గురువారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెలుగు వెంకన్న, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్ ఆధ్వర్యంలో జమ్మిగడ్డలో రాజీవ్ విగ్రహనికి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు.పల్లెలే దేశానికి పట్టుకొమ్మలన్న మహాత్మా గాంధీ మాటలను రాజీవ్ నిజం చేశారన్నారు.దేశ సమగ్రత కోసం, సమైక్యత కోసం ప్రాణాలు అర్పించిన కుటుంబం రాజీవ్ గాంధీ కుటుంబం అని, ఆయన జయంతి సందర్భంగా దేశం కోసం ఆయన చేసిన సేవలను, ప్రాణత్యాగాన్ని గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వారి స్ఫూర్తితో మళ్లీ దేశ సమగ్రతను కాపాడేందుకు పునరంకితమవుదాం అని తెలిపారు. కాంగ్రెస్ కార్యకర్తలకు,నాయకులకు భవిష్యత్తులో రాజకీయంగా, సామాజికంగా ఉన్నత పదవుల్లో అవకాశాలు వస్తాయన్నారు.ప్రతి ఒక్కరు రాజీవ్ గాంధీ ఆశయాలను ఆదర్శంగా చేసుకొని కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టే ప్రతి కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి విజయవంతానికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు నాగుల వాసు, చిలుముల సునీల్ రెడ్డి, తన్వీర్ హుసేన్, ఎస్ కె జహీర్, ఎలిమినేటి అభినయ్, తంగెళ్ల కరుణా రెడ్డి, వీరన్న నాయక్, పారూక్, పోలగాని బాలు గౌడ్, కమ్మరికుంట్ల లింగయ్య, కోడి శివ, బండారు వెంకన్న, గడ్డం వెంకన్న, సాజిద్, అక్కినపల్లి జానయ్య, రుద్రంగి రవి, పడిదల రవి తదితరులు పాల్గొన్నారు.

# చిలుకూరు మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి

### చెన్నారి గూడెం గ్రామంలో రాజీవ్ గాంధీ జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది

### రాజీవ్ గాంధీని ఆశయాలు సాధించాలని గ్రామ ప్రజలందరూ కోరుకున్నారు



**చిలుకూరు :- ఆగస్టు 20(మీడియా టుడే )**

యువతకు స్ఫూర్తి ప్రదాత, ఆధునీకరణకు మూలకర్త, సాటిలేని దార్శినికుడు సాంకేతిక రంగ ప్రచోదకుడు భారత మాజీ ప్రధాని భారతరత్న పొందిన రాజీవ్ గాంధీ అతి చిన్న వయసులో ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించి నూతన విద్యా విధానాన్ని ప్రవేశపెట్టారు వయోజన ఓటు హక్కును 21 సంవత్సరాల నుండి 18 సంవత్సరాలకు తగ్గించారు,పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని తీసుకొచ్చారు, కేంద్ర మంత్రిమండలని అత్యధికంగా 13 సార్లు పునర్వ్యవస్థీకరించారు,భారతదేశానికి డిజిటల్ రంగాన్ని పరిచయం చేసిన మొట్టమొదటి వ్యక్తి రాజీవ్ గాంధీ అని కొనియాడారు. కంప్యూటర్ మరియు టెలికం రంగాల్లో ప్రోత్సహించిన ప్రధానిగా పేరు పొందారని ఈ సందర్భంగా గుర్తు చేస్తూ జయంతి వేడుకలు నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో చిలుకూరు మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పింద్రాతి హనుమంతరావు చిలుకూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పుట్టపాక లక్ష్మీనారాయణ గ్రామ శాఖ అధ్యక్షులు పుట్టపాక వెంకయ్య గ్రామ సర్పంచ్ మాతంగి నాగేశ్వరరావు ఉప సర్పంచ్ పుట్టపాక వెంకటేశ్వర్లు (పంతులు) మూడో వార్డు మెంబర్ కంపసాటి గోపికమతం నాగరాజు మట్టే సైదయ్య డబ్బులు వెంకన్న కొవ్వూరు వెంకయ్య శ్రీఅఃషి గురవయ్య కొవ్వూరి కొండలు కాంపాటి పిచ్చయ్య సురపల్లి నాగరాజు

# మృతుడి కుటుంబానికి పోలే సంఘం చేయూత



**యాచారం, ఆగస్టు20(మీడియా టుడే):**

కొత్తపల్లి గ్రామానికి చెందిన ఇటీవల మృతి చెందిన పోలే శివకుమార్ కుటుంబానికి తెలంగాణ పోలే వారి ఫ్యామిలీ సంఘం తరపున రూ.13,400 ఆర్థిక సాయం అందించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యుడు పోలే మైబయ్య (మాల్), గ్రామస్తులు పోలే పెద్ద రాములు, చంద్రయ్య, సాయిబాబా, శివ, ప్రశాంత్, జంగయ్య, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యుడిలా బైక్‌పై వచ్చి.. కేబీఆర్ వన్ వే ట్రాఫిక్‌ను పరిశీలించిన నగర సీపీ సజ్జనర్

**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఆగస్టు 20:**





కేబీఆర్ పార్కు పరిసరాల్లో కొత్తగా అమల్లోకి తెచ్చిన వన్‌వే ట్రాఫిక్ విధానాన్ని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్, ఐపీఎస్ స్వయంగా పరిశీలించారు. గురువారం ఉదయం 10 గంటలకు ఎలాంటి ఆర్భాటాలు లేకుండా, సాధారణ పౌరుడిలా సివిల్ దుస్తుల్లో బైక్‌పై ప్రయాణిస్తూ క్షేత్రస్థాయి ట్రాఫిక్ ను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు.రోడ్ నంబర్ 45 నుంచి జూబ్లీ చెక్‌పోస్ట్, వెంకటగిరి, కేబీఆర్ పార్క్ ప్రధాన గేటు, ముగ్ధ జంక్షన్, బసవతారకం, అగ్రసేన్ చౌరస్తా, ఫిల్మ్‌నగర్ జంక్షన్ మీదుగా తిరిగి రోడ్డు నంబర్ 45 వరకు రెండు సార్లు బైక్‌పై తిరుగుతూ ట్రాఫిక్ ను పరిశీలించారు. అనంతరం మధ్యాహ్నం వేళల్లో కూడా మరోసారి ట్రాఫిక్ సరళిని పర్యవేక్షించారు. అగ్రసేన్ చౌరస్తా, ఫిల్మ్‌నగర్, జర్నలిస్ట్ కాలనీ, జూబ్లీ చెక్‌పోస్ట్, కేబీఆర్ పార్కు ప్రధాన గేటు తదితర కూడళ్ల వద్ద విధుల్లో ఉన్న పోలీసులతో మాట్లాడి క్షేత్రస్థాయి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సీపీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ మాట్లాడుతూ.. కేబీఆర్ పార్క్ చుట్టూ వన్ వే ట్రాఫిక్ సాఫీగా సాగుతోందని అన్నారు. బుధవారం నుంచి వన్‌వే విధానాన్ని అమలులోకి తెచ్చామని, మొదటి రోజు లేన్ల మార్పిడి విషయంలో వాహనదారులు కాస్త అయోమయానికి గురైనప్పటికీ, గురువారం నాటికి రాకపోకలు పూర్తిగా సాఫీగా సాగుతున్నాయని ఆయన పేర్కొన్నారు.వాహనదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని జంక్షన్లలో స్పష్టమైన సైన్‌బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు తగినంత మంది సిబ్బందిని కూడా మోహరించినట్లు వివరించారు.జీహెచ్ఎంసీ, నిర్మాణ ఏజెన్సీతో సమన్వయం చేసుకుంటూ హెచ్-సిటీ ప్రాజెక్టు పనులను వీలైనంత త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. పనులు పూర్తయ్యేంత వరకు నగరవాసులు సహకరించాలని, హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ సూచనలను పాటించాలని విజ్ఞప్తి చేశారు.

# పట్వారీ తులసి కి రాష్ట్ర పీసీసీ అభినందనలు



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా ఆగస్టు 20 :**

ఆర్మూర్ పట్టణంలోని తనవంతు గత కొన్ని సంవత్సరాలుగా జాతీయ భావంతో సామాజిక సేవలు అందిస్తున్న సామాజిక సేవకులు జాతీయ అవార్డు గ్రహీత పట్వారి తులసి కుమార్ ని నిజామాబాద్ జిల్లాలో తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నివాసంలో ఇటీవలే 80వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రైడ్ ఆఫ్ ఇండియా జాతీయ అవార్డు పొందిన సందర్భంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్వారీ తులసి సేవలు నేటి యువతరానికి ఆదర్శమని వారికి ఎలాంటి సహాయ సహకారాలు ఉన్న ఆయన అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్వారీ గోపికృష్ణ, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు ఎం పట్టణ అధ్యక్షులుగా దొంతరబోయిన కృష్ణ ప్రసాద్(భాస్కర్)ఏకగ్రీవ ఎన్నిక

### శుభాకాంక్షలు తెలిపిన పలువురు నేతలు

**మీడియా టుడే, ఆగస్టు20/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ రవిందర్ రెడ్డి:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మరియు పట్టణానికి చెందిన దొంతరబోయిన కృష్ణ ప్రసాద్ అలియాస్ భాస్కర్ ఏకగ్రీవంగా ఆత్మకూరు ఎం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఎన్నికైనందున పలువురు రాజకీయ నాయకులు, మిత్రులు, శ్రేయోభిలాషులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ నా పైన నమ్మకం ఉంచి నన్ను పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఎన్నుకున్న కార్యకర్తలకు, నాయకులకు ధన్యవాదాలు తెలియజేసారు. పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పార్టీని పటిష్టపరిచేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## ఇటీవల మృతి చెందిన శ్యామల భిక్షపతి కుటుంబానికి10వేల ఆర్థిక సహాయం



**మీడియా టుడే, ఆగస్టు20/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ రవిందర్ రెడ్డి:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం లింగరాజుపల్లి గ్రామానికి చెందిన శ్యామల బిక్షపతి ఇటీవల మరణించగా వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి కుటుంబానికి ఆర్థిక సాయంగా పదివేల రూపాయలు (10,000) అందజేసిన ఆత్మకూరు (ఎం) మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు,లింగరాజుపల్లి గ్రామ సర్పంచ్,వైయస్సార్ ఫౌండేషన్ అధినేత ఎర్ర సోమిరెడ్డి. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ ఇంజమూరి బిక్షపతి, వార్డు మెంబర్ మెట్టు జితేందర్ రెడ్డి, ఎర్ర లింగారెడ్డి, ఎడ్ల యాకుబ్ రెడ్డి, ఎర్ర నరేందర్ రెడ్డి, శ్యామల కిష్టయ్య, బిఆర్ఎస్ పార్టీ గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ శాఖ అధ్యక్షుల నియామకం



**మీడియా టుడే, ఆగస్టు20/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ రవిందర్ రెడ్డి:**
యాదాద్రి భువనగిరి జిల్లా డిసిసి అధ్యక్షులు, ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశానుసారం మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల నూతన గ్రామ శాఖ అధ్యక్షులను నియమించడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని రాబోయే రోజుల్లో పార్టీని మరింత ముందుకు తీసుకువెళ్లాలని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కందటి అనంతరెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ యాస లక్ష్మారెడ్డి, ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్ధులు గౌడ్, ప్రధాన కార్యదర్శి జన్నాయి కోడే నగేష్, మాజీ ఎంపిటిసి దిగోజు నరసింహ చారి, కట్టెకోల హనుమంతు గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్ పోతగాని మల్లేశం గౌడ్, సూగురి హరిబాబు, ఎన్ఎస్యూఐ మండల అధ్యక్షులు యాస సుభాష్ రెడ్డి, యూసఫ్, చామకూర నారాయణ, మామిడి నర్సిరెడ్డి ,బొడ్డుపల్లి వెంకన్న కూరెళ్ళ అనిల్, ఎలిమినేటి మురళీకృష్ణ, సురేష్ ,శ్రీశైలం, గిరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి

**మీడియా టుడే, ఆగస్టు20/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ రవిందర్ రెడ్డి:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం గురువారం రోజు మండల కేంద్రంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలు అర్పించిన గొప్ప వ్యక్తి మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ అని కొనియాడారు. ఈరోజు దేశంలో కంప్యూటర్ పరిజ్ఞానం ఐటీ సెల్ అభివృద్ధి కీ,, శే,,రాజీవ్ గాంధీ కృషి వల్లే సాధ్యమైందని తెలిపారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు జిల్లా కాంగ్రెస్ నాయకులు మండల కాంగ్రెస్ నాయకులు వివిధ అనుబంధ సంఘాల నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## రూపారెడ్డి ఘటనపై నిర్మల్ జిల్లా ట్రాఫ్ సంఘీభావ ర్యాలీ

**నిర్మల్ జిల్లా:( మీడియా టుడే) ఆగష్టు 20,2026**




నల్గొండ పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి కె. రూపారెడ్డి విషాదకర హత్య ఘటనపై నిర్మల్ జిల్లా తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం (ట్రాఫ్) తీవ్ర విచారం వ్యక్తం చేసింది. ఈ ఘటనను ఖండిస్తూ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న పాఠశాలల బంద్‌కు నిర్మల్ జిల్లా ట్రాఫ్ పూర్తి సంఘీభావం, మద్దతు ప్రకటించింది.ఈ సందర్భంగా శుక్రవారం నిర్మల్‌లోని శివాజీ చౌక్ నుంచి బస్టాండ్ ట్యాంక్ బండ్ వరకు ట్రాఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, కరస్పాండెంట్లు, ప్రిన్సిపాల్స్, సిబ్బంది సంఘీభావ ర్యాలీ నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా ట్రాఫ్ ప్రతినిధులు మాట్లాడుతూ.. విద్యా రంగానికి చెందిన ప్రతి ఒక్కరి భద్రత, గౌరవం, రక్షణకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. రూపారెడ్డి ఘటనపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధ్యులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు."న్యాయం, భద్రత, గౌరవం, ఐక్యత" అనే నినాదంతో విద్యా సమాజం మొత్తం ఐక్యంగా నిలవాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. ర్యాలీలో నిర్మల్ జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, కరస్పాండెంట్లు, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని సంఘీభావం తెలియజేయాలని ట్రాఫ్ విజ్ఞప్తి చేసింది.

## ఆగస్టు 24 నుంచి నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ప్రజావాణి

**ప్రజలు తమ అర్జీలను నూతన ఐడీఓసీ కార్యాలయంలో అందజేయాలి**

**జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.**



**ములుగు జిల్లా ఆగస్టు(మీడియా టుడే)**
ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఆగస్టు 24వ తేదీ నుంచి నూతనంగా ప్రారంభించిన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ), ములుగులో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆగస్టు 24వ తేదీ సోమవారం నుంచి ప్రజావాణి కార్యక్రమాన్ని నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం గ్రౌండ్ ఫ్లోర్‌లో ఎడమ వైపున ఉన్న సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు తెలిపారు.ప్రజలకు వివిధ ప్రభుత్వ శాఖల సేవలను ఒకే ప్రాంగణంలో అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ములుగు గట్టమ్మ సమీపంలో, ప్రభుత్వ డిగ్రీ కళాశాల పక్కన అత్యాధునిక సౌకర్యాలతో నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయాన్ని నిర్మించినట్లు పేర్కొన్నారు. వివిధ జిల్లా స్థాయి శాఖల కార్యాలయాలను ఒకేచోట ఏర్పాటు చేయడంతో ప్రజలు తమ పనుల కోసం వేర్వేరు ప్రాంతాల్లోని కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా సులభంగా ప్రభుత్వ సేవలు పొందే అవకాశం కలిగిందన్నారు.విశాలమైన కార్యాలయ గదులు, సమావేశ మందిరాలు, ప్రజలకు అనుకూలమైన వసతులతో నూతన కలెక్టరేట్‌ను జిల్లా పరిపాలనకు కేంద్రబిందువుగా తీర్చిదిద్దినట్లు తెలిపారు. ఈ నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయాన్ని ఈ నెల 16వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించినట్లు పేర్కొన్నారు.ప్రజలు తమ సమస్యలు, వినతులు, దరఖాస్తులను సమర్పించేందుకు ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే సమయంలో ఈ మార్పును గమనించాలని సూచించారు. ఆగస్టు 24వ తేదీ సోమవారం నుంచి నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంటల వరకు తమ దరఖాస్తులను అందజేయాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## రాష్టంలో విద్యావ్యవస్థను బ్రష్టు పట్టిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**-తెలంగాణ బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు.**

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్**
**మీడియా టుడే , ఆగస్టు 20 :**
కరీంనగర్ లో " ఫీజుల బకాయి –బిజెపి లడాయి " కార్యక్రమం చేపట్టిన భారతీయ జనతా పార్టీ బి జె వై యం రాష్ట్ర అధ్యక్షుడు గణేశ్ ఆధ్వర్యంలో గురువారం నగరంలో ర్యాలీ నిర్వహించి ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు పాల్గొని మాట్లాడారు . కాంగ్రెస్ ప్రజాసంక్షేమ ప్రభుత్వమని మాయ మాటలు చెబుతూ రాష్ట్రాన్ని సంక్షోభంలో పడేసిందని ఆరోపించారు . ప్రజలు ఇకపై కాంగ్రెస్ మాటలను నమ్మే పరిస్థితిలో లేరని తెలిపారు . కాంగ్రెస్ సర్కార్ అబద్ధాల కోరు అని విమర్శించారు . ఫీజు రీయింబర్స్మెంట్ , స్కాలర్షిప్ బకాయిలతో పేద విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు . రాష్ట్రంలో ఇప్పటివరకు 12 వేల కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్ లో ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వం నిధులు చెల్లించకపోవడంతో కళాశాలలు మూతపడే ప్రమాదం ఉందని హెచ్చరించారు . యంగ్ ఇండియా పేరుతో ప్రభుత్వం గురుకులాలను మూసివేసే కుట్ర చేస్తుందని ఆరోపించారు . రాహుల్ గాంధీ తెలంగాణలో విద్యా వ్యవస్థ గురించి మాట్లాడా లని డిమాండ్ చేశారు . వందేమాతరంలో రెండు చరణాలు మాత్రమే పాడాలని కాంగ్రెస్ తీర్మానం చేయడం దేశద్రోహమేనని వ్యాఖ్యానించారు . కాంగ్రెస్ నిర్ణయంతో బ్రిటిష్ వాళ్లకు కాంగ్రెస్ పార్టీకి ఏం తేడా లేదని నిరూపణ అవుతోందని తెలిపారు .




రాష్ట్రంలో విద్యార్థుల సమస్యలు పునరావృత్తం కాకుండా తగువిధంగా బిజెపి పోరాడుతుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు చెల్లించే వరకు వెనకడుగు వేసే ప్రసక్తే లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ బిజెపి అధ్యక్షుడు సాయిని మల్లేశం , నగర కార్పొరేషన్ మేయర్ కొలగాని శ్రీనివాస్ , డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు , బిజెపి కార్పొరేటర్లు కర్రె పద్మ అనిల్ , ఎన్నం లక్ష్మీ ప్రకాష్ మరియు అధిక సంఖ్యలో బిజెపి కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని బలోపేతం చేయాలి

**- ఐటీడీఏ పీవో బి. రాహుల్- ఉద్దీపకం వర్క్‌బుక్ అంశాలు అర్థమయ్యేలా బోధించాలి**



**బూర్గంపాడు, ,ఆగస్టు 20(మీడియా టుడే):**
గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని జిపిఎస్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల విద్యాభ్యాసానికి పునాది బలంగా ఉండేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సూచించారు. జిపిఎస్ చదువులో వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు .గురువారం బూర్గంపాడు మండలం ఉప్పుశాఖ స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని రాజీవ్‌నగర్ జిపిఎస్ పాఠశాలను పీవో ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులను ఉద్దీపకం వర్క్‌బుక్‌లోని అంశాలపై ప్రశ్నించి వారి విద్యా సామర్థ్యాన్ని పరిశీలించారు. గుణకారాలు, భాగహారాలు, చతుర్విధ ప్రక్రియలకు సంబంధించిన ప్రశ్నలకు విద్యార్థులు సమాధానాలు చెప్పడంతో సంతృప్తి వ్యక్తం చేశారు.ఉద్దీపకం వర్క్‌బుక్-1, 2 ద్వారా విద్యార్థుల విద్యాభ్యాసంలో మెరుగుదల కనిపించిందని రాహుల్ తెలిపారు. ఉద్దీపకం వర్క్‌బుక్-3లో సాధారణ పరిజ్ఞానం, పోటీ పరీక్షలకు ఉపయోగపడే అంశాలు, మహనీయుల జీవిత చరిత్రలు, కంప్యూటర్ పరిజ్ఞానం, చంద్రయాన్, రోబోటిక్స్, భారతీయ సంస్కృతి, వ్యవసాయ విధానాలు తదితర అంశాలను చేర్చామని చెప్పారు. విద్యార్థులు స్వయంగా ఓఎంఆర్ షీట్ పూరించేలా శిక్షణ ఇవ్వాలని సూచించారు.ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఉపాధ్యాయులు విధులకు క్రమం తప్పకుండా హాజరై, ఉద్దీపకం వర్క్‌బుక్‌లోని అంశాలను విద్యార్థులు అర్థం చేసుకుని స్వయంగా రాసేలా ప్రోత్సహించాలని సూచించారు.కార్యక్రమంలో ఎస్సీఆర్పీ శ్రీదేవి, హెచ్ఎం, ఉపాధ్యాయురాలు ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## బస్వాపురం ప్రాజెక్టు పూర్తిస్థాయి నిర్మాణానికి పూర్తిస్థాయిలో నిధులు కేటాయించి విడుదల చేయాలి

**ప్రాజెక్టులో ఉన్న నీటిని విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలి**

**జిల్లాలో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టుల నిర్మాణం కోసం సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాదయాత్రను, మహాధర్నాను జయప్రదం చేయండి**

**సీపీఎం రాష్ట్ర కమిటీ కొండమడుగు నర్సింహ్మ పిలుపు**




**మీడియా టుడే, ఆగస్టు20/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ రవిందర్ రెడ్డి:**
యాదాద్రి భువనగిరి జిల్లాలోని బస్వాపురం ప్రాజెక్టు పూర్తిస్థాయి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వము తక్షణం పూర్తిస్థాయిలో నిధులు కేటాయించి విడుదల చేసి పూర్తిచేయాలని, ప్రాజెక్టులో ప్రస్తుతం ఉన్న నీటిని విడుదల చేసి వర్షాభావ పరిస్థితులలో ఎండిపోతున్న వరి పోలాలకు నీరు అందించి రైతాంగాన్ని ఆదుకోవాలిని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం భువనగిరి మండల పరిధిలోని ముత్తిరెడ్డిగూడెం సీపీఎం గ్రామ శాఖ సమావేశం కొండ హైమావతి అధ్యక్షతన జరగగా ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా నర్సింహ హాజరై మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా బీడుబడ్డ భూములను సాగులోకి తేవాలన్నా, వ్యవసాయం మీద ఆధారపడ్డ రైతులకు, వ్యవసాయ కూలీలకు, వృత్తిదారులకు ఉపాధి కల్పించాలన్న నీళ్లు చాలా అవసరమని తెలిపారు. నీళ్లు అందించడానికి నిర్మాణాలు చేపట్టిన ప్రాజెక్టులకు ఎందుకు నిధులు కేటాయించి పూర్తి చేయడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సంవత్సరాలు గడిచిన చిన్ననీటి కాలువలను కూడా పూర్తి చేయలేని పాలక పార్టీల అసమర్థత కొనసాగుతుందని విమర్శించారు. ప్రజల స్థితిగతులు మార్పులు రావాలన్న, ఆర్థికంగా బలపడాలన్న, విద్యా, వైద్యపరంగా ముందుకు పోవాలన్నా ఉపాధి కీలకమని తెలిపారు. ప్రభుత్వాలు ఇప్పుడు అనుసరిస్తున్న ప్రైవేటీకరణ, సరళీకరణ విధానాల వల్ల అందరికీ ఉద్యోగాలు వచ్చే పరిస్థితులు లేనందున కనీసం నీటి వసతన్న కల్పిస్తే వ్యవసాయం అభివృద్ధి చెందితే నిరుద్యోగ సమస్య కూడా కొంతమేరకు పరిష్కారమయ్యే అవకాశం ఉందని అందుకు పాలకులు చిత్తశుద్ధితో యాదాద్రి భువనగిరి జిల్లాలో నిర్మాణం చేపట్టిన ప్రాజెక్టులను, కాలువలను పూర్తి చేయడానికి తక్షణం నిధులు కేటాయించి పూర్తి చేయాలని అన్నారు. పెండింగులో ఉన్న ప్రాజెక్టులకు, కాలువలకు నిధులు కేటాయించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో ఈ నెల 29, 30, 31 తేదీల్లో భువనగిరి జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం నుండి హైదరాబాదులోని ఇంద్రపార్క్ ధర్నా చౌకు వరకు పాదయాత్ర మరియు 31న నిర్వహిస్తున్న మహాధర్నాలో ప్రజలు, రైతులు వ్యవసాయ కూలీలు, వృత్తిదారులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని నర్సింహ కోరారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు కొండ అశోక్, కొండమడుగు నాగమణి, శాఖ కార్యదర్శి కూకుట్ల కృష్ణ, సభ్యులు కొండ లక్ష్మయ్య, కాసారపు మల్లయ్య, కూకుట్ల చొక్కాకుమారి, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్లమెంట్ ఇంచార్జి క్యామ మల్లేష్‌ని మర్యాద పూర్వకంగా కలిసిన సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి



**మీడియా టుడే, ఆగస్టు20/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ రవిందర్ రెడ్డి:**
యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ క్యామ మల్లేష్ ని గురువారం రోజు వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి వారిని పరామర్శించిన ఆత్మకూరు (ఎం)మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు, లింగరాజుపల్లి గ్రామ సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి.వీరితోపాటు మాజీ సింగిల్ విండో డైరెక్టర్ ఎర్ర అమృత రెడ్డి,అనంతుల నర్సిరెడ్డి,ఎర్ర నరేందర్ రెడ్డి,ఎర్ర నవీన్ రెడ్డి,తదితరులు పాల్గొనడం జరిగింది.

## మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి

మీడియా టుడే, ఆగస్టు20/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ రవిందర్ రెడ్డి:



యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలో భారత మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ 82వ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు యెల్లాంల సంజీవరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పచ్చిమట్ల మధార్ గౌడ్,మహిళ అధ్యక్షురాలు పద్మ, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి

### తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా కోశాధికారి దొడ్డి రవి



మీడియా టుడే, ఆగస్టు20/ఆలేరు ఆర్సీ ప్రతినిధి నోముల రవిందర్ రెడ్డి:

01 సెప్టెంబర్ 2004 తర్వాత నియామకం అయిన ఉద్యోగ, ఉపాధ్యాయుల భవిష్యత్తు సామాజిక భద్రతకు శాపంగా మారిన నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని కోరుతూ ఆదివారం అనగా తేదీ 23- 08 -2026 రోజున హైదరాబాద్ లో నిర్వహించే జన జాగరణ మహాసభకు హాజరై మన ఐక్యతను చాటి సిపిఎస్ అంతం కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరుతూ భోజన విరామ సమయంలో ఆత్మకూరు(ఎం)కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మక్సుడ్ అలీ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస చారి, అశోక్ రెడ్డి,లక్ష్మణ్, లింగస్వామి,సంతోష్, స్వామి, విగ్నేష్, శ్రీనివాస్, నరేష్, రాజు, హరీష్,వెంకటేష్, చంద్రిమౌళి, శ్రీధర్ రావు, భాస్కర్, సత్యం, మధుమోహన్, మధుసుధన్ రెడ్డి, సునీత,నర్మదా, రేవతి, యాదమ్మ, విజయలక్ష్మి, గీతారాణి, ఇందిరాప్రియ, తదితర ఉద్యోగ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రిన్సిపల్ రూపారెడ్డిని హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

### ట్రస్మా జిల్లా అధ్యక్షులు అచ్చయ్య గౌడ్ డిమాండ్

మీడియా టుడే,ఆగష్టు 20/ఆలేరు ఆర్సీ ప్రతినిధి నోముల రవిందర్ రెడ్డి:



?నల్గొండ జిల్లా కొండమల్లేపల్లిలోని నాగార్జున గ్రామర్ కాన్సెప్ట్ స్కూల్ ప్రిన్సిపల్ రూపారెడ్డిని అత్యంత దారుణంగా హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని తెలంగాణ రికగ్నైసేడ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు అచ్చయ్య గౌడ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురువును సైతం లెక్కచేయకుండా ఇంతటి ఘాతుకానికి పాల్పడిన ఆ మైనర్ బాలురను ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా త్వరితగతిన విచారించి అత్యంత కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.?అలాగే భవిష్యత్తులో విద్యార్థులలో ఇలాంటి హింసాత్మక ప్రవృత్తి తలెత్తకుండా, ఇలాంటి దారుణాలు పునరావృతం కాకుండా ఉండేందుకు ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపట్టాలని కోరారు.

## సన్న బియ్యాన్ని పారదర్శకంగా పంపిణీ చేయాలి

### జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

### బోయినపల్లి లోని చౌక ధరల దుకాణంలో ఆకస్మిక తనిఖీ



రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఆగస్టు 20 :

ప్రభుత్వం నిర్దేశించిన మేరకు రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యాన్ని పారదర్శకంగా పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. బోయినిపల్లి మండల కేంద్రంలోని చౌక ధరల దుకాణాన్ని జిల్లా కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. లబ్ధిదారులకు మూడు నెలలకు సంబంధించిన సన్న బియ్యం పంపిణీ జరుగుతున్న తీరును పరిశీలించారు.మూడు నెలలకు సంబంధించిన సన్న బియ్యం పంపిణీ, ఆన్‌లైన్‌లో లబ్ధిదారుల వివరాల నమోదు గురించి ఆరా తీశారు.. ఇప్పటివరకు ఎంతమంది లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారనే వివరాలను అడిగి తెలుసుకున్నారు తనిఖీలో తహసీల్దార్ షరీపుద్దీన్, తదితరులు ఉన్నారు.

## నూతన మండల విద్యాధికారికి ఘనంగా సన్మానం

చిలుకూరు:- ఆగస్టు 20 (మీడియా టుడే )




నూతన మండల విద్యాధికారిగా బాధ్యతలు చేపట్టిన ఎన్జీ శివకుమారి ని మండల విద్యా వనరుల కేంద్రంలో చిలుకూరు మండల ప్రైవేట్ పాఠశాలల వ్యవహార్తలు గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేడు డిజిటల్ యుగం కావున అపార్ ఐడీలు, విద్యార్థుల ప్రోగ్రెసివ్ మార్కులను వెంటనే ఆన్లైన్లో సబ్మిట్ చేసి జిల్లాలో చిలుకూరు మండలం ముందంజలో ఉండే లాగా ప్రతి పాఠశాల ఉండాలని సూచించారు. తమకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించి జిల్లాలో మండలానికి పేరు తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని ప్రైవేట్ పాఠశాలల వ్యవహార్తలు, గవిని ఆంజనేయులు,రాజశేఖర్, వీరభద్రం, తిరపయ్య, విజయ్, డానియల్ తదితరులు పాల్గొన్నారు

## మహిళల సామాజిక సాధికారత సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగాలి

### అడిషనల్ డీఆర్డీవో జంగారెడ్డి



మీడియా టుడే, ఆగస్టు20/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ రవిందర్ రెడ్డి:

మహిళల ఆర్థిక, సామాజిక సాధికారత మరియు సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా మహిళా సమాఖ్య ప్రతినిధులు ఐక్యంగా ముందుకు సాగాలని అడిషనల్ డీఆర్డీవో (గూ౨ుఎఊఅశీఋశ్రీ ఐ=ఱూ) జంగారెడ్డి పిలుపునిచ్చారు .యాదాద్రి భువనగిరి జిల్లా ?ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని మండల మహిళ సమాఖ్య కార్యాలయంలో ఘనంగా నిర్వహించిన మండల మహిళా సమాఖ్య మహాజన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామీణ మహిళల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ, మహిళా సంఘాల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. సాధించిన ప్రగతికి అభినందనలు తెలియజేశారు.?ఈ సమావేశంలో భాగంగా మండల పరిధిలోని నియోజకవర్గాల నుండి నూతన ఈసీ (ఎగ్జిక్యూటివ్ కమిటీ) సభ్యుల ఎన్నిక నిర్వహించారు. అలాగే ఖాళీగా ఉన్న మండల సమాఖ్య కోశాధికారి (ట్రెజరర్) పదవికి ఎన్నిక జరపగా, తిమ్మాపూర్ గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు కోన్న పావని మండల సమాఖ్య కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి అధికారులు, సమాఖ్య ప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్విఈపి ఏపీఎం రాజు, ఆత్మకూరు(ఎం) మండల సమాఖ్య ఏపీఎం జి. నర్సింహ్మా, మండల సమాఖ్య అధ్యక్షురాలు రచ్చ పల్లవి, కార్యదర్శి గండు మాధవి, నూతన ఈసీ సభ్యులు, వివిధ గ్రామాల మహిళా సమాఖ్యల అధ్యక్షురాళ్లు, సీసీలు ఏ. హరిబాబు, జే. కొమురయ్య, మండల సమాఖ్య కంప్యూటర్ ఆపరేటర్ నల్ల చంద్రస్వామి, అకౌంటెంట్ మానస మరియు సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు సాధనకై ఐక్యంగా కదలండి

### ఆగస్టు 29,30,31 తేదీల్లో జరుగు సిపిఎం పాదయాత్ర

### ఆగస్టు 31న చలో ఇందిరాపార్క్ మహాధర్నాను జయప్రదం చేయండి

### సిపిఎం మండల కార్యదర్శి వేముల భిక్షం



మీడియా టుడే, ఆగస్టు20/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ రవిందర్ రెడ్డి:

యాదాద్రి భువనగిరి జిల్లా పెండింగ్ ప్రాజెక్టులకు నిధుల సాధనకై డిమాండ్ చేస్తూ ఆగస్టు 29,30,31 తేదీల్లో సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించడం జరుగుతుందని 29న, భువనగిరి అంబేద్కర్ విగ్రహం నుండి పాదయాత్ర ప్రారంభమై 31న ఇందిరా పార్క్ కు చేరుకొని మహా ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని 31న జరిగే చలో హైదరాబాద్ ఇందిరా పార్క్ మహాధర్నాను వేలాదిగా రైతులు,ప్రజలుపాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం పిలుపునిచ్చారు. గురువారం రోజున ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ల గ్రామంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శిలు, ప్రజా సంఘాల మండల అధ్యక్ష కార్యదర్శుల సమావేశం జరిగింది. అనంతరం కూరెళ్ల గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ భువనగిరి జిల్లా నూతనంగా ఏర్పడి దశాబ్దం అవుతున్నప్పటికీ జిల్లాలో ఇంతవరకు ఏ ఒక్క సాగునీటి ప్రాజెక్టు పురోగతి సాధించ లేదన్నారు.జిల్లాకు వ్యవసాయమే ప్రధాన జీవనాధారంగా ఉండి లక్షలాది మంది చిన్న సన్నకారు మధ్యతరగతి రైతాంగం ఆధారపడి తమ కుటుంబాలను గడుపుతున్నారన్నారు.ఇక్కడి ప్రజలకు గత్యంతరం లేక విషాన్ని వెదజల్లుతున్న మూసీ పై ఆధారపడి అనేక రోగాలకు గురవుతున్నారని ప్రజల గోడును ప్రజల ఆరోగ్యాలను పట్టించుకునే పరిస్థితిలో లేరు అరకొరకు నిధులు అత్తెసరు పనులతో కాలయాపన చేస్తూ ప్రచార ఆర్భాటాలు చేసుకుంటున్నారన్నారు.

జిల్లాలో సాగు తాగునీటికి ఎంతో కీలకమైన బస్వాపూర్ గందమల్ల,చర్లగూడెం లాంటి బహుళార్ధక సాధక ప్రాజెక్టులు నిధుల కొరత వల్ల ఏళ్ల తరబడి పనులు పెండింగ్ లోనే ఉంటున్నాయని ఈ ప్రాజెక్టులు సత్వరమే పూర్తి చేస్తే జిల్లా ప్రజల సాగు తాగునీటి సమస్యలు పరిష్కారం అవుతాయని అదేవిధంగా బునాదిగాని కాలువ నిధుల విడుదలలో తీవ్రమైన జాప్యం వల్ల పనులు అర్ధాంతరంగా ఆగిపోయాయని పాలకులు ఇప్పటికైనా బస్వాపూర్ కాళేశ్వరం కాలువ ద్వారా గోదావరి జలాలను అందిస్తే ఈ ప్రాంతానికి మూసి విషం నుండి విముక్తి లభిస్తుందని పైల్వాన్ పురంపై నుండి వెళు_న్న కాళేశ్వరం కెనాల్ కు తూము ఏర్పాటు చేయడం ద్వారా బునాదిగాని చెరువు నిండడం ద్వారా ఆత్మకూరు(ఎం), మోత్కూరు,గుండాల,అడ్డ గూడూరు మండలాల వరకు గోదావరి జలాలు అందుతాయన్నార ు.సర్వేపల్లి, రాయిపల్లి,తిమ్మాపురం, ఆత్మకూరు, తుక్కాపురం, పల్లెర్ల, కూరెళ్ల, పుల్లాయగూడెం, రాఘవాపురం చెరువు నింపడం మండలాలకు గోదావరి జలాలు అందుతాయన్నారు. ఇప్పటికైనా పాలకులు స్పందించాలంటే సిపిఎం నిర్వహిస్తున్న ఈ పాదయాత్రలో రైతులు ప్రజలు రాజకీయాలకు అతీతంగా స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి తుమ్మలగూడెం యాదయ్య, భాషా బోయిన రాములు, హనుమంతుల రమేష్, ఉప సర్పంచు మరిపెల్లి మల్లయ్య, పొన్నం రాజమల్లు, వనం అంజయ్య, నార్కట్పల్లి మల్లయ్య, నిమ్మల సత్తయ్య, అంబోజు వెంకటయ్య, సుధాగాని నరసయ్య, కత్తుల యాదయ్య, ఐలయ్య, అంజయ్య, సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## డీ-8 కెనాల్ పరిధిలో పర్యటించిన మంత్రి జూపల్లి

### కాల్వలు, డిస్ట్రిబ్యూటరీలకు నీటి విడుదలపై ఆరా -ప్రతి నీటి బొట్టునూ ఒడిసిపట్టాలి.. నీటిని వృథా చేయొద్దు

### కాల్వలపై అధికారులు నిరంతరం పర్యవేక్షించాలి



వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి ఆగస్టు 20

కొల్లాపూర్ కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన డీ-8 కెనాల్ పరిధిలోని కాల్వలను పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు బైక్‌పై తిరుగుతూ స్వయంగా పరిశీలించారు. తూడుకుర్తి దగ్గర ప్రధాన కాల్వ నుండి సాకల్ పల్లి, ఏదుట్ల, గోపాలపేట, రేమద్దుల, సింగాయిపల్లి, తురకపల్లి, గోపులపురం కాల్వలను పరిశీలించి నీటి ప్రవాహం, కాల్వల పరిస్థితిని పర్యవేక్షించారు.కాల్వలు, డిస్ట్రిబ్యూటరీలకు విడుదల చేస్తున్న నీరు, ఆయకట్టు పరిస్థితిపై సాగునీటిపారుదల శాఖ అధికారులను మంత్రి ఆరా తీశారు. ఆయకట్టు చివరి భూముల వరకు సాగునీరు చేరుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు.ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో ప్రతి నీటి బొట్టునూ ఒడిసిపట్టుకోవాలని మంత్రి సూచించారు. నీటిని ఏమాత్రం వృథా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని స్పష్టం చేశారు. అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగిస్తూ అధిక విస్తీర్ణంలో పంటలకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.కాల్వలు, డిస్ట్రిబ్యూటరీలకు నీటి విడుదల, నీటి ప్రవాహం, ఆయకట్టు పరిస్థితిపై సాగునీటిపారుదల శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని మంత్రి ఆదేశించారు. నీరు వృథా కాకుండా పటిష్ఠ చర్యలు తీసుకోవడంతో పాటు, ఆయకట్టు చివరి భూములకు సైతం సక్రమంగా నీరు అందేలా చూడాలని సూచించారు.మంత్రి వెంట వనపర్తి జిల్లా గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ , కోడేరు మాజీ ఎంపీపీ రామ్మోహన్ రావు, సాగునీటిపారుదల శాఖ అధికారులు, తదితరులు ఉన్నారు.

## బస్తీ-బాట కార్యక్రమం లో పాల్గొన్న ప్రముఖ నాయకులు



శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ ఆగస్టు 20:

శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని ప్రతి డివిజన్ లోని ప్రజల సమస్యలను మా భారతీయ జనతా పార్టీ నాయకుల కార్యకర్తల దృష్టికి తీసుకువస్తే ప్రజల తరపున ప్రజా గొంతుకై ప్రభుత్వాన్ని , ప్రభుత్వ అధికారులను నిలదీస్తూ ,మీ సమస్యల పరిష్కారం కోసం మేము చేసే పోరాటానికి సిద్ధం అనే నినాదంతో బస్తీ బాట కార్యక్రమానికి పిలుపునిస్తూ అంజయ్య నగర్ డివిజన్ లోని ప్రజల విజ్ఞప్తి మేరకు అంజయ్య నగర్ , బంజారా బస్తీ లలో సమస్యలపై పర్యటించిన బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్, ముఖ్యఅతిథిగా పాల్గొన్న చేవెళ్ల మాజీ శాసన సభ్యులు రత్నం, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనుమతులు లేకుండా 7,8 అంతస్తుల భవన నిర్మాణాలు, రోజు పొంగుతున్న డ్రైనేజీ, పాడైపోయిన రోడ్ లు ఇలా పలు సమస్యల తో అంజయ్య నగర్ , బంజారా బస్తీ వాసులు సావాసం చేస్తున్నారన్నారు.మా దృష్టికి వచ్చిన సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.అలాగే రేషన్ షాపులను కూడా పరిశీలించడం జరిగిందని రేషన్ బియ్యం 6 కిలోలు ఇస్తుంటే మొత్తం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినట్లు బాకాలు కొట్టుకుంటున్నారని, అందులో కేంద్రమే 5 కిలోలు ఉచితంగా ఇస్తుంది అని, ఇక్కడి రాష్ట్ర ప్రభుత్వం 1 కిలో ఇస్తుందని ప్రజలు క్షుణ్ణంగా వివరించడం జరిగిందన్నారు.అలాగే 5 కిలోలు ఇచ్చే కేంద్ర ప్రభుత్వానిది కాని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ది గానీ ఒక్క ఫోటో కూడా లేకపోవడం బాధాకరమన్నారు.రేషన్ కార్డుల పై ముఖ్యమంత్రి , మంత్రుల ఫోటోలు వేసుకుని మోడీ ఫోటో వేయకపోవడం సరైన పద్ధతి కాదన్నారు.అందుకోసమే అంజయ్య నగర్, సిద్ధిక్ నగర్ రేషన్ షాప్ ల వద్ద ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫొటోతో పాటు కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వాల వాటాలు తెలియచేస్తూ ఫ్లెక్సీ ఏర్పాటు చేసి నిరసన వ్యక్తం చేశారు ప్రతి డివిజన్ బస్తీ,కాలనీ లలోని రేషన్ షాప్ ల వద్ద మోడీ ఫోటో లతో పాటు కేంద్ర వాటా గురించి తెలియచేస్తూ బోర్డులు ఏర్పాటు చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రవి నాయక్,జిల్లా అధికార ప్రతినిధి ఆంజనేయులు సాగర్, సంతోష్ కుమార్, మన్యం కొండ సాగర్, సరోజ రెడ్డి,ఆమని, సాగర్, వెంకటేష్, కిషన్, క్రాంతి,ధనరాజ్, మోహిత్ , శంకర్, సంజీవ్, చందు, మరియు ఇతర స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కిషన్ గోలి



**శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ ఆగస్టు 20:**
నల్లగండ్ల డివిజన్ నూతన అధ్యక్షులుగా నియమితులైన కిషన్ గోలి , గౌలిదొడ్డి లోని కార్పొరేటర్ కార్యాలయంలో గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నల్లగండ్ల డివిజన్ నూతన అధ్యక్షులుగా నియమితులైన కిషన్ గోలి కి గంగాధర్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసి, శాలువాతో సత్కరించారు.అనంతరం గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని సూచించారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేయాలని అన్నారు. నల్లగండ్ల డివిజన్ లో పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేస్తూ, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారంలో ముందుండాలని ఆకాంక్షించారు.అదేవిధంగా నూతన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తూ,పార్టీ సిద్ధాంతాలు,ఆశయాలకు అనుగుణంగా పనిచేసి ప్రజల విశ్వాసాన్ని చేరుకొని , పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు హీరన్, సాయిరామ్, అంబన్, దేవేందర్, అరుణ్, మధు, శంకర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వాసనలో మానవత్వం మంజుల పతిపాటి జీవన ప్రస్థానం





**మీడియా టుడే, ఆగస్టు20/ఆలేరు ఆర్సీ ప్రతినిధి నోముల రవిందర్ రెడ్డి:** మట్టి వాసనలో మానవత్వం మంజుల పతిపాటి జీవన ప్రస్థానంబాల్యం:1974 ఆగస్టు 8న జన్మించిన మంజుల పతిపాటి బాల్యం పల్లె వాతావరణంలో ప్రకృతి ఒడిలో సాగింది. పచ్చని పొలాలు, మట్టి పరిమళం, రైతుల జీవన పోరాటం, గ్రామీణ ప్రజల ఆత్మీయత ఆమె బాల్యాన్ని తీర్చిదిద్దాయి. చిన్ననాటి నుంచే మానవత్వం, బాధ్యత, ప్రకృతి ప్రేమ వంటి విలువలు ఆమెలో బలంగా నాటుకున్నాయి. పల్లె జీవితం ఆమెకు కేవలం జ్ఞాపకం కాదు జీవితాన్ని అర్థం చేసుకునే తొలి పాఠశాల.

**చదువు:**
మంజుల పతిపాటి ఇంటర్మీడియట్ వరకు విద్యాభ్యాసం పూర్తి చేశారు. చదువుపై ఉన్న ఆసక్తితో పాటు స్వయంకృషితో తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో మరియు తెలుగు మీడియంలో లోయర్, హయ్యర్ టైపింగ్ పరీక్షల్లో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించారు. అక్షరాలపై ఉన్న ఆసక్తి, క్రమశిక్షణ, పట్టుదల ఆమె వ్యక్తిత్వానికి బలమైన పునాదులుగా నిలిచాయి.పుస్తకాల నుంచి పొందిన విద్యతో పాటు, జీవితంలో ఎదురైన అనుభవాలను కూడా ఆమె ఒక పాఠంగా స్వీకరించారు. మనుషుల జీవితం, రైతుల కష్టం, ప్రకృతి, సమాజంలోని సమస్యలు ఆమెకు నిరంతర పాఠశాలగా మారాయి.

**పెళ్లి:**
వివాహం అనంతరం కుటుంబ బాధ్యతలు పెరిగినా, మంజుల తన వ్యక్తిత్వాన్ని, తన ఆలోచనలను పక్కన పెట్టలేదు. కుటుంబాన్ని ప్రేమిస్తూ బాధ్యతలను నిర్వర్తించడంతో పాటు, సమాజం పట్ల తనకున్న బాధ్యతను కూడా కొనసాగించారు.
కుటుంబం ఒక వైపు... సమాజం మరో వైపు... రెండింటినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగిన ఆమె ప్రయాణం మహిళా ఆత్మవిశ్వాసానికి ప్రతీకగా నిలిచింది.

**రాజకీయం:**
ప్రజలతో మమేకమైన మంజుల ప్రయాణం రాజకీయ రంగంలోకి కూడా దారితీసింది. తొలిసారిగా రాజకీయ రంగ ప్రవేశం చేస్తూ అప్పటి తెరాస పార్టీ ఎంపీటీసీ అభ్యర్థిగా మన్నేవారి తుర్కపల్లి మండల కేంద్రం నుంచి 2019 సంవత్సరంలో పోటీ చేసి కేవలం రెండు ఓట్లు తేడాతో ఓడిపోయినా కృంగి పోగుండా ప్రజా సేవలో ఉంటూ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా ఐదు సంవత్సరాలు పదవి కాలంలో ఉంటూ రైతులకు అండగా ఉంటూ ప్రజా సేవ చేసారు.రాజకీయాలను ఆమె కేవలం పదవి లేదా అధికారంగా కాకుండా ప్రజాసేవకు ఒక వేదికగా భావించారు. రైతుల సమస్యలు, గ్రామీణ ప్రాంతాల అవసరాలు, మహిళల సమస్యలు వంటి అంశాలపై స్పందిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండేందుకు ప్రయత్నించారు. రాజకీయ జీవితంలో గెలుపు, ఓటములను సహజంగా స్వీకరిస్తూ ప్రజలతో ఉన్న అనుబంధానికే ప్రాధాన్యత ఇచ్చారు. పదవి ఒక హోదా మాత్రమే ప్రజల నమ్మకాన్ని సంపాదించడం మాత్రం అసలైన గౌరవం అనే భావనతో ఆమె తన ప్రజా జీవితాన్ని కొనసాగించారు.

**సాహిత్యం:**
మంజుల పతిపాటి జీవితంలో సాహిత్యానికి ప్రత్యేక స్థానం ఉంది. ఆమెకు కవిత్వం కేవలం పదాల సమాహారం కాదు. మనసులోని స్పందనకు అక్షరరూపం. రైతు కష్టం కనిపిస్తే కలం స్పందిస్తుంది. ప్రకృతి అందం కనిపిస్తే పదాలు పూస్తాయి. మహిళల బాధ కనిపిస్తే అక్షరాల్లో ఆవేదన పలుకుతుంది. సమాజంలోని సమస్యలు ఆమె మనసును తాకితే అవి సాహిత్య రూపంలో వెలువడతాయి.రైతు జీవితం, ప్రకృతి పరిరక్షణ, మహిళా సాధికారత, సామాజిక స్పృహ, మానవ సంబంధాలు వంటి అనేక అంశాలు ఆమె సాహిత్య స్పందనలో ప్రతిబింబిస్తాయి.ఆమె కలం కేవలం కవితలు రాయదు మనిషి మనసును తాకే అనుభూతులను పలికిస్తుంది.ముగింపు:పల్లె మట్టిలో పుట్టి...ప్రకృతి ఒడిలో పెరిగి...ఇంటర్మీడియట్ వరకు చదివి...తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో లోయర్, హయ్యర్ టైపింగ్‌లో ప్రథమ శ్రేణి సాధించి...కుటుంబ బాధ్యతలను నిర్వర్తిస్తూ... ప్రజల మధ్య నడుస్తూ... రైతు కష్టాన్ని అర్థం చేసుకుంటూ... ప్రకృతిని ప్రేమిస్తూ... సాహిత్యాన్ని తన భావాలకు వేదికగా చేసుకుంటూ... మంజుల పతిపాటి తనకంటూ ఒక ప్రత్యేకమైన జీవన ప్రస్థానాన్ని నిర్మించుకున్నారు. జీవితంలో విద్య ఒక దశలో ఆగిపోయినా, నేర్చుకోవాలనే తపన మాత్రం ఆగలేదు. పదవులు మారినా సేవాభావం మారలేదు. కాలం మారినా మానవత్వం మారలేదు. అనుభవాలు పెరిగే కొద్దీ అక్షరాలకు మరింత లోతు వచ్చింది. మనిషి ఎంతకాలం జీవించాడన్నది కాదుఎంతమంది జీవితాలను తాకాడన్నదే అసలైన జీవితం.మట్టి వాసనలో పుట్టిన ఆ మనసు ప్రజల కోసం స్పందించిన ఆ హృదయంప్రకృతిని ప్రేమించిన ఆ చూపుఅక్షరాల్లో భావాలను పలికించిన ఆ కలం మంజుల పతిపాటి జీవన ప్రస్థానాన్ని ఒక వ్యక్తి కథగా మాత్రమే కాకుండా, సాధారణ జీవితం నుంచి అసాధారణమైన వ్యక్తిత్వంగా ఎదిగిన ఒక మహిళా స్ఫూర్తిగాథగా నిలబెడుతున్నాయి.

# అక్రమ పశువుల రవాణా కేసులో రూ.18 లక్షల వసూళ్ళు

## అందులో 5 లక్షల రికవరీ ఆరోపణలు.. మిగిలిన రూ.13 లక్షలు ఎక్కడ



**కోదాడ, ఆగస్టు 20 (మీడియా టుడే)–:**
సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గ పరిధిలో అక్రమ పశువుల రవాణా కేసు వ్యవహారం మరోసారి చర్చనీయాంశంగా మారింది. నిందితుడి నుంచి మధ్యవర్తి పేరుతో రూ.18 లక్షలు వసూలు చేశారనే ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. అయితే అధికారికంగా కేవలం రూ.5 లక్షలు మాత్రమే రికవరీ చేసినట్లు బాధితులు చెబుతున్నారు. మిగిలిన రూ.13 లక్షలు ఎక్కడికి వెళ్లాయన్న ప్రశ్నలు ఇప్పుడు తెరపైకి వస్తున్నాయి.అక్రమ పశువుల రవాణా కేసులో నిందితుడి నుంచి మధ్యవర్తిగా వ్యవహరించిన లక్ష్మీపురం కాలనీకి చెందిన మేకపోతుల సత్యనారాయణ రూ.18 లక్షలు వసూలు చేసినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు.పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడి కేసు లేకుండా చేస్తానని, జైలుకు వెళ్లకుండా చూస్తానని హామీ ఇచ్చి డబ్బులు తీసుకున్నట్లు బాధితులు పేర్కొంటున్నారు.అయితే మేళ్లచెరువు పోలీస్ స్టేషన్‌లో రూ.1.50 లక్షలు, అనంతగిరి పోలీస్ స్టేషన్‌లో రూ.1.50 లక్షలు, చిలుకూరు పోలీస్ స్టేషన్‌లో రూ.2 లక్షలు.. మొత్తం రూ.5 లక్షలు మాత్రమే అధికారికంగా రికవరీ చేసినట్లు బాధితులు చెబుతున్నారు.

**మిగిలిన రూ.13 లక్షలు ఎక్కడ?**

**ఎవరి వద్దకు వెళ్లాయి?**

**ఈ డబ్బుల వ్యవహారంలో మరెవరైనా సంబంధిత అధికారులు ఉన్నారా?**

అన్న ప్రశ్నలు ఇప్పుడు బాధితుల నుంచి వినిపిస్తున్నాయి. బాధితుల ఆరోపణల ప్రకారం, సత్యనారాయణ తరచూ వాట్సాప్ కాల్స్, ఫోన్ కాల్స్ చేస్తూ తమను బెదిరిస్తున్నారని తెలిపారు. తనకు ఉన్నతాధికారులతో, రాజకీయంగా పరిచయాలు ఉన్నాయని చెబుతూ బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు.దీంతో తల్లి, కొడుకు ఇద్దరూ కలిసి మేకపోతుల సత్యనారాయణతో పాటు ఆయనకు సహకరించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు పోలీస్ స్టేషన్‌కు వెళ్లగా కోదాడ టౌన్ సిఐ శంకర్ నాయక్ నా దగ్గరికి ఎందుకు వచ్చారు మీరు? మీ కేసు నేను తీసుకోను మీ దిక్కున చోట చెప్పుకోండి ఇంకోసారి టౌన్ స్టేషన్లో కనబడితే లోపల పడేస్తా అని సమాధానం ఇవ్వడంతో..రూ.18 లక్షల వసూళ్ల ఆరోపణల్లో అధికారికంగా రూ.5 లక్షలు మాత్రమే రికవరీ అయినట్లు చెబుతున్న నేపథ్యంలో.. మిగిలిన రూ.13 లక్షల వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని బాధితులు కోరుతున్నారు..

# రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా

**బాలాపూర్(మీడియాటుడే రిపోర్టర్ ) ఆగస్టు 19 న్యూస్**
భారత మాజీ ప్రధాని, దివంగత రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకుని ప్రశాంతి హిల్స్ 58వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో బాలాపూర్ చౌరస్తాలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ౡూజజ దేపా భాస్కర్ రెడ్డి, ౡూజజ తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి పాల్గొని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ అభివృద్ధి, ఆధునిక సాంకేతికత, యువతకు అవకాశాల కల్పనలో రాజీవ్ గాంధీ చేసిన సేవలను స్మరించుకున్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రజా సేవలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీధర్, తెలంగాణ రాష్ట్ర యూత్ సెక్రటరీ చరణ్ సామిడి, ఎస్సీ సెల్ వీవీజ అధ్యక్షులు మాదరి శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యులు జెటావత్ రవినాయక్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ధరావత్ స్వామినాయక్, నక్క బాలకృష్ణ, మహిళా వీవీజ అధ్యక్షురాలు కాట్నే పద్మ, రాష్ట్ర మహిళా సెక్రటరీ ఎర్రవల్లి అరుణ, మండల వైస్ ప్రెసిడెంట్ వరికుప్పల శివ, చీూఖ× అధ్యక్షులు దీక్షిత్, గట్టు వీరన్న, సార్ల రవి, పన్నాల సురేష్, పప్పు శామ్, కమోజీ తిరుపతయ్య, గణేష్, జానయ్య, కేతావత్ చిన్న, గడివేముల కృష్ణ, గుడేటి నర్సింహా, లక్ష్మాచారి, మిర్యాల ప్రసాద్, మాజీ కార్పొరేటర్ రాంచందర్, మైత్రి ఆనంద్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.



# రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఘన నివాళులు

## దేశానికి దిశానిర్దేశం చూపిన మార్గదర్శకుడు రాజీవ్ గాంధీ: చల్లా నరసింహారెడ్డి




బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్ ) ఆగస్టు 19 న్యూస్, మహేశ్వరం నియోజకవర్గంలో భారత మాజీ ప్రధానమంత్రి, దివంగత స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ గారి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా ఎఖీ×ణజ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి, మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి తదితరులు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.
ఈ సందర్భంగా చల్లా నరసింహారెడ్డి మాట్లాడుతూ.. దేశ అభివృద్ధికి రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ముఖ్యంగా 18 సంవత్సరాలు నిండిన యువతకు ఓటు హక్కు కల్పించిన ఘనత రాజీవ్ గాంధీకి దక్కుతుందని పేర్కొన్నారు. యువతకు రాజకీయ ప్రక్రియలో భాగస్వామ్యం కల్పించడంలో ఆయన తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సిద్దాల దశరథ్, మీర్‌పేట్ డివిజన్ అధ్యక్షులు చల్లా బాల్‌రెడ్డి, జిల్లాలగూడ డివిజన్ అధ్యక్షులు సిద్దాల శ్రీశైలం, ప్రశాంతి హిల్స్ డివిజన్ నాయకులు సురేందర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ రామచందర్, ఎస్ఎల్‌సీ డిపార్ట్మెంట్ ఓం ప్రకాష్, కార్తీక్, సీనియర్ నాయకులు కీసర యాదిరెడ్డి, రంగారెడ్డి జిల్లా సెక్రటరీ శేఖర్‌రెడ్డి, చీూఖ× నాయకులు దీక్షిత్, మహిళా నాయకులు గంగమ్మ, లలిత తదితరులు పాల్గొన్నారు.అలాగే పరుశురాం, సైదులు, రాజేందర్, పోరెడ్డి సురేందర్‌రెడ్డి, జంగారెడ్డి, జగతి రెడ్డి, మాజీ వార్డు మెంబర్ గోపాల్ నాయక్, బిచ్చయ్య నాయక్, పాల శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్, ప్రభులింగం, కోటేశ్వరరావు, మనోహర్, తెలంగాణ పర్యావరణ ఉపాధ్యక్షులు ఆయిల్‌రెడ్డి, సోషల్ మీడియా నాయకులు సిద్ధేశ్వరాచారి, మహేష్, సందీప్, జానయ్య తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కాంగ్రెస్ కార్యకర్తలకు, కాంగ్రెస్ కుటుంబ సభ్యులకు నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# నాగార్జున సాగర్ ఎడమ కాల్వ ద్వారా నీటిని విడుదల చేసి పంటలు కాపాడాలి

## ములకలపల్లి రాములు డిమాండ్

**కోదాడ, ఆగస్టు 20 (మీడియా టుడే)–:**
నాగార్జునసాగర్ ఎడమ కాల్వ ద్వారా వెంటనే నీటిని విడుదల చేసి చెరువులు కుంటలు నింపి పంట పొలాలను కాపాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గురువారం స్థానిక సుందరయ్య భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాగర్ లో నీటిమట్టం రోజురోజుకు పెరుగుతున్నందున పెరిగిన నీటిని దృష్టిలో ఉంచుకొని ప్రస్తుతం 530 అడుగుల నీరు ఉన్నందున ప్రభుత్వం వెంటనే నీటిని విడుదకు చర్యలు తీసుకోవాలని చేసి పంటలను కాపాడటంతో పాటు లిఫ్ట్ ద్వారా చెరువులు కుంటలు నింపి ప్రజల యొక్క దాహార్తిని తీర్చాలని రాములు డిమాండ్ చేశారు జిల్లా వ్యాప్తంగా హుజూర్నగర్ కోదాడ ప్రాంతాల్లో వేలాది ఎకరాలు వరి సాగులో ఉందని వేసిన నాట్లు ఎండిపోతున్నాయని రైతాంగం అంత ఆందోళన చెందుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు యుద్ధ ప్రాతిపదికన నీటిని విడుదల చేసి చివరి ఆయకట్టువరకు మీరు అందించాలని ఆయన డిమాండ్ చేశారు అట్లాగే జిల్లాలో తీవ్రమైన వర్షాభావ పరిస్థితి ఏర్పడ్డాయని నాగార్జునసాగర్ ఆయకట్టు ఏతర ప్రాంతాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు నాగార్జునసాగర్ ఎడమకాల ద్వారా చెరువుల కుంటలు నింపటం ద్వారా భూగర్భ జలాలు పెరిగి గ్రామాల్లో మంచి నీటి సమస్య పరిష్కారం అవుతుందని ఆయన అన్నారు ఈ యొక్క విలేకరుల సమావేశంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు సిఐటియు జిల్లా అధ్యక్షులు కోటగిరి వెంకట్ నారాయణ సిపిఎం పట్టణ కార్యదర్శి ఎం ముత్యాలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు షేక్ సైదా తదితరులు పాల్గొన్నారు.




# మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహనలో రాష్ట్ర స్థాయిలో జిల్లాకు రెండవ స్థానం

**జిల్లా పోలీసుల కృషికి రాష్ట్ర ఈగల్ టీం ప్రశంసలు..**

**రాజన్న సిరిసిల్లను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యం.లి**

**మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించిన జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని అభినందించిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే**

**రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్ మీడియా టుడే , ఆగస్టు 20**
అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రవ్యాప్తంగా జూన్ 22 నుండి 26 వరకు నిర్వహించిన మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన వారోత్సవాల్లో భాగంగా జిల్లాలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాల పై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు,ముఖ్యంగా యువత మాదకద్రవ్యాలకు ఆకర్షితులు కాకుండా ఉండేలా పాఠశాలలు, కళాశాలలు, యువత, ప్రజలను భాగస్వామ్యం చేస్తూ విస్తృత ప్రచారం నిర్వహించారు. మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించి, ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించినందుకు రాష్ట్ర జూూ+ూజు , ఈగల్ ఫోర్స్ జిల్లాను రాష్ట్ర స్థాయిలో రెండవ స్థానానికి ఎంపిక చేసింది.ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే మాట్లాడుతూ... జిల్లాను గంజాయి, డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ యంత్రాంగం సమన్వయంతో ముందుకు సాగుతుందని, మాదకద్రవ్యాల నిర్మూలన ఒక్క పోలీస్ శాఖతోనే సాధ్యం కాదని, ప్రజలు, తల్లిదండ్రులు, విద్యార్థులు,యువత ప్రతి ఒక్కరూ భాగస్వాములై సహకరించాలని కోరారు ముఖ్యంగా యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా సహకరించాలని జిల్లా ఎస్పీ ఈసందర్భంగా పిలుపునిచ్చారు.



# జీవో 97 ను రద్దు చేయాలి

## పిడిఎస్ ఎఫ్,డి ఎస్ ఎఫ్ ఐ



**నిజామాబాద్ ( మీడియా టుడే ) ఆగస్ట్ 20.**

పేరుతో పాలిటెక్నిక్ డిప్లొమా విద్యార్థులను స్కిల్ పాలసీలోకి తీసుకురావడంతో పాటు ఐటీఐతో సమానంగా పరిగణించేలా జీవో 97ను తీసుకురావడం సరికాదన్నారు.ఇది పాలిటెక్నిక్, డిప్లొమా విద్యార్థులను విద్యా,ఉద్యోగ అవకాశాల్లో వెనక్కి నెట్టే చర్యగా అభివర్ణించారు. మూడేళ్ల డిప్లొమా సాంకేతిక విద్యా కోర్సును లేబర్ యాక్టివిటీ స్థాయికి పరిమితం చేయడం తగదని అన్నారు.పాలిసెట్ ద్వారా నిర్వహించే డిప్లొమా కోర్సును స్కిల్ పాలసీలో విలీనం చేయకుండా, డిప్లొమా విద్యకు ప్రత్యేక గుర్తింపు కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఐటీఐతో డిప్లొమా విద్యను సమానం చేయకుండా సాంకేతిక విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని కోరారు. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటం ఆడొద్దని,ఎస్ బిటిఈటి ను బలోపేతం చేసి జీవో 97ను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లను పరిష్కరించకపోతే విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా మరింత పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో పీడీఎస్ఎఫ్ జిల్లా నాయకుడు సాయికుమార్, డివిజన్ నాయకుడు ఉదయ్, డీఎస్ఎఫ్ఐ నాయకులు జాదవ్ ప్రణయ్,సామాజిక సేవా కార్యకర్త తోట శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా కోరే మల్లేష్

## నియామకానికి అనుమతి ఇచ్చిన డిసిసి అధ్యక్షుడు బీర్ల ఐలయ్య ఆశీస్సులు అందుకున్న మల్లేష్



**మీడియా టుడే, ఆగస్టు20/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ రవిందర్ రెడ్డి:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం బుధవారం రోజున ఆత్మకూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కోరే మల్లేష్ నైన నన్ను నియమించిన డిసిసి అధ్యక్షులు, ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బీర్ల ఐలయ్యని గురువారం రోజు మినిస్టర్ క్వార్టర్స్‌లో మర్యాద పూర్వకంగా కలిసి వారి ఆశీస్సులు తీసుకోవడం జరిగిందని కోరే మల్లేష్ పత్రికల వారికి తెలిపారు.

# ప్యాక్స్ వైస్ చైర్మన్ యాస తిరుపతి కి ఘన సన్మానం



**ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే , ఆగస్టు 20**

మండల కేంద్రంలోని మండల మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నాయకులు నూతనంగా ప్యాక్స్ వైస్ చైర్మన్ గా ఎన్నికైన యాస తిరుపతి ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తిరుపతి కి మండల సంఘం నాయకులు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వైస్ చైర్మన్ యాస తిరుపతి మాట్లాడుతూ ప్యాక్స్ ఆధ్వర్యంలో రైతుల సమస్యలు తీర్చేందుకు కృషి చేస్తూ అందరికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా తెలియజేసారు.ఈ కార్యక్రమం లో మున్నూరు కాపు జిల్లా ఉపాధ్యక్షులు ఉడుతల వెంకన్న, మండల అధ్యక్షులు అవారు బాలయ్య, మున్నూరు కాపు సర్పంచ్ లు కముటం రాములు, నాయిని నవీన్ కుమార్,మండల ప్రధాన కార్యదర్శి సింగరి శ్రీను మండల కార్యవర్గం సభ్యులు, వివిధ గ్రామాల సంఘం నాయకులు ప్రెస్ క్లబ్ యూనియన్ రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం పరశురామ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు

# దాది ప్రకాశ మణి జీ 19వ శృతి దివసం సందర్భంగా రక్తదాన శిబిరం



లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణఖేడ్ మరియు బ్రహ్మకుమారి సామాజిక సేవ విభాగం ఆధ్వర్యంలో దాది ప్రకాశ మణి జీ 19వ శృతి దివసం సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో 22 మంది రక్త దాతలు రక్తాన్ని ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ సీఐ శ్రీనివాస్ రెడ్డి మరియు లక్ష్మీ అక్క గారు లయన్స్ క్లబ్ రీజన్ చైర్మన్ రాజ్ కుమార్ గారు జోన్ చైర్మన్ వెంకటరావుగారు ఆర్ సి ఓ చంద్రశేఖర్ గారు నారాయణఖేడ్ లైన్స్ క్లబ్ అధ్యక్షులు సాయి సంగమేశ్వర్ ప్రధాన కార్యదర్శి మల్లేశం ట్రెజరర్ పాండురంగారెడ్డి లైన్స్ సభ్యులు ప్రసన్నకుమార్ ముద్దస్సిర్ రాజేష్ రెడ్డి అబ్రార్ హైమద్

# ఘనంగా రాజీవ్ గాంధీ 82వ జయంతి వేడుకలు

## కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు తాళ్ల పెల్లి భాస్కర్ రావు

**భూపాలపల్లి/గణపురం మీడియా టుడే ఆగస్టు 20**



గణపురం మండల కేంద్రంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 82 వ జయంతి వేడుకలను గణపురం మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గణపురం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాళ్లపల్లి భాస్కర్ రావు సారధ్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా భాస్కర్ రావు మాట్లాడుతూ,సద్భావన ,శాంతి,సమైక్యతే రాజీవ్ గాంధీ ఆశయాలని, ఆయన జయంతిని సద్భావన దివస్‌గా నిర్వహిస్తున్నామని తెలిపారు. దేశంలో కంప్యూటర్, టెలికాం, ఐటీ రంగాల అభివృద్ధికి రాజీవ్ గాంధీ పునాది వేశారని, నవోదయ విద్యాలయాల ఏర్పాటు, ఓటు హక్కు వయసును 21 నుంచి 18 ఏళ్లకు తగ్గించడం వంటి కీలక నిర్ణయాలు తీసుకున్నారని గుర్తుచేశారు.అనంతరం ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారుఈ కార్యక్రమంలో ఎండి చోట మియా, కట్కూరి శ్రీనివాస్, విడిదినేని అశోక్, ముత్యాల రాజయ్య, ఓరుగంటి కృష్ణ, పెండ్యాల వెంకటేష్, దూలం కుమార్, రామగిరి సంపత్, గుర్రం తిరుపతి, పోతర్ల అశోక్,పసునూటి శంకర్, సాంబమూర్తి,నేరెళ్ల రాజు, రాయల కొమురయ్య, ఎండి పాషా, ఎండి సైదుల్,ఎస్కె జానీ, సమీర్ తదితరులు పాల్గొన్నారు

# జన్వాడ ప్రభుత్వ పాఠశాలకు మహర్దశ

## రూ.5 కోట్లతో నూతన భవనం ప్రారంభం



**బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్ ) ఆగష్టు 19 న్యూస్**

సరిపడా తరగతి గదులు, వాష్‌రూమ్స్ లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న జన్వాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఎట్టకేలకు మహర్దశ వచ్చింది. జన్వాడ గ్రామంలో నిర్మించిన నూతన పాఠశాల భవనాన్ని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించారు.మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ ప్రత్యేక చొరవతో జూ= నిధుల ద్వారా సుమారు రూ.5 కోట్ల వ్యయంతో ఈ నూతన భవనాన్ని నిర్మించారు. సుమారు 16,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో 20 తరగతి గదులు, 6 వాష్‌రూమ్స్, సుమారు 650 మంది విద్యార్థులకు సరిపడే సామర్థ్యంతో ఆధునిక సౌకర్యాలను ఏర్పాటు చేశారు.ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేలా భవనాన్ని నిర్మించడంతో ఇకపై విద్యార్థులకు సౌకర్యవంతమైన విద్యా వాతావరణం అందుబాటులోకి రానుంది. గతంలో గదులు, వాష్‌రూమ్స్ కొరతతో ఎదురైన ఇబ్బందులకు నూతన భవనంతో పరిష్కారం లభించనుంది.ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను అభివృద్ధి చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. నూతన భవనం ద్వారా జన్వాడ విద్యార్థులకు మరింత మెరుగైన విద్యా వాతావరణం అందుబాటులోకి వచ్చిందని తెలిపారు.పాఠశాల భవన నిర్మాణానికి ప్రత్యేక చొరవ చూపిన కేటీఆర్‌కు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుకు ఈ నూతన భవనం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

# దేశ సమగ్రతకు, సాంకేతిక విప్లవానికి రాజీవ్ గాంధీ వేసిన బాటలు అనుసరణీయం

## -- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి

**బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్ ) ఆగష్టు 19 న్యూస్**

భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను మహేశ్వరం నియోజకవర్గం, జీహెచ్ఎంసీ పరిధిలోని బడంగ్‌పేట్ డివిజన్‌లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పాల్గొని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. భారతదేశంలో ఐటీ రంగానికి పునాదులు వేసి, సాంకేతిక విప్లవానికి నాంది పలికిన దూరదృష్టి కలిగిన నాయకుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. 18 సంవత్సరాలకే యువతకు ఓటు హక్కు కల్పించి, వారిని రాజకీయ, ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములను చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని పేర్కొన్నారు.పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసి అధికార వికేంద్రీకరణకు కృషి చేయడంతో పాటు గ్రామాలు, స్థానిక సంస్థలకు మరింత స్వయంప్రతిపత్తి కల్పించేందుకు రాజీవ్ గాంధీ కీలక చర్యలు చేపట్టారని తెలిపారు. దేశ సమగ్రత, అభివృద్ధి, సాంకేతిక పురోగతి కోసం ఆయన చూపిన మార్గం నేటి తరానికి స్ఫూర్తి దాయకమని అన్నారు.రాజీవ్ గాంధీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని, ఆయన చూపిన మార్గంలో నడుస్తూ ప్రజాసేవకు అంకితం కావాలని చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, రాజీవ్ గాంధీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# శంషాబాద్,చెన్నై బుల్లెట్ రైలు పాత మార్గాన్నే కొనసాగించాలి

## రైలు మార్గం సాధనకు ఉద్యమిస్తాం



కోదాడ, ఆగస్టు 20 (మీడియా టుడే)-:

బీజేపీ నాయకులుశంషాబాద్ నుండి చెన్నై వరకు ప్రతిపాదించిన బుల్లెట్ రైలు మార్గాన్ని పాత ప్రతిపాదన ప్రకారమే కొనసాగించాలని, దారి మళ్లింపు ప్రయత్నాలను ఉపేక్షించేది లేదని బీజేపీ కిసాన్ మోర్చా మాజీ రాష్ట్ర కార్యదర్శి కనగాల నారాయణ స్పష్టం చేశారు. గురువారం కోదాడ పట్టణంలో ఆ పార్టీ నాయకులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వంలోని కొందరు నాయకులు కుంటిసాకులు చూపుతూ రూట్ మార్చడానికి చూస్తున్నారని ఆయన ఆరోపించారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఈ విషయమై ఉద్యమాలు చేపడతామని, కోదాడ ప్రాంత ప్రజల ప్రయోజనాల కోసం పాత మార్గాన్నే ఖరారు చేసేలా కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతామన్నారు. బీజేపీ పిలుపునిచ్చే ఉద్యమ కార్యక్రమాలకు మేధావులు, విద్యావేత్తలు, వర్తకులు, మహిళలు, యువత మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి యరగాని కళావతి రాధాకృష్ణ , జిల్లా కార్యవర్గ సభ్యులు జల్లా జనార్ధన్ , భూమా శ్రీనివాస్, అనంతగిరి మండల అధ్యక్షులు చింతకుంట్ల సతీష్, చిలుకూరు మండల అధ్యక్షులు పారెల్లి మహేష్, నడిగూడెం అధ్యక్షులు బండారు వీరబాబు, మునగాల మాజీ మండల అధ్యక్షులు భద్రంరాజు కృష్ణ ప్రసాద్ , కోదాడ రూరల్ మాజీ మండల అధ్యక్షులు దేవరశెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలి

## సీపీఎం పాదయాత్రను జయప్రదం చేయాలి - జిల్లా కార్యదర్శి ఎం.డి. జహంగీర్

**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,ఆగస్టు 20:రామన్నపేట,ప్రతినిధి**

రామన్నపేట: యాదాద్రి భువనగిరి జిల్లాలో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న సాగునీటి, తాగునీటి ప్రాజెక్టులకు తక్షణమే నిధులు కేటాయించి పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ఆధ్వర్యంలో ఈ నెల 29, 30, 31 తేదీల్లో భువనగిరి నుంచి హైదరాబాద్ ఇందిరాపార్క్ వరకు నిర్వహించే పాదయాత్రను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎం.డి.జహంగీర్ పిలుపునిచ్చారు.పాదయాత్రకు సంబంధించిన కరపత్రాలను రామన్నపేటలో సీపీఎం నాయకులతో కలిసి ఆవిష్కరించి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎం.డి. జహంగీర్ మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా ఏర్పడి దశాబ్దం పూర్తవుతున్నప్పటికీ జిల్లాలో ఒక్క సాగునీటి ప్రాజెక్టు కూడా ఆశించిన స్థాయిలో పురోగతి సాధించకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు.జిల్లాకు వ్యవసాయమే ప్రధాన జీవనాధారమని, లక్షలాది మంది చిన్న, సన్నకారు,మధ్యతరగతి రైతులు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు.సాగునీటి వనరులు అందుబాటులో లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మరో గత్యంతరం లేక మూసీ నది కలుషిత నీటిని పంటలకు వినియోగిస్తూ భూములు, పంటలు కలుషితం కావడంతో పాటు ప్రజలు అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన పాలకులు ప్రజల గోడు పట్టించుకోకుండా తమ చేతగానితనాన్ని ప్రదర్శిస్తున్నారని విమర్శించారు.జిల్లాకు సాగునీరు, తాగునీటి అవసరాలను తీర్చడంలో కీలకమైన బస్వాపూర్, గంధమల్ల, చర్లగూడెం తదితర ప్రాజెక్టులకు అవసరమైన నిధులు ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు.రామన్నపేట ప్రాంతానికి ఎంతో కీలకమైన ధర్మారెడ్డి, పిల్లాయిపల్లి కాలువల పనులు ఏళ్లు గడుస్తున్నా నత్తనడకన సాగుతున్నాయని అన్నారు.బస్వాపూర్ రిజర్వాయర్ ద్వారా రామన్నపేట మండలానికి మూసీ నీటికి ప్రత్యామ్నాయంగా గోదావరి జలాలను అందించి ప్రజారోగ్యాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ఎంతో పురాతనమైన ఆసిఫ్‌నగర్ కాలువను పునరుద్ధరించాలని, అర్ధాంతరంగా నిలిచిపోయిన కాలువల పనులన్నింటినీ వెంటనే పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న అన్ని సాగునీటి ప్రాజెక్టులకు తక్షణమే నిధులు విడుదల చేసి, కాలపరిమితితో పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.ఈ డిమాండ్ల సాధన కోసం సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాదయాత్రకు రైతులు, వ్యవసాయ కార్మికులు, యువత,ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మద్దతు ఇవ్వాలని,29, 30,31తేదీల్లో భువనగిరి నుంచి ఇందిరాపార్క్ వరకు జరిగే పాదయాత్రను జయప్రదం చేయాలని ఎం.డి. జహంగీర్ కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య,మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం,జిల్లా కమిటి సభ్యులు వనం ఉపేందర్,మండల కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి నగేష్,మండల కమిటి సభ్యులు బావండ్లపల్లి బాలరాజు, నాగటి ఉపేందర్, తొలుపునూరి శ్రీనివాస్, అవనగంటి నగేష్,నీల అయిలయ్య,పల్లె సత్యం, దండిగ నర్సింహా,బావండ్లపల్లి సత్యం,శానగొండ వెంకటేశ్వర్లు,వల్లమల్ల రమేష్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# విద్యార్థులకు యూనిఫాములు బ్యాగులు పంపిణీ

## విద్యా రంగానికి ప్రభుత్వం పెద్దపీట - 10 తరగతుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు - గణపురం సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్

**భూపాలపల్లి/గణపురం మీడియా టుడే ఆగస్టు 20**

విద్య రంగానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడుతోందని గణపురం సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ అన్నారు. గురువారం మోడల్ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొని విద్యార్థులకు యూనిఫాంలు, పాఠశాల బ్యాగులను, ఇంటర్, 10 తరగతుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని క్రమశిక్షణతో చదువుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, విద్యా సామగ్రి అందిస్తూ విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించేందుకు చేపడుతున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని ఉన్నతంగా రాణించాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ గుర్రం వసంత, మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్ తిరుపతి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



మీడియా టుడే
శుక్రవారం, ఆగస్టు 21, 2026

# ఘనంగా రాజీవ్ గాంధీ 82వ జయంతి వేడుకలు

## ఆధునిక సాంకేతికత కోసం ప్రతి రంగాలకు విశేష కృషి చేశాడు



**మీడియా టుడే ఎర్రుపాలెం:**
సమాచార సాంకేతిక రంగాల అభివృద్ధికి ఆయన చేసిన కృషి భారతదేశ ప్రగతికి బలమైన పునాది అని ఏం చైర్మన్ బండారు పేర్కొన్నారు. గురువారం ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారత మాజీ ప్రధానమంత్రి భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ 82వ జయంతి వేడుకలను మండల అధ్యక్షులు బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, స్థానిక సర్పంచి నంద్యు అశ్విని ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ దేశ యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని భారతదేశాన్ని ఆధునిక సాంకేతికత వైపు నడిపించిన దూరదృష్టి కలిగిన నాయకుడు రాజీవ్గాంధీని, కంప్యూటర్ టెలి కమ్యూనికేషన్ సమాచార సాంకేతిక రంగాల అభివృద్ధికి ఆయన విశేష కృషి చేశారని, భారత దేశ ప్రగతికి బలమైన పునాది వేశారని పేర్కొన్నారు. 21వ శతాబ్దపు భారతదేశానికి దృఢమైన పునాదివేసిన మహానేత రాజీవ్ గాంధీ అని,ఆయన ఆశయాలు నేటి తరానికి కూడా మార్గదర్శకం కావాలని సూచించారు. ఆయన కన్న కలలను భారతదేశ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో భద్రాచలం మాజీ ట్రస్ట్ బోర్డు చైర్మన్ బలారు వెంకటేశ్వర్ రెడ్డి, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శీలం శ్రీనివాసరెడ్డి, కర్నాటి సుధాకర్ రెడ్డి, లక్ష్మీపురం సర్పంచ్ నాగిరెడ్డి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి కంచర్ల వెంకట నరసయ్య, ఉపసర్పంచ్ శభాష్, మదిరమార్కెట్ కమిటీ డైరెక్టర్ యన్నంపిచ్చిరెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు పంబి సాంబశివరావు, దేవరకొండ శ్రీను,అద్దంకి బాలరాజు, దేవరకొండ సుధాకర్, దేవరకొండ ఏడుకొండలు, తదితర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# సాంకేతి విద్యను పరిరక్షణ చేసేందుకుబాదీవూ ఆధ్వర్యంలో రామంతపూర్ లో నాలుగవ రోజు ఉద్యమం ఉధృతం , రాష్ట్ర ముఖ్య మంత్రి దిష్టి బొమ్మ దహనం

**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఆగస్టు 20:**





అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 'ాబదీవూ ఆధ్వర్యంలో సాంకేతిక విద్యను పరిరక్షణ చేపట్టాలని ,అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన +.ా జీ.ా.97 లో అనేక విషయాలలో ప్రభుత్వం జుజుజుజు ద్వారా లాటరల్ ఎంట్రీ పై పూర్తిగా స్పష్టతను ఇవ్వాలని ,అదేవిధంగా పాలిటెక్నిక్ మరియు ××× విద్యలను కేవలం ఒక సర్టిఫికెట్ కోర్సులుగా మార్చే కుట్రను ఆపాలని డిమాండ్ చేస్తూ ఈరోజు రామంతపూర్ జవహర్లాల్ నెహ్రూ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేస్తూ నిరసన తెలపడం జరిగింది. తెలంగాణలో అనేక మారుమూల ప్రాంతాలనుండి పేద విద్యార్థులు తమ ఉన్నత విద్యను అభ్యసించడానికి పాలిటెక్నిక్ విద్యను అభ్యసించి తొందరగా తమ తల్లితండ్రులకు ఆసరాగా నిలవాలని కోరుకుంటుంటే తెలంగాణ రాష్ట్రం మాత్రం ఎందరో పేద విద్యార్థులు తొందరగా ఉపాధి పొందే ఈ పాలిటెక్నిక్ విద్యను ఈరోజు ప్రభుత్వం కేవలం ఒక సర్టిఫికెట్ కోర్సుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తోంది కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే గాఢ నిద్రలో నుండి మేల్కొని ఈ పాలిటెక్నిక్ విద్యను పరిరక్షించి పేద మధ్య తరగతి విద్యార్థులను ఆదుకోవాలని ఈ సందర్భంగా ఎబివిపి డిమాండ్ చేస్తోంది. ఈ కార్యక్రమంలో ఎబివిపి తెలంగాణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శ్యామ్ కిరణ్, ఎబివిపి ఉప్పల్ జిల్లా కన్వీనర్ బుర్ర అఖిల్,గ్రేటర్ హైదరాబాద్ సిటీ కిరణ్, సంజయ్,భాను, భవిత్,రోషన్,రవి తేజ మరియు నగర కార్యకర్తలు పాల్గొన్నారు...

# నిరుద్యోగులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల హామీలను అమలు చేయాలి

## తహసీల్దార్ కార్యాలయం గేటు కే వినతిపత్రం అతికించిన సిపిఎం నాయకులు



**మీడియా టుడే, ఆగస్టు20/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ రవిందర్ రెడ్డి:**
కేంద్రంలో బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం 12 సంవత్సరాల క్రితం ఎన్నికల ముందు ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ఎన్నికల ముందు హామీని అమలు చేయాలని భువనగిరి తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం ఇచ్చే సమయంలో ఎవరు లేకపోవడం ఆఫీసు గేటు కే వినతిపత్రం అతికించడం జరిగింది. సిపిఐ ఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ మాట్లాడుతూ నిరుద్యోగులను మోసం చేస్తున్నారు.కేంద్ర ప్రభుత్వం వెంటనే ఖాళీలను భర్తీ చేయాలని మరియు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు సంవత్సరానికి 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని ఎన్నికల ముందు హామీలు ఇవ్వడం జరిగింది. ఈ రెండు పార్టీలు ఎన్నికల ముందు హామీలను తుంగలో తొక్కి ఉన్న ఉద్యోగాలను తీసేస్తున్నారు. యువత పేరుతో ఉద్యోగాస్తులను మోసం చేస్తూ ప్రభుత్వాలు పబ్బం గడుపుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ భృతి ఇస్తానని రెండు సంవత్సరాలు పూర్తయిపోయినా కూడా ఇవ్వలేని స్థితిలో ఉన్నది. వెంటనే హామీని అమలు చేయాలని లేదా ఉద్యోగాలు ఇవ్వాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుంది. హామీలను అమలుపరచకుంటే నిరుద్యోగులను జమచేసి పోరాటాలకు దశలవారీగా సిద్ధమవుతామని సిపిఐ ఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్ఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులు వేముల నాగరాజు, లౌడియా రాజు, పట్టణ డివైఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులు మేడబోయిన సుందర్ ,ఎండి సలీం, ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు నేహాల్, ఈర్ల రాహుల్, గర్ల్స్ కన్వీనర్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు సింధూర రాణి, ప్రసన్న, అరవింద్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో అనామలిస్ మ్యాపింగ్ ఓటర్లకు నోటీసు జారీ విచారణ

## అంశాలను పరదర్శకంగా నిబంధనల ప్రకారం నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి. - జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే ఆగస్టు 20**
ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలోఅనామలిస్, నో మ్యాపింగ్ ఓటర్లుకు నోటీసుల జారీ, విచారణ అంశాలను పారదర్శకంగా, నిబంధనల ప్రకారం నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం ఐడిఓసి కార్యాలయంలో సర్ ప్రక్రియలో భాగంగా అనామలిస్, మ్యాపింగ్ కానీ ఓటర్లుకు నోటీసులు జారీ తదితర అంశాలపై తహసీల్దార్ లు, ఎంపిడిఓలు, బూత్ సూపర్ వైజర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనామలిస్, మ్యాపింగ్ కానీ ఓటర్లుకు గ్రామ పంచాయతీల వారీగా విడతలవారీ నోటీసులను జారీ చేయాలని సూచించారు. నోటీసు అందజేసిన అనంతరం నిబంధనల ప్రకారం ఏడు రోజుల వ్యవధి ఇచ్చి విచారణ చేపట్టి, ప్రతి కేసును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని తెలిపారు. నోటీసు తీసుకున్న వ్యక్తుల ఫోటో అప్ లోడ్ చేయాలని సూచించారు. ఎంపీడీఓలు, ఏఈఆర్ఓలు, తహసీల్దార్లు, వీఆర్ఓలు, బీఎల్ఓలు పరస్పర సమన్వయంతో మండలాల వారీగా పక్కా కార్యాచరణ ప్రణాళికరూపొందించుకోవాలని ఆదేశించారు. రాబోయే 30 రోజుల్లో ఓటర్ల జాబితా సవరణకు సంబంధించిన ప్రక్రియను నాణ్యతతో పూర్తి చేసేలా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.ఇతర జిల్లాలతో పోలిస్తే జిల్లాలో నో మ్యాపింగ్, వ్యత్యాసాలకు సంబంధించిన ఓటర్లు సంఖ్య తక్కువగా ఉన్నదని, సమయాన్ని సద్వినియోగం చేసుకొని అంశాన్ని సమగ్రంగా పరిశీలించి పరిష్కరించాలని సూచించారు.నోటీసుల జారీ, విచారణ, పరిష్కార ప్రక్రియను ఈఆర్ఓ స్థాయిలో వేగవంతం చేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం నుంచి నోటీసుల జారీ, పరిష్కరించిన కేసులపై ప్రతిరోజూ పర్యవేక్షణ ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. అందువల్ల రోజువారీ కార్యాచరణ ప్రణాళికతో, పెండింగ్ లేకుండా ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.ఓటర్ల జాబితా సవరణలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా, అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కు పరిరక్షించేలా అధికారులుబాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. అంతకు ముందు ఎన్నికల విభాగం సిబ్బంది నవీన్ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డిఓ హరికృష్ణ, శిక్షణా డిప్యూటి కలెక్టర్ నవీన్ రెడ్డి, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపిడిఓలు, బూతు స్థాయి సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యంతో చెలగాటమాడితే చర్యలు కఠినం - కల్తీ ఆహార పదార్థాల తయారీదారులపై ఉక్కుపాదం

## మెడిపల్లిలో కల్తీ మసాలాల తయారీ కేంద్రంపై పోలీసుల మెరుపుదాడి

## వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలి - పోలీస్ కమిషనర్ బి. సుమతి

**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఆగస్టు 20:**



ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతూ, ఆహార పదార్థాలను కల్తీ చేసి అక్రమ లాభాలకు పాల్పడే వారిపై చర్యలు అత్యంత కఠినంగా ఉంటాయని మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి హెచ్చరించారు. ఆహారం మనిషి జీవనాధారమని, అలాంటి ఆహారంలోనే కల్తీ చేసి ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. కల్తీ ఆహార పదార్థాల తయారీ, నిల్వ, సరఫరాపై నిరంతర నిఘా కొనసాగుతుందని, ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెట్టి అక్రమంగా సంపాదించాలనుకునే వారిపై చట్టం ఉక్కుపాదం మోపుతుందని హెచ్చరించారు.పోలీస్ కమిషనర్ బి. సుమతి ప్రత్యక్ష పర్యవేక్షణలో ఎస్ఓటీ మల్కాజిగిరి, ఫుడ్ అడల్టరేషన్ సర్వైలెన్స్ బృందాలు గురువారం మెడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ కాలనీలో ఉన్న సాయి తిరుమల ఎంటర్ప్రైజెస్పై మెరుపుదాడి నిర్వహించాయి .విశ్వసనీయ సమాచారంతో చేపట్టిన ఈ తనిఖీల్లో పసుపు పొడి, కారం పొడి, ధనియాల పొడి, గరం మసాలాలను నిర్ణీత ఆహార నాణ్యత, భద్రతా ప్రమాణాలు పాటించకుండా అపరిశుభ్ర పరిస్థితుల్లో తయారు చేసి ప్యాకింగ్ చేస్తున్నట్లు గుర్తించినట్టు పోలీసులు తెలిపారు.వంటింట్లో రుచికి, ఆరోగ్యానికి ఆధారంగా ఉపయోగించే మసాలా దినుసులనే కల్తీ వ్యాపారానికి సాధనంగా మార్చిన తీరు తనిఖీల్లో వెలుగుచూసింది. ముఖ్యంగా కారం పొడిలో 30 శాతం రంపపు పొడి (సా డస్ట్) కలిపినట్లు గుర్తించడంతో అధికారులు విస్తుపోయారు.అంతేకాకుండా అసలు బ్రాండ్ను పోలిన నకిలీ ప్యాకింగ్, లేబుళ్లను ఉపయోగించి వినియోగదారులకు నాణ్యమైన బ్రాండెడ్ ఉత్పత్తులుగా నమ్మించే ప్రయత్నం జరిగినట్లు గుర్తించారు.నాసిరకం ఆహార పదార్థాలకు ఆకర్షణీయమైన ప్యాకింగ్ ముసుగు తొడిగి మార్కెట్లోకి పంపుతున్నట్లు తనిఖీల్లో వెల్లడైంది.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ బి. సుమతి మాట్లాడుతూ, వినియోగదారుడి నమ్మకాన్ని ఆసరాగా చేసుకుని కల్తీ ఆహార పదార్థాలను మార్కెట్లోకి పంపడం తీవ్రంగా పరిగణిస్తున్నామన్నారు.ప్యాకెట్ అందంగా ఉందనో, దానిపై ప్రముఖ బ్రాండ్ను పోలిన పేరు ఉందనో ప్రజలు సహజంగా నమ్ముతారని, ఆ నమ్మకాన్నే అక్రమార్కులు తమ లాభాల కోసం వాడుకోవడం ప్రజారోగ్యానికి పెను ముప్పుగా మారుతుందని పేర్కొన్నారు. ఇటువంటి అక్రమ వ్యాపారాలపై సమాచారం సేకరించి, వాటి మూలాలను గుర్తించి, బాధ్యులపై వర్తించే చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.దాడిలో భారీ మొత్తంలో మసాలా పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. 2,300 కిలోల పసుపు పొడి, 3,350 కిలోల కారం పొడి, 5,140 కిలోల ధనియాల పొడి, 100 కిలోల గరం మసాలాను సీజ్ చేశారు. మొత్తంగా 10,890 కిలోలు, అంటే 10.89 టన్నుల మసాలా పదార్థాలను స్వాధీనం చేసుకోగా, వాటి అంచనా విలువ సుమారు రూ.25 లక్షలు ఉంటుందని అధికారులు తెలిపారు. తయారీ, ప్యాకింగ్కు ఉపయోగిస్తున్న ముడి పదార్థాలు, ప్రాసెస్ చేసిన పొడులు, ప్యాకింగ్ సామగ్రి, యంత్రాలను కూడా బృందాలు పరిశీలించాయి.ఈ వ్యవహారంలో సత్యనారాయణ, రుద్రశేఖర్ అనే ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. స్వాధీనం చేసుకున్న సరుకును మెడిపల్లి పోలీస్ స్టేషన్కు అప్పగించారు. ఆహార భద్రత, కల్తీ, మిస్బ్రాండింగ్తో పాటు ఆహార పదార్థాల అక్రమ తయారీ, విక్రయాలకు సంబంధించి వర్తించే చట్ట నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు చేపడుతున్నట్లు పోలీసులు వెల్లడించారు.కల్తీ ఆహారం కంటికి కనిపించని ప్రమాదమని, అందువల్ల వినియోగదారుల అప్రమత్తత కూడా అత్యంత కీలకమని పోలీస్ కమిషనర్ బి. సుమతి పేర్కొన్నారు. పసుపు, కారం, ధనియాల పొడి, గరం మసాలా తదితర ప్యాకేజ్డ్ ఆహార పదార్థాలను కొనుగోలు చేసేటప్పుడు కేవలం ప్యాకెట్ రూపాన్ని లేదా బ్రాండ్ పేరును మాత్రమే చూసి కొనుగోలు చేయవద్దని సూచించారు.బ్రాండ్ పేరు, తయారీ తేదీ, గడువు లేదా బెస్ట్ బిఫోర్ తేదీ, బ్యాచ్ నంబర్, ఎఫ్ఎస్ఎస్ఏఐ వివరాలు తదితర తప్పనిసరి సమాచారాన్ని పరిశీలించిన తర్వాతే కొనుగోలు చేయాలని కోరారు. ప్యాకింగ్ సరిగా లేకపోయినా, లేబులింగ్పై అనుమానం వచ్చినా, నాణ్యత విషయంలో సందేహం కలిగినా అలాంటి ఉత్పత్తులను కొనుగోలు చేయకుండా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో కల్తీ ఆహార పదార్థాల తయారీ, నిల్వ, ప్యాకింగ్ లేదా అక్రమ విక్రయాలు జరుగుతున్నట్లు గుర్తిస్తే పోలీసులకు సమాచారం అందించాలని బి. సుమతి కోరారు.ఒక వినియోగదారుడి అప్రమత్తత అనేక కుటుంబాల ఆరోగ్యాన్ని కాపాడగలదని పేర్కొన్నారు. కల్తీ ఆహార పదార్థాలకు సంబంధించిన అనుమానాస్పద కార్యకలాపాలపై 8712662111 నంబర్కు సమాచారం అందించాలని సూచించారు.పోలీస్ కమిషనర్ బి. సుమతి ప్రత్యక్ష పర్యవేక్షణలో జరిగిన ఈ ఆపరేషన్లో ఉప్పల్ జోన్ డీసీపీ కె. సురేష్ కుమార్, ఎస్ఓటీ డీసీపీ కె. మనోహర్, మెడిపల్లి ఏసీపీ బి. మోహన్ కుమార్, ఎస్ఓటీ మల్కాజిగిరి, ఎస్ఓటీ ఉప్పల్ జోన్, ఫుడ్ అడల్టరేషన్ సర్వైలెన్స్ బృందాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.ప్రజలకు చేరే ఆహారం స్వచ్ఛంగా, సురక్షితంగా ఉండాలన్నదే తమ లక్ష్యమని, ప్రజారోగ్యంతో చెలగాటమాడే ఏ అక్రమ వ్యాపారాన్నీ ఉపేక్షించే ప్రసక్తే లేదని, కల్తీకి పాల్పడితే చర్యలు కఠినంగా ఉంటాయని పోలీస్ కమిషనర్ బి. సుమతి మరోసారి హెచ్చరించారు.

# టిడిపి మాజీ రాష్ట్ర ఆద్యక్షున్ని మర్యాద పూర్వకంగా కలిసిన మండల నాయకులు



**ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే , ఆగస్టు 20**
: గురువారం రోజు హైదరాబాద్ లో ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్లో తెలుగు దేశం పార్టీ మాజీ రాష్ట్ర అధ్యక్షులు షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కాని నరసింహులు ను .మర్యాదపూర్వకంగా ఇల్లంతకుంట మండల నాయకులు కలవడం జరిగింది ఈ సందర్భంగా వారు తెలుగుదేశం పార్టీ కి భవిష్యత్తులో పటిష్టత కోసం సలహాలు , పలుసూచనలు ఇవ్వడం జరిగింది రాబోయే రోజుల్లో పార్టీకి మంచి రోజులు వస్తాయని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి దామెర సత్యం కరీంనగర్ పార్లమెంటు ఉపాధ్యక్షులు మాజీ అన్నాడి నరేందర్ రెడ్డి , ఎర్రోజు కిషన్ మండల పార్టీ కన్వీనర్ గజ బింకర్ ఎల్లోజి, మహిళా నాయకులు దొమ్మాటి శృతి , రేణుక , జగన్ తదితరులు పాల్గొన్నారు

# కళ కళ కోసం కాదు-కల ప్రజల కోసం

## ప్రజల కోసం కళను అంకితం చేసిన కారుపోతుల అంజన్న సేవలు చిరస్మరణీయం



**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే, ఆగస్టు20: రామన్నపేట, ప్రతినిధి**
రామన్నపేట,ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రజానాట్యమండలి మాజీ జిల్లా అధ్యక్షులు,ప్రజా కళాకారులు కామ్రేడ్ కారుపోతుల అంజన్న 31వ వర్ధంతి సందర్భంగా ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో కక్కిరేణి గ్రామంలో ఘనంగా నివాళులర్పించి,జోహార్లు అర్పించారు.ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి రాష్ట్ర కమిటీ సభ్యులు గంటెపాక శ్రీకృష్ణ,మండల అధ్యక్షులు బర్రె మధు మాట్లాడుతూ ప్రజా కళాకారుడిగా కారుపోతుల అంజన్న ప్రజా సమస్యలను తన కళారూపాల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లారని అన్నారు.సమాజంలోని అన్యాయాలు,దోపిడీ, అసమానతలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యపరిచేందుకు ఆయన కళను ఒక ఆయుధంగా ఉపయోగించారని పేర్కొన్నారు."కళ కళ కోసం కాదు..కళ ప్రజల కోసం" అనే ఆశయంతో ప్రజల కోసం తన కళను అంకితం చేసిన అంజన్న గారి సేవలు ఎప్పటికీ చిరస్మరణీయంగా నిలిచిపోతాయని అన్నారు.ప్రజా కళాకారులకు ఆయన జీవితం,పోరాట స్ఫూర్తి ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు.నేటి కళాకారులు కూడా ప్రజా సమస్యలను ప్రతిబింబిస్తూ సమాజ మార్పు కోసం తమ కళను వినియోగించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా కమిటీ సభ్యులు మజ్జారి సాయి, రామన్నపేట మండల కమిటీ సభ్యులు కానుకుంట్ల ఉప్పలయ్య, మచ్చగిరి,వెంకన్న, లింగస్వామి,చరణ్, లోకేష్,బూడిద ఆది తదితరులు పాల్గొని కామ్రేడ్ కారుపోతుల అంజన్నకు ఘన నివాళులు అర్పించారు.

# ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య



**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే, ఆగస్టు 20: రామన్నపేట, ప్రతినిధి**
రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలన్నింటినీ వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సిపిఎం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య మాట్లాడుతూ..రాష్ట్రంలో వేలాది ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నప్పటికీ వాటిని భర్తీ చేయకుండా ప్రభుత్వం నిరుద్యోగ యువతను నిరాశకు గురిచేస్తోందని విమర్శించారు.ఉద్యోగాల కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న నిరుద్యోగులు వయోపరిమితి దాటిపోతున్నారని, మరోవైపు ప్రభుత్వ శాఖల్లో సిబ్బంది కొరత కారణంగా ప్రజలకు ప్రభుత్వ సేవలు సక్రమంగా అందడం లేదని అన్నారు.రాష్ట్రంలో ఖాళీగా ఉన్న అన్ని ప్రభుత్వ ఉద్యోగాలపై శాఖల వారీగా సమగ్ర లెక్కలు వెల్లడించి, తక్షణమే నోటిఫికేషన్లు విడుదల చేసి నియామక ప్రక్రియను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు.ఉద్యోగాల భర్తీ విషయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలని కోరారు.ఉద్యోగాల కోసం నిరుద్యోగులు, యువత చేస్తున్న పోరాటాలకు సిపిఎం అండగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని వీడి ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయకపోతే నిరుద్యోగ యువతను సమీకరించి మరింత పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం,జిల్లా కమిటి సభ్యులు వనం ఉపేందర్,మండల కార్యదర్శివర్గ సభ్యుడు కందుల హనుమంతు, కల్లూరి నగేష్,నాయకులు బావండ్లపల్లి బాలరాజు,నాగటి ఉపేందర్,అవనగంటి నగేష్,తోలుపునూరి శ్రీనివాస్,శానాగొండ రాము,మేడి ముకుంద, శానాగొండ వెంకటేశ్వర్లు,గోగు లింగస్వామి,దండిగ నర్సింహా,కరకంటి మల్లేష్, ఆకిటి మల్లేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా కొరత తీర్చాలని అధికారులకు వినతి



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా ఆగస్టు 20 :**
ఆర్మూర్ పట్టణంలోని ఆరు పంతల రైతు సంఘాల ప్రతినిధులు పట్టణంలోని రైతులకు యాప్ డౌన్లోడ్ అయినా ఆ యాప్ ద్వారా యూరియా బుక్ కావడం లేదని అందువల్ల రైతులకు వరికి, మొక్క జొన్న కు యూరియా డిఏపి 20:20 లేకపోవడం వలన పంటలకు చాలా ఇబ్బంది జరిగి, పంటలు పాడైపోయి రైతులు నష్ట పోయే పరిస్థితి ఉందని కావున తక్షణమే రైతులకు ఆధార్ కార్డు ప్రకారం, రైతు పాస్ బుక్కుల ప్రకారం ఒక్క రైతుకు ఎకరానికి మూడు బస్తాల యూరియా, రెండు బస్తాల డీఏపీ బీస్ బీస్ సొసైటీ ద్వారా రైతులకు తక్షణమే పంపిణి చేసి పంటలను కాపాడి రైతులను ఆదుకోవాలని ఆరు పంతల రైతు సంఘాల ప్రతినిధులు సబ్ కలెక్టర్, తహసీల్దార్, అగ్రికల్చర్ ఆఫీసర్ లను కోరడం జరిగింది. అధికారులు స్పందించి పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి తొందరలో పరిష్కారం చేస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు ప్రతినిధులు కలిగోట గంగాధర్, మగ్గిడి రాజేశ్వర్, బొల్లు పోతున్న, నరడీ మల్లయ్య, డబ్బా లింగం భూపతి రెడ్డి మరియు రైతు ప్రతినిధులు పాల్గొన్నారు.

## 4 వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

### జిఎంపిఎస్ మండల కార్యదర్శి పాక జహంగీర్



**మీడియా టుడే,ఆగస్టు 20/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ రవిందర్ రెడ్డి:** చెంగిచెర్లలో ఆగస్టు 22, 23 , 24 తేదీలలో నిర్వహించే రాష్ట్ర 4 వ మహాసభలను జయప్రదం చేయాలని గొర్రెల మేకల పెంపకదారుల సంఘం మండల కార్యదర్శి పాక జహంగీర్ కోరారు. గురువారం భువనగిరి మండలంలోని రామకృష్ణాపురం, చీమల కొండూరు, ముస్తాలపల్లి , చందుపట్ల గ్రామాలలో జి ఎం పి ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో 4 వ రాష్ట్ర మహాసభల కరపత్రాలను ఆయా గ్రామాల సొసైటీ అధ్యక్షులతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం ఏర్పడి 30 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆగస్టు 22వ తేదీన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా చెంగిచెర్లలో ర్యాలీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా సబ్సిడీపై గొర్రెల పంపిణీ అనగా నగదు బదిలీ పథకాన్ని ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలని, గొర్రెలకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, గొర్రెల మందకు వచ్చి పశువైద్యాధికారులు వైద్యం చేయాలని కోరారు. నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ పథకంలో గొల్ల కురుమల యువతకు ప్రత్యేక రాయితి కల్పించాలని కోరారు. సీజనల్ రోగాలపై అవగాహన కల్పిస్తూ, మండలం వద్ద సంబంధిత టీకాలను ఉచితంగా పంపిణీ చేయాలని కోరారు. పశుసంవర్ధక శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేస్తూ, గొర్రెలకు వైద్యం అందించని డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని కోరారు. సబ్ సెంటర్ లను జిల్లా అధికారులు తనిఖీ చేసి, గొర్రెల వైద్యం పురోగతిపై సమీక్షలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ మండల ఉపాధ్యక్షులు తోటకూర అశోక్, ఆయా గ్రామాల సొసైటీ అధ్యక్షులు బాల్ద రవి, చిన్నం శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి సుబ్బురు బీరు మల్లయ్య, మాజీ ఎంపిటిసి మాయ బాల నరసింహ, మాజీ సర్పంచ్ చిన్నం పాండు,సింగిల్ విండో డైరెక్టర్ చిన్నం ఉప్పలయ్య, సంఘం నాయకులు సుబ్బురు జహంగీర్, వడ్డే ఆంజనేయులు,చిన్నం పాండు, నారి శ్రీశైలం, మాయ రవి, చిన్నం వెంకటేష్, వడ్డే నరసింహ, మల్లేష్, చంద్రయ్య, సాయిబాబు, బీరయ్య,లక్ష్మి, కవిత, సుబ్బురు శ్రీశైలం, బండ వెంకటేష్, రాములు, మహేష్, భూమయ్య, సత్యనారాయణ, కొండల్ పాల్గొన్నారు.

## జేపీసీ ఆటో క్యాబ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆర్టీవోకు సమ్మె నోటీస్



**మీడియా టుడే ఖమ్మం ఆర్సీ**

ఖమ్మం : రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 23 అర్ధరాత్రి 12 గంటల నుండి జేపీసీ ఆధ్వర్యంలో జరగబోయే ఆటో క్యాబ్ డ్రైవర్స్ రాష్ట్ర వ్యాప్త సమ్మె నోటీస్ ఖమ్మం జిల్లా రవాణా శాఖ అధికారి జేఎల్.శ్రీనివాస్ రావు కి జేపీసీ యూనియన్ నాయకులు అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఏ డైరెక్టర్ వెంకన్న పాల్గొన్నారు . ఆటో క్యాబ్ డ్రైవర్ల డిమాండ్స్ మోటార్ రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి ,ఓలా,ఉబర్ ,రాపిడో లాంటి సంస్థల వలన ఆటో కార్మికులు ఆర్థికంగా నష్టపోతున్నారని కావున రాష్ట్ర ప్రభుత్వమే టీజీ యాప్ తీసుకువచ్చి ఆటో క్యాబ్ డ్రైవర్లను ఆదుకోవాలని చట్ట విరుద్ధంగా వైట్ ప్లేట్లతో నడుపుతున్న టూవీలర్లను నిషేధించాలి , ఉచిత బస్సు వల్ల నష్టపోతున్న ఆటో కార్మికులకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇవ్వాలి , త్రీ వీలర్ లైసెన్సులను ఎల్ ఎం వీ గా మార్చే సందర్భంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని,ఆర్టీసీకి ఈవి ఆటోలు అనుసంధానం నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే విరమించాలి ,అర్హులైన ఆటో కార్మికులకు ఇందిరమ్మ ఇల్లు , ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు .యూనియన్ జేపీసీ నాయకులు ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి మోటారంగం జిల్లా అధ్యక్షులు పాల్వంచ కృష్ణ , సీఐటీయూ మోటార్రంగం జిల్లా కార్యదర్శి జిల్లా ఉపేందర్ ,ఏఐటీయూసీ ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు రావుల శ్రీనివాసరావు , బి ఆర్ టి యు ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎస్.కె సత్తార్ , టి ఎన్ టి యు సి నాయకులు గండమల్ల సుధాకర్ , తెలంగాణ క్యాబ్ డ్రైవర్స్ అసోసియేషన్ నాయకులు రాంబాబు ,అజీజ్ ఏఐటీయూసీ ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పేరబోయిన మోహన్ రావు , సీఐటీయూ నగర ఆటో యూనియన్ ప్రెసిడెంట్ రాములు , ఐ ఎన్ టి యు సి ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు వీరేందర్ రెడ్డి ,నగర అధ్యక్షుడు తోట సైదులు , పార్లమెంట్ అధ్యక్షుడు ఉమా రావు ,మోటారురంగం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.కె జానీ మియా , నగర ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ ,నగర కోశాధికారి ముల్లర్ ,నగర కార్యదర్శి ఎస్.కె సలీం తదితరులు పాల్గొన్నారు.

## బోనాల సందర్భంగా జర్నలిస్టులకు ఘన సన్మానం

**- ఉప్పల్ శ్రీ మహంకాళి దేవస్థానం చైర్మన్ తెల్కల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మీయ సత్కారం**



**ఉప్పల్, ఆగస్టు 20 (మీడియా టుడే ప్రతినిధి):** బోనాల పండుగను పురస్కరించుకుని ఉప్పల్ ప్రెస్ క్లబ్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ మిత్రులకు ఉప్పల్ శ్రీ మహంకాళి దేవస్థానం చైర్మన్ తెల్కల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానం చేశారు. జర్నలిస్టులకు శాలువాలు కప్పి సత్కరించి, బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా తెల్కల మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు, సమాజానికి సమాచారాన్ని చేరవేయడంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావంలో మీడియా చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ ప్రెస్ క్లబ్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు వడ్డేపల్లి కిషోర్ , ప్రధాన కార్యదర్శి ఆనంద నరసింహారెడ్డి, ఉపాధ్యక్షులు ఇడపాక సురేష్, బోడ ప్రవీణ్, కదుకూరి ప్రశాంత్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు యాకూబ్ పాషా, నెమ్మది వెంకన్న, దేవాతో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులు సాధించాలంటే ప్రణాళిక బద్ధంగా చదువుతూ నిర్దిష్ట లక్ష్యంతో ముందుకు సాగాలి.



**భూపాలపల్లి డెస్క్ మీడియా టుడే ఆగస్టు 20 :** పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న అభ్యర్థులు విజయం సాధించాలంటే ప్రణాళికాబద్ధంగా చదువుతూ, నిర్దిష్ట లక్ష్యంతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు.గురువారం జిల్లా కేంద్రంలోని గ్రంథాలయాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సందర్శించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న పుస్తకాలు, పాఠకులకు కల్పిస్తున్న సౌకర్యాలు, డిజిటల్ లైబ్రరీ ఏర్పాట్లు, మౌలిక వసతులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులతో కలెక్టర్ ముఖాముఖిగా మాట్లాడారు. మీరు ఏయే ఉద్యోగాల సాధనకు పరీక్షలకు సన్నద్ధమవుతున్నారు, సన్నద్ధతకు అవసరమైన పుస్తకాలు, ఇతర సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. అభ్యర్థులకు అవసరమైన కాంపిటీటివ్ పుస్తకాలు అందుబాటులో ఉంచడంతో పాటు కంప్యూటర్స్ సదుపాయం, ఆర్ఓ వాటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రంథాలయాలను మరింత బలోపేతం చేసేందుకు, అవసరమైన నిధులు మంజూరుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులు క్రమశిక్షణతో చదువుతూ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, నిరంతర సాధనతో పోటీ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించవచ్చని సూచించారు.అనంతరం గ్రంథాలయ ప్రాంగణంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మొక్క నాటారు. పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, అభ్యర్థులు సామాజిక బాధ్యత, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజబాబు, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, తహసీల్దార్ లక్ష్మీ రాజయ్య, గ్రంథాలయ కార్యదర్శి రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర



**భూపాలపల్లి/ గణపురం మీడియా టుడే ఆగస్టు 20**

గణపురం మండలం లక్ష్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన రామిడి ప్రకాష్ రెడ్డి తల్లి రామిడి రాధమ్మ మరణించగా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి నేడు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు అదే గ్రామానికి చెందిన గ్రామ శాఖ అధ్యక్షుడు ఏడెల్లి మల్లారెడ్డి కాలుకు కొద్దీ రోజుల క్రితం శస్త్రచికిత్స చేసుకోగ వారిని పరామర్శించి, మనోధైర్యం చెప్పారు కర్కపల్లి గ్రామశాఖ అధ్యక్షులు దేవిశెట్టి రాంనర్సింహారావు కి కాలుకి గాయం కాగా వారిని మాజీ ఎమ్మెల్యే గండ్ర పరామర్శించి మనోధైర్యం చెప్పారు కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వెంట మాజీ సొసైటీ ఛైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, వార్డ్ సభ్యులు వీరగోని గోపి, జక్కుల కొమురయ్య, ఒద్దుల సబిత-లక్ష్మారెడ్డి, నాయకులు కంచరకుంట్ల రవీందర్ రెడ్డి, వీసం భరత్ రెడ్డి, మొగిలి శ్రీనివాస్, వీరగోని రవి, అబ్బు కుమార్ రెడ్డి, మార్క వేణుగోపాల్,జన్ను సుమన్, తదితరులు ఉన్నారు

## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**యాచారం,ఆగస్టు20(మీడియా టుడే):**

ఆధునిక భారత రూపశిల్పి, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను యాచారం మండల కేంద్రంలో గురువారం ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోటే శ్రీశైలం ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు స్థానిక రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మోటే శ్రీశైలం మాట్లాడుతూ దేశ ఐక్యత, సమగ్రత కోసం ప్రాణత్యాగం చేసిన మహోన్నత దేశభక్తుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. దేశంలో సాంకేతిక, సమాచార విప్లవానికి ఆయన వేసిన పునాదులే నేడు ఎంతో ఉపయోగపడుతున్నాయని అన్నారు. రాజీవ్ గాంధీ ఆశయ సాధనకు కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సర్పంచులు కిషన్ నాయక్, రాజు గౌడ్, సుగుణ సంపత్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మస్కు నరసింహ, గులాం అక్బర్, యువజన కాంగ్రెస్ నాయకులు పోలమోని రామకృష్ణ యాదవ్, పాశం జయప్రకాష్, గొరిగే హరికిషన్, మల్లేష్, ఉపసర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నాగారం డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించండి

### మేడ్చల్ మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్



**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: ఘట్కేసర్ సర్కిల్ ఆగస్ట్ 20**

మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో నాగారం డివిజన్ అభివృద్ధికి రూ.25 కోట్ల నిధులు మంజూరు చేయాలని మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది. కమిషనర్ సానుకూలంగా స్పందించి, నిధులు విడుదల చేయడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూమయ్య యాదవ్, మాజీ నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, మాజీ కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకట్రెడ్డి , నల్లోల కుమార్ , అన్నంరాజు సురేష్ , జీవన్ రెడ్డి, ఓంప్రకాశ్ గౌడ్, పంగా సంతోష్, దొడ్డి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల వద్దకే వెళ్లి సమస్యలు తెలుసుకుని పరిష్కరించడమే ప్రజా పాలన లక్ష్యం : మంత్రి పొన్నం ప్రభాకర్



**చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే , ఆగస్టు 20**

ఆరేపల్లి గ్రామంలో నిర్వహించిన పల్లె పల్లెకు పొన్నం అన్న-పల్లె పల్లెలో ప్రజా పాలన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో గ్రామంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు తీరుపై అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. ఆరేపల్లి గ్రామంలో ప్రభుత్వ పథకాల అమలు: ప్రజా పాలన ప్రభుత్వంలో ఆరేపల్లి గ్రామానికి అందుతున్న సంక్షేమ పథకాల వివరాలను అధికారులు మంత్రికి వివరించారు.26 మందికి పెన్షన్లు అందిస్తూ ఇప్పటివరకు రూ.70 వేల మేర చెల్లింపులు చేశారు.6 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి 60 మందికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం కింద రూ.29 వేల మేర నిధులు విడుదలయ్యాయి.77 మందికి మహాలక్ష్మి గ్యాస్ సబ్సిడీ కింద రూ.1.97 లక్షలు విడుదల చేశారు.26 స్వయం సహాయక సంఘాలకు రూ.5.80 లక్షల వడ్డీలేని రుణాలు మంజూరు చేశారు.ఎస్ హెచ్ జి బ్యాంక్ లింకేజీ కింద రూ.1.40 కోట్లు విడుదల చేశారు. రైతు భరోసా కింద 518 మంది రైతులకు రూ.46.18 లక్షలు అందించారు. 29 మంది రైతులకు రైతు రుణమాఫీ కింద రూ.27.35 లక్షలు మాఫీ చేశారు.సన్న వడ్ల బోనస్ కింద 20 మంది రైతులకు రూ.5.20 లక్షలు విడుదల చేశారు.గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను సర్పంచ్ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకువచ్చారు. నూతన గ్రామ పంచాయతీ భవనం నిర్మాణం, వీవో భవనం ఏర్పాటు, గ్రామ శివారులో కల్వర్టు నిర్మాణం, హనుమాన్ ఆలయం నుంచి పోచమ్మ ఆలయం వరకు సీసీ రోడ్డు నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు తదితర సమస్యలను వివరించారు.ఈ సమస్యలపై మంత్రి సానుకూలంగా స్పందిస్తూ గ్రామ పంచాయతీ భవనాన్ని మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. వీవో భవనం నిర్మాణానికి స్థలం గుర్తించాలని, స్థలం అందుబాటులోకి వస్తే భవనం మంజూరు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పతరబోయిన స్రవంతి రాజు, జడ్పీ సీఈవో గురవయ్య, జిల్లా అధికారులు, వివిధ మండలాల అధికారులు, గ్రామ ప్రజలు, రైతులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## కమిషనర్ కి వినతి పత్రం ఇచ్చిన బి ఆర్ ఎస్ పార్టీ కౌన్సిలర్లు.



**సూర్యాపేట మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్: ఆగస్టు 20.**

సూర్యాపేట జిల్లా కేంద్రం లో గల స్థానిక మున్సిపల్ ఆఫీసు నందు పట్టణ మున్సిపల్ కమిషనర్ ను తెలంగాణ రాష్ట్ర తొలి విద్యుత్తు శాఖ మత్యులు, సూర్యాపేట నియోజకవర్గ ఎం ఎల్ ఏ గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆదేశాల మేరకు అంగిరేకుల నాగార్జున ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీ కౌన్సిలర్లు మున్సిపాలిటీ లో నెలకొన్న పలు సమస్యలపై కలిసి, వినతి పత్రం ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ పెన్షన్లు రాజకీయాలకు అతీతంగా నిజమైన లబ్ధిదారులను గుర్తించి ఇవ్వాలి అని రాబోయే పండుగలను దృష్టిలో ఉంచుకొని పట్టణ వ్యాప్తంగా అండర్గ్రౌండ్ డ్రైనేజ్ పనులు త్వరగతిన పూర్తి చేయాలి అని ప్రధానంగా నీటి సరఫరా కోసం మెరుగైన వ్యవస్థను ఏర్పాటు చేయాలని, విచ్చలవిడిగా తిరుగుతున్న వీధి కుక్కల ను నియంత్రించేలా చర్యలు తీసుకోవాలని, సూర్యాపేట పట్టణ ప్రజల పక్షాన వినతి పత్రం ఇవ్వటం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమం లో గండూరి పావని కృపాకర్, ఈద ప్రవీణ్, తాహెర్ బిన్ పాషా, భూక్యా జ్యోతి లింగ నాయక్, ధారావత్ విజయ చక్రు నాయక్, బత్తుల ఝాన్సీ రమేష్, పోతురాజు ఇందుశ్రీ అనిల్, చిరివెళ్ళ లక్ష్మీ కాంతమ్మ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల జాతీయ మహాసభ విజయవంతం చేయండి

### సందే కార్తీక్ మాదిగ ఆహ్వానం



**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి ఆగస్టు 20**

కల్వకుర్తి పట్టణంలోని ఎంఎస్ఎఫ్ కమిటీ స్థాపనమాదిగ విద్యార్థుల హక్కుల సాధన, సామాజిక న్యాయం మరియు సమానత్వ రాజ్యస్థాపన కొరకు విద్యార్థుల ఉద్దీపన ముగ్ధం చేస్తూ మొక్కుబడి తీసుకుంటున్నారు, సంధే కార్తీక్ మాదిగ. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎస్సీ రిజర్వేషన్ల ఏబీసీడీ వర్గీకరణ సాధించబడిన నేపథ్యంలో వర్గీకరణ ఫలాలను అందుకోవడంలో మాదిగ విద్యార్థులు ముందువరుసలో ఉండాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా సంధే కార్తీక్ మాదిగ మాట్లాడుతూ,భారతదేశంలో ఆర్థిక, రాజకీయ, సామాజిక మరియు లింగ సమానత్వం సాధించాలంటే విద్యార్థి ప్రపంచం ముందుకెళ్లాలి. మహనీయులు కలలు కన్న సమానత్వ రాజ్యాన్ని స్థాపించడానికి ప్రతి విద్యార్థి నడుము బిగించి ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.అక్టోబర్ 6న ఉస్మానియా యూనివర్సిటీలో జరగనున్న మాదిగ విద్యార్థుల జాతీయ మహాసభను విజయవంతం చేయాలనే సంకల్పంతో ప్రతి కళాశాల, గ్రామం, మండలం, నియోజకవర్గం, జిల్లా మరియు యూనివర్సిటీ స్థాయిలో ఎంఎస్ఎఫ్ కమిటీల నిర్మాణం చేపట్టామని సంధే కార్తీక్ తెలిపారు. ఈ క్రమంలో నేడు కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ మరియు డిగ్రీ కళాశాలలో ఎంఎస్ఎఫ్ కమిటీని అధికారికంగా స్థాపించారు.కల్వకుర్తి కళాశాల కమిటీ సమావేశంలో విద్యార్థుల సమస్యలు, హక్కులు మరియు సామాజిక న్యాయ సాధనపై చురుకైన కార్యక్రమాలు పర్యవేక్షించాలనే నిర్ణయం తీసుకున్నారు. సమస్యల రేకుమాపు, అవగాహన శిబిరాలు, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో కమిటీ ప్రభావిత సన్నాహక కార్యక్రమాలు నిర్వహించేలా కార్యాచరణ పథకాలు రూపొందించడం జరిగింది. అనంతరం కళాశాల కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

ఈ కార్యక్రమానికి ఎంఎస్ఎఫ్ జిల్లా కో ఇంచార్జి బుక్కాపురం మహేష్ అధ్యక్షత వహించారు. సమావేశంలో నాగర్కర్నూల్ జిల్లా నేతలు దేవరాజు మాదిగ, పరుశురాము మాదిగ, వీరపాగ శివకుమార్ మాదిగ, శ్రీకృష్ణ మాదిగ, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్-నినో ప్రభావం.. రైతులకు కీలక హెచ్చరిక

## నీటి కొరతకు ప్రత్యామ్నాయ పంటలే పరిష్కారం




**జగదేవ్ పూర్,ఆగస్టు20, (మీడియా టుడే )**

జగదేవ్ పూర్ :ఎల్-నినో ప్రభావంతో రానున్న రోజుల్లో నీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులు వరి సాగును తగ్గించి తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని డిప్యూటీ కలెక్టర్, మండల ప్రత్యేక అధికారి సుదర్శన్ రెడ్డి సూచించారు.జగదేవపూర్ రైతు వేదికలో నిర్వహించిన అవగాహన సదస్సులో కందులు, మినుములు, సజ్జ, రాగి, ఆయిల్‌పామ్, వేరుశనగ తదితర పంటలను ప్రోత్సహించాలని తెలిపారు. వర్షపు నీటిని పొలాల్లోనే నిల్వ చేసుకునేందుకు ఫామ్‌పాండ్‌లు నిర్మించుకోవాలని, ప్రతి నీటి చుక్కను పొదుపుగా వినియోగించాలని సూచించారు.
నీటి లభ్యతకు అనుగుణంగా పంటల ప్రణాళిక చేసుకుంటే రైతుల ఆదాయంతో పాటు నీటి వనరులను కాపాడుకోవచ్చని అధికారులు తెలిపారు. కార్యక్రమంలోరాజూ చైర్మన్ ఇంద్రసేన రెడ్డి, వ్యవసాయ అధికారి వసంతరావు, అధికారులు,రైతులు పాల్గొన్నారు.

# చిన్న కాళేశ్వరం ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే ఆగస్టు 20**

:చిన్న కాళేశ్వరం ప్రాజెక్టుకు అవసరమైన భూ సేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు గురువారం ఐడీఓసీ కార్యాలయపు కాన్ఫరెన్స్ హాలులో రెవెన్యూ, ఇరిగేషన్, మెగా కంపెనీ అధికారులతో చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు భూ సేకరణ, కాలువల నిర్మాణ పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాజెక్టు పనుల్లో జాప్యం లేకుండా స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికతో వేగవంతం చేయాలని సూచించారు. భూ సేకరణకు సంబంధించిన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి, ప్రాజెక్టు నిర్మాణ పనులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.భూ సేకరణకు అవసరమైన భూముల సర్వే ప్రక్రియను వేగంగా పూర్తి చేసి, సర్వేకు సంబంధించిన నివేదికలను ఎప్పటికప్పుడు అందచేయాలని ఆదేశించారు.కాలువల నిర్మాణ పనులతో పాటు ప్రాజెక్టుకు సంబంధించిన ఇతర పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని, పనుల అమలులో ఎదురవుతున్న సమస్యలను శాఖల మధ్య సమన్వయంతో పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు.ప్రాజెక్టు పనులు పూర్తయ్యేలా రెవెన్యూ, ఇరిగేషన్, సంబంధిత సంస్థల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ రాహుల్ శర్మ స్పష్టం చేశారు. పనుల పురోగతిపై నిరంతరం సమీక్షిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం ఆర్డీఓ రవీందర్, తహసీల్దార్లు, ఇరిగేషన్ ఇంజినీర్లు, మెగా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజీ మార్గమే- రాజమార్గం

**రామన్నపేట న్యాయ పరిధిలో 12-09-2026న**

**జాతీయ లోక్ అదాలత్, “రాజీ ద్వారా పరిష్కారం--సత్వర న్యాయం”**

**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,ఆగస్టు 20:రామన్నపేట,ప్రతినిధి**




ప్రజలకు సత్వర న్యాయం అందించడంతో పాటు,పెండింగ్‌లో ఉన్న కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కరించేందుకు జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని 12-09-2026న రామన్నపేట కోర్టుల న్యాయ పరిధిలో నిర్వహించనున్నట్లు సంబంధిత న్యాయాధికారులు తెలిపారు.జి.సబిత సీనియర్ సివిల్ జడ్జి కం చైర్మన్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ రామన్నపేట మాట్లాడుతూ, రామన్నపేట కోర్టుల న్యాయ పరిధిలోని కోర్టులలో పెండింగ్‌లో ఉన్న రాజీ చేసుకునే అవకాశం ఉన్న క్రిమినల్ కేసులు,సివిల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, కుటుంబ వివాదాలు, బ్యాంకింగ్ మరియు ఆర్థిక వివాదాలు,మోటార్ వాహన ప్రమాద పరిహారం కేసులు తదితర కేసులను ఇరుపక్షాల సమ్మతితో లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకునే అవకాశం ఉందన్నారు. లోక్ అదాలత్‌లో కేసులను పరిష్కరించుకోవడం ద్వారా కక్షిదారులకు సమయం,ఖర్చు ఆదా కావడంతో పాటు, వివాదాలకు స్నేహపూర్వకంగా మరియు త్వరితగతిన పరిష్కారం లభిస్తుందని తెలిపారు.కోర్టులలో పెండింగ్‌లో ఉన్న కేసులతో పాటు,లోక్ అదాలత్ పరిధిలో పరిష్కరించదగిన వివాదాలను కూడా సంబంధిత న్యాయవాదుల సహకారంతో ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చున్నారు. కావున రామన్నపేట కోర్టుల న్యాయ పరిధిలోని కక్షిదారులు, న్యాయవాదులు మరియు ప్రజలు తమ కేసులను రాజీ ద్వారా పరిష్కరించుకునేందుకు తేది:- 12-09-2026 న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని న్యాయాధికారులు తెలియ జేశారు.

# హుస్నాబాద్‌లో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో మాజీ ప్రధాని భారతరత్న రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు దేశ ప్రగతికి రాజీవ్ గాంధీ చేసిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ దండి లక్ష్మి వైస్ చైర్ పర్సన్ చిత్తారి పద్మ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి వైస్ చైర్మన్ బంక చందు సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కేడం లింగమూర్తి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు వివి రమణ మండల అధ్యక్షులు వెన్నరాజు సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# అధునాతన సాంకేతికతపై గీతం అధ్యాపకులకు శిక్షణ

## మ్యాట్ ల్యాబ్ ను ఉపయోగించి మెషిన్ లెర్నింగ్, డీప్ లెర్నింగ్ పై కార్యశాల



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఆగస్ట్ 20 :**

వేగంగా మారుతున్న సాంకేతికతను అందిపుచ్చుకుని, బోధన-శిక్షణా నైపుణ్యాలను మెరుగుపరచుకునేందుకు గాను హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని ఇంజనీరింగ్ అధ్యాపకులకు మ్యాట్ ల్యాబ్ ను ఉపయోగించి మెషిన్ లెర్నింగ్, డీప్ లెర్నింగ్ పై మూడు రోజుల ప్రత్యేక కార్యశాలను ఈనెల 17 నుంచి 19వ తేదీ వరకు నిర్వహించారు. ఈ వర్క్ షాపును ఆర్కాన్స్ ఇన్, మ్యాథ్ వర్క్స్ ల సంయుక్త సహకారంతో గీతం స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ (జీఎస్సీఈ)లోని ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఈఈసీఈ) విభాగం నిర్వహించింది. ఈ కార్యశాలను, మ్యాట్ ల్యాబ్ ఆధారిత మెషిన్ లెర్నింగ్ (ఎంఎల్), డీప్ లెర్నింగ్ (డీఎల్)లో అధ్యాపకులకు ఆచరణాత్మక అనుభవాన్ని అందించడానికి రూపొందించారు. ముఖ్యంగా, గణన భావనలను సమకాలీన ఇంజనీరింగ్, పరిశోధన సమస్యలకు పరిష్కారాలుగా మార్చడంపై దృష్టి సారించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక భావనలను ఆచరణాత్మక అమలుతో కలిపి, డేటా-ఆధారిత పద్ధతులను విభిన్న సాంకేతిక రంగాలలో ఎలా అన్వయించవచ్చో అన్వేషించడానికి గీతం అధ్యాపకులకు వీలు కల్పించారు. మ్యాథ్ వర్క్స్ కు చెందిన సీనియర్ ట్రైనింగ్ ఇంజనీర్ డాక్టర్ శుభోబ్రత భట్టాచార్య ఈ కార్యశాలలో ప్రధాన శిక్షకుడిగా వ్యవహరించారు. ప్రత్యేక సాంకేతిక కార్యక్రమాలు, ముఖాముఖి ద్వారా, ఆయన ఇందులో పాల్గొన్న వారికి కీలకమైన మెషిన్ లెర్నింగ్, డీప్ లెర్నింగ్ భావనలను, అలాగే మ్యాట్ ల్యాబ్ టూల్స్, ఫ్రేమ్ వర్కులను ఉపయోగించి వాటి అమలును పరిచయం చేశారు. ఈ సెషన్లు సమకాలీన గణన విధానాలు, ఇంజనీరింగ్, పరిశోధన, సమస్య-పరిష్కారంలో వాటి వినియోగంపై విలువైన అంతర్దృష్టులను అందించాయి. వివిధ ఇంజనీరింగ్ విభాగాలకు చెందిన అధ్యాపక బృందం ఈ కార్యశాలలో చురుకుగా పాల్గొని, మ్యాట్ ల్యాబ్, ఫ్రేమ్ వర్కులను ఉపయోగించి మెషిన్ లెర్నింగ్, డీప్ లెర్నింగ్ భావనల అభివృద్ధి, అమలు చేయడంలో ఆచరణాత్మక అనుభవాన్ని పొందారు. ముఖాముఖితో ఆచరణాత్మకంగా సాగిన ఈ శిక్షణలో పాల్గొన్నవారికి అంతర్లీన భావనలు, వాటి ఆచరణాత్మక అనువర్తనాలు.. రెండింటిపై అవగాహనను పటిష్టం చేసుకోవడానికి సహాయపడ్డాయి. ఈ కార్యక్రమం యొక్క ముఖాముఖి స్వభావం, పరిశ్రమకు సంబంధించిన టూల్స్, వర్క్ ఫ్లోలను అన్వేషించే అవకాశాన్ని కూడా కల్పించింది. తద్వారా, ఈ సాంకేతికతలను బోధన, పరిశోధన, ఇంజనీరింగ్ అనువర్తనాలకు వర్తింపజేయడంలో ఇందులో పాల్గొన్న వారి విశ్వాసాన్ని పెంచింది. ఈ కార్యశాలను జీఎస్సీఈ డైరెక్టర్ ప్రొఫెసర్ రమేష్ వడ్డి, ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ ఎం. ప్రశాంత రెడ్డి మార్గదర్శకత్వంలో నిర్వహించారు. డాక్టర్ మాధవి తాతినేని, డాక్టర్ ఎం. మరియదాసు ఈ కార్యక్రమాన్ని సమన్వయపరిచి, విజయవంతంగా నిర్వహించేలా చూశారు.

# మాతృవియోగం బాధాకరం.. సలీమ్ పాషా, జిలానీ పాషా కుటుంబాన్ని పరామర్శించిన సబితా ఇంద్రారెడ్డి



**బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్ ) ఆగష్టు 19 న్యూస**

: రంగారెడ్డి జిల్లా వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీయూడబ్ల్యూజే) జిల్లా అధ్యక్షులు ఎండీ సలీమ్ పాషా, శంకర్‌పల్లి ప్రెస్‌క్లబ్ కార్యదర్శి ఎండీ జిలానీ పాషాల మాతృమూర్తి మస్తాన్ బీ ఇటీవల మృతి చెందడంతో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి గురువారం వారి కుటుంబాన్ని పరామర్శించారు.శంకర్‌పల్లిలోని సలీమ్ పాషా నివాసానికి వెళ్లిన సబితా ఇంద్రారెడ్డి.. మస్తాన్ బీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మస్తాన్ బీ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.మాతృమూర్తిని కోల్పోవడం కుటుంబానికి తీరని లోటని, ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యం, మనోస్థైర్యాన్ని ప్రసాదించాలని సబితా ఇంద్రారెడ్డి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో మాట్లాడి మస్తాన్ బీ మృతి వివరాలను తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దేశమొల్ల ఆంజనేయులు, శంకర్‌పల్లి సొసైటీ చైర్మన్ బద్దం శశిధర్ రెడ్డి, రాష్ట్ర టీయూడబ్ల్యూజే కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఎం. చిన్న నర్సింలు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాణిక్ రెడ్డి, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, మహాలింగాపూర్ మాజీ ఎంపీటీసీ యాదగిరి, నాయకులు వాసుదేవ్ కన్నా, సుధాకర్ రెడ్డి, లింగారెడ్డి, మహిళా నాయకురాలు శ్రీదేవి, చేవెళ్ల ప్రెస్‌క్లబ్ ప్రతినిధులు గోపాల్, మధు, రాజశేఖర్, సుభాష్, రాకేష్, స్థానిక ముస్లిం మత పెద్దలు జాకీర్ అహ్మద్, అమర్, మహాముద్, జాకీర్, యాసీన్, షఫీ, అసద్, ఖాసీం, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఏజాస్ తదితరులు పాల్గొన్నారు.

# సర్ ప్రక్రియ పారదర్శకంగా ఉండేలా చూడాలి

## బిజెపి జిల్లా కార్యదర్శి బోడ శ్రీనివాస్

**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: కీసర ఆగస్టు 20**



సర్ ప్రక్రియని పారదర్శకంగా ఉండేలా డబల్ ఓట్ల తొలగింపు, పేర్ల నమోదు మరియు బూత్ క్రమబద్ధీకారణ పూర్తి చేయాలని బీజేపీ జిల్లా కార్యదర్శి, ౹ా×= కీసర డివిజన్ ఇంచార్జి బోడ శ్రీనివాస రావు కోరారు. గురువారం కీసర తాసిల్దార్ ని కలిసి వారికి వినతి పత్రం సమర్పించారు.ఓటరు డ్రాఫ్ట్ లిస్టులో డబల్ ఓట్లు, పేరు వివరాలలో అనేక అక్షర దోషాలతో పాటు బూత్ ల క్రమబద్ధీకరణ ద్వారా కుటుంబ సభ్యుల ఓట్లు ఒకే బూత్ లో ఉండేలా చూడాలని కోరారు. ఉచితంగా ఫామ్ 6,7,8 అందించి ఓట్ల చేర్పు, తొలగింపు, మరియు వివరాల మార్పు గూర్చి ప్రజలకి అవగాహన కల్పించాలని కోరారు.ఈ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింగిరెడ్డి వెంకటరెడ్డి, కీసర డివిజన్ అధ్యక్షులు కోల బాలరాజ్ యాదవ్, జిల్లా నాయకులు రాగుల అశోక్ ముదిరాజ్, మెట్టు కృష్ణ యాదవ్, దొబ్బల శ్రీశైలం, ప్రధాన కార్యదర్శులు నల్ల వెంకట్ రెడ్డి, అబ్రబోయిన జంగాలు పాల్గొన్నారు.

# ఎస్ ఐ ఆర్ ప్రక్రియ ఫేజ్ 2పై బిఎల్ఎలకు శిక్షణ కార్యక్రమం




**భూపాలపల్లి/ మీడియా టుడే ఆగస్టు 20**

భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బట్టు కరుణాకర్ ఆధ్వర్యంలో ౹ా×= ప్రక్రియ ఫేజ్--2లో భాగంగా బి ఎల్ ఏలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా వరంగల్ పార్లమెంట్ ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో భాగంగా ఓటరు జాబితాను మరింత పారదర్శకంగా, తప్పులు లేకుండా రూపొందించేందుకు బి ఎల్ ఎలు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా ఓటరు జాబితాలో ఉన్న మరణించిన వారు డూప్లికేట్ వంటి వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సరైన ఆధారాలతో సంబంధిత వివరాలను సరిచేసే విధానంపై బి ఎల్ ఏలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరు పేరు కూడా ఓటరు జాబితా నుంచి తొలగిపోకుండా చూడటంతో పాటు, తప్పుగా నమోదైన వివరాలను గుర్తించి ఎన్నికల నిబంధనల ప్రకారం సరిచేయాలని సూచించారు. ప్రతి బి ఎల్ ఏ తమ పరిధిలోని పోలింగ్ బూత్‌కు సంబంధించిన ఓటరు జాబితాను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను తెలుసుకొని వివరాలను నమోదు చేయాలని తెలిపారు.ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో బి ఎల్ ఏల పాత్ర అత్యంత కీలకమని, ప్రజల ఓటు హక్కును పరిరక్షించడమే ప్రధాన లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని నాయకులు సూచించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ కోఆర్డినేటర్ నాజర్, టిపిసిసి కోఆర్డినేటర్ సిరాజ్ హుస్సేన్, దొడ్డి కిష్టయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకీ యాదవ్, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు దాట్ల శ్రీను, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, చల్లూరి మధు, గాజర్ల అశోక్, గండ్ర సత్తిరెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మాలతి, జిల్లా ప్రధాన కార్యదర్శులు లక్ష్మి, శ్రీలత, కోమల, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చంద్రగిరి సురేష్, ఎన్ ఎస్ యు ఐ ప్రధాన కార్యదర్శి మట్టెవాడ సురేష్, జిల్లా కార్యదర్శి ప్రేమ్ కుమార్, అఖిల్, సాయి, తిలక్, నవీన్, కిషోర్, మండల అధ్యక్షులు, జిల్లా కమిటీ సభ్యులు, బి ఎల్ ఏలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్గి చరిత్రలోనే సువర్ణాక్షరాల ఘట్టం ఉమ్మడి జిల్లా డైరెక్టర్ హీనా బేగం కు బ్రహ్మరథం!

**గ్రామ పంచాయతీ కార్యాలయంలో మిన్నంటిన సంబరాలు**

**శాలువాలు, పూలమాలలతో హీనా బేగం కు విఓ ఒబి (ౠాాదీ) సభ్యుల ఘన సన్మానం**

**నాగల్గిద్ద (గ్రామ ప్రతినిధి):**






సంగారెడ్డి జిల్లా నాగల్గిద్ద మండల పరిధిలోని ఎస్గి గ్రామ చరిత్రలో సరికొత్త సువర్ణాక్షరాల ఘట్టం ఆవిష్కృతమైంది. ఎస్గి గ్రామ సంఘం (ౠా) అధ్యక్షురాలిగా, అలాగే నాగల్గిద్ద మండల మహిళా సమైక్య అధ్యక్షురాలిగా బాధ్యతలు నిర్వహిస్తున్న ప్రతిభాశాలి హీనా బేగం ఇటీవల జరిగిన ప్రతిష్టాత్మక ‘స్త్రీనిధి’ ఉమ్మడి జిల్లా డైరెక్టర్ ఎన్నికల్లో పోటీ చేసి సంచలన విజయం సాధించారు. ఈ అఖండ విజయం పట్ల మండల వ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.ఈ నేపథ్యంలో, గురువారం (20/08/2026) నాడు ఎస్గి గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సంఘం ఒబి (ాదీ) సభ్యులు మరియు మహిళా సంఘాల ప్రతినిధుల ఆధ్వర్యంలో హీనా బేగం కు బ్రహ్మరథం పట్టారు. గ్రామ పంచాయతీ వేదికగా ఆమెకు శాలువా కప్పి, పూలమాలలు వేసి, పుష్పగుచ్ఛాలు అందించి అత్యంత ఘనంగా సన్మానించారు. మిఠాయిలు పంచుకుంటూ గ్రామ పంచాయతీ ఆవరణలో పండగ వాతావరణాన్ని తలపించేలా సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా గ్రామ సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ...హీనా బేగం ఉమ్మడి జిల్లా స్థాయి డైరెక్టర్‌గా గెలవడం తమ ఎస్గి గ్రామానికి మరియు నాగల్గిద్ద మండలానికి దక్కిన అత్యున్నత గౌరవమని కొనియాడారు. మహిళల సంక్షేమం కోసం, పొదుపు సంఘాల బలోపేతం కోసం ఆమె ఎల్లప్పుడూ ముందుంటారని, ఈ కొత్త పదవితో ఆమె మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఉమ్మడి జిల్లా డైరెక్టర్ హీనా బేగం మాట్లాడుతూ...తనపై నమ్మకంతో గెలిపించిన ఉమ్మడి జిల్లా ఓటర్లకు, ఈరోజు తనను సొంత గ్రామంలో ఇంతటి ఘనంగా సత్కరించిన ఎస్గి గ్రామ సంఘ సభ్యులకు, మహిళా లోకానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం, స్త్రీనిధి పథకాల ద్వారా ప్రతి పేద మహిళకు లబ్ధి చేకూర్చడం కోసం ఒక సైనికురాలిలా నిరంతరం శ్రమిస్తానని ఆమె ఈ సందర్భంగా ఉద్ఘాటించారు.ఈ అద్భుతమైన సన్మాన వేడుకలో గ్రామ సంఘం (ౠా) ఒబి సభ్యులు సంగీత , కలావతి, రాములు సీసీ, వివిధ మహిళా సంఘాల లీడర్లు, గ్రామ పెద్దలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని హీనా బేగానికి శుభాకాంక్షల వర్షం కురిపించారు.

# బాధిత మహిళలు, చిన్నారులకు భరోసా సెంటర్ ద్వారా సత్వర సేవలు అందించాలి

**బాధితులకు తక్షణమే సూచనలు , న్యాయ సలహాలు , సహాయం అందించాలి**

**భరోసా సెంటర్ కల్పిస్తున్న సేవలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి**

**భరోసా కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే, ఆగస్టు 20**

జిల్లా కేంద్రంలో ఉన్న భరోసా కేంద్రాన్ని జిల్లా ఎస్పీ గురువారం రోజున సందర్శించి లైంగిక,భౌతిక దాడులకు గురైన బాధితులకు భరోసా సెంటర్లో కల్పించే న్యాయ సలహాలు,సైకలాజికల్ కౌన్సెలింగ్, వైద్య పరంగా తీసుకుంటున్న చర్యలు, మహిళల వేధింపులపై నమోదు అవుతున్న కేసుల వివరాలు తదితర విషయాలు అడిగి తెలుసుకున్నారు.ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ...మహిళల రక్షణకు పోలీస్ శాఖ అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని , మహిళలు, చిన్నారులపై వేధింపులు, లైంగిక దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.భరోసా సెంటర్ ద్వారా సత్వర సహాయం, న్యాయ పరిరక్షణతో పాటు మానసిక ధైర్యాన్ని కల్పించడం అత్యంత కీలకమని,భరోసా కేంద్రానికి వచ్చే ప్రతి బాధితులని గౌరవప్రదంగా స్వాగతించి, వారి సమస్యలను పూర్తిగా తెలుసుకుని, సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.భరోసా సెంటర్ అందిస్తున్న సేవలపై విద్యార్థులు, మహిళల్లో మరింత అవగాహన కల్పించేందుకు జిల్లావ్యాప్తంగా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, భరోసా కేంద్రం సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలని భరోసా సెంటర్ సిబ్బందికి ఎస్పీ సూచించారు.ఎస్పీ వెంట డిసిర్బీ సిఐ మొగిలి, భరోసా సెంటర్ కోఆర్డినేటర్ -- ఎ. శిల్ప, లీగల్ సపోర్ట్ పర్సన్ -- లహరిక, సపోర్ట్ పర్సన్స్ -- స్వభావతి, రిచా, రిసెప్షనిస్ట్ -- మల్లేశ్వరి ఉన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి



యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,ఆగస్టు 20:రామన్నపేట,ప్రతినిధి భారతరత్న,భారత మాజీ ప్రధానమంత్రి,దివంగత నేత రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా రామన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పున్న జగన్ మోహన్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వలిగొండ రామన్నపేట మార్కెట్ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ సేవలను కొనియాడారు. 18 సంవత్సరాలు నిండిన యువతకు ఓటు హక్కు కల్పించడం ద్వారా యువత రాజకీయ భాగస్వామ్యాన్ని పెంచిన చారిత్రాత్మక నిర్ణయం రాజీవ్ గాంధీ గారిదే అని అన్నారు. దేశాన్ని ఆధునిక సాంకేతికత వైపు తీసుకెళ్లి,ఐటీ విప్లవానికి పునాదులు వేసిన దూరదృష్టి గల నాయకుడిగా రాజీవ్ గాంధీ అని అభివర్ణించారు. అన్ని రంగాల్లో అభివృద్ధి కోసం ఆయన తీసుకువచ్చిన సంస్కరణలు నేటికీ ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ప్రస్తుత కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశాన్ని అప్పుల భారంలోకి నెడుతోందని, పేపర్ లీకేజీలు, నిరుద్యోగం,మత విద్వేషాలను పెంచుతోందని ఎమ్మెల్యే విమర్శించారు. యువత, పేదలు,రైతులు,బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడుతున్న నాయకుడు రాహుల్ గాంధీ అని,ఆయన ప్రధానమంత్రి అయితే ప్రజా సంక్షేమం,అభివృద్ధి మరింత వేగంగా జరుగుతుందని ఆకాంక్షించారు. రాజీవ్ గాంధీ ఆశయాలకు అనుగుణంగా 18 సంవత్సరాలు నిండిన యువతి యువకుల ఓటరు నమోదును కార్యక్రమంను ఈ సందర్భంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరోద్దీన్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కందిమల్ల గోపాల్ రెడ్డి, రామన్నపేట ఉపసర్పంచ్ మోటే రమేష్,వనం చంద్రశేఖర్,సాల్వేర్ అశోక్,బొడ్డు సాలయ్య, గుత్తా నర్సిరెడ్డి, మొహమ్మద్ నాసర్,బండ అంజిరెడ్డి,జిల్లా వెంకటేశం, పిట్ట వెంకటరెడ్డి, మహమ్మద్ అక్రమ్,కోట సుధాకర్,బత్తుల నవీన్, ఆముద లక్ష్మణ్,పున్న అమరేందర్,ఏ పరమేశ, కొమ్ము రామస్వామి, గొరిగే శేఖర్,బండ లింగస్వామి,మోటే మహేష్,కేశవదాస్ వెంకటేష్,బొడ్డు శంకరయ్య,ఎండి. మన్సూర్ అలీ,ఎండి. అజార్,హరిబాబు,కొండ శేఖర్ గౌడ్,మహమ్మద్ రిజ్వాన్,మిర్జా ఈనాయకతుల బేగ్, చిర్రబోయిన నవీన్, గంగాపురం శంకర్, సహదేవ కక్కిరేని రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధికి పెద్దపీట

**రూ.1,648 కోట్లతో సాగునీటి ప్రాజెక్టు పనులు.- 53 వేల ఎకరాలకు కృష్ణా జలాలు.**

**సూర్యాపేట మార్కెట్ యార్డుకు 3.80 కోట్లతో కొత్త హంగులు.**

**రైతులకు రూ.5 కే భోజనం అభినందనీయం. - మామిడి మార్కెట్‌కు 10 ఎకరాల స్థలం కేటాయిస్తాం.**

**పాలకవీడులో రూ.1.43 కోట్లతో పీహెచ్‌సీ భవనం ప్రారంభం.**

**జాన్‌పహాడ్ లిఫ్ట్ ఇరిగేషన్‌తో 10 వేల ఎకరాలకు సాగునీరు.**

**రాష్ట్ర నీటిపారుదల, ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి.**



**సూర్యాపేట బ్యూరో (మీడియా టుడే):**
జిల్లా వ్యాప్తంగా సాగునీరు, రహదారులు, వ్యవసాయ మార్కెట్లు, వైద్యం, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాష్ట్ర నీటిపారుదల, ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. రైతుల సంక్షేమంతో పాటు ప్రతి గ్రామానికి మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. చింతలపాలెం మండలం పాత వెల్లటూరు వద్ద రూ.1,648 కోట్లతో చేపడుతున్న మహాత్మా గాంధీ ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులను మంత్రి పరిశీలించారు. ఈ ప్రాజెక్టు ద్వారా 53 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని తెలిపారు. మట్టంపల్లి, మేళ్లచెరువు, చింతలపాలెం మండలాల్లోని 23 గ్రామాలకు ప్రయోజనం కలుగుతుందని చెప్పారు. డిసెంబర్ నాటికి పంప్‌హౌస్, రూఫ్‌టాప్ లెవెల్ పనులు పూర్తి చేసి త్వరగా సాగునీరు అందించాలని అధికారులను ఆదేశించారు. కృష్ణా జలాలతో హుజూర్‌నగర్ నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. అడ్లూరు ఆర్‌అండ్‌ఆర్ సెంటర్‌లో రూ.23 కోట్లతో మేళ్లచెరువు నుంచి చింతిర్యాల వరకు నిర్మించనున్న డబుల్ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. రేబల్లెలో రూ.20 లక్షలతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనం, రూ.10 లక్షలతో నిర్మించిన మహిళా శక్తి భవనాన్ని ప్రారంభించారు .మహిళలు ప్రభుత్వం అందిస్తున్న వడ్డీలేని రుణాలను సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి పొందాలని సూచించారు. మట్టంపల్లి మండలం అల్లీపురంలో రూ.12 కోట్లతో అమరవరం నుంచి కొత్తతండా వరకు డబుల్ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. పాలకవీడు మండల కేంద్రంలో రూ.1.43 కోట్లతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. పాలకవీడు మండల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, సాగు, తాగునీటితో పాటు రహదారులు, విద్య, వైద్య రంగాల్లో మౌలిక వసతులను బలోపేతం చేస్తున్నామని తెలిపారు. పాలకవీడు ప్రజలపై తనకు ప్రత్యేక అభిమానం ఉందని, అభివృద్ధి పనుల్లో మండలానికి ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. రూ.600 కోట్లతో చేపట్టిన జవహర్ జాన్‌పహాడ్ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం పూర్తయితే సుమారు 10 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని మంత్రి తెలిపారు. హుజూర్‌నగర్ నియోజకవర్గానికి రెండు విడతల్లో 5 వేల ఇళ్లు మంజూరయ్యాయని, ఇళ్ల కేటాయింపులో పారదర్శకత పాటిస్తామని చెప్పారు. అవసరం లేని ప్రాంతాల్లోని ఇళ్ల కోటాను అవసరం ఉన్న ప్రాంతాలకు మళ్లిస్తామని తెలిపారు. గుడుగుంట్లపాలెం--సింగారం--ఎల్లాపురం స్టేజీ వరకు 8 కిలోమీటర్ల రహదారి అభివృద్ధికి రూ.18 కోట్లతో చేపట్టే పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఇందులో రెండు కిలోమీటర్లు సీసీ రోడ్డు, ఆరు కిలోమీటర్లు డాంబర్ డబుల్ రోడ్డుగా నిర్మించనున్నట్లు తెలిపారు. పనులను ఎనిమిది నెలల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎల్లాపురం అభివృద్ధికి ఇప్పటికే రూ.3.20 కోట్లతో సబ్‌స్టేషన్ పనులు ప్రారంభించామని చెప్పారు. సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో రూ.3.80 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. మార్కెట్‌లో షెడ్లు, పశువులు వాహనాల్లో ఎక్కేందుకు ర్యాంపు, షాపింగ్ కాంప్లెక్స్, సోలార్ వ్యవస్థ, గోడౌన్ నిర్మాణం వంటి మౌలిక వసతులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రైతులకు ఉదయం టిఫిన్, మధ్యాహ్నం రూ.5కే భోజనం అందిస్తున్న మార్కెట్ కమిటీని మంత్రి అభినందించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ఆధ్వర్యంలో మార్కెట్‌లో మంచి మార్పు వచ్చిందని మంత్రి ప్రశంసించారు. రైతుల కోసం చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమన్నారు. మామిడి మార్కెట్ ఏర్పాటుకు 10 ఎకరాల స్థలం కేటాయించాలని కలెక్టర్‌ను ఆదేశించారు. మార్కెట్ అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని తెలిపారు. సూర్యాపేట కలెక్టరేట్‌లో స్మార్ట్ రేషన్ కార్డులు, కారుణ్య నియామక పత్రాల పంపిణీ కార్యక్రమాల్లోనూ పాల్గొన్నారు. జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్, ఎస్పీ కె.నరసింహ,ఎమ్మెల్యేలు ఉత్తం పద్మావతి, మందుల సామెల్,నాయకులు చెవిటి వెంకన్న, మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత, డిసిసి గుడిపాటి నరసయ్య, ఏసీసీ సభ్యులు సర్వోత్తమ్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, మార్కెట్ సెక్రటరీ ఫసి యుద్దీన్ (ముక్రం), వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చివరి ఆయకట్టు భూములకు సాగునీరు అందించాలి

**ప్రతి నీటి బొట్టు ను పొడిచి పట్టాలి - వీటిని వృధా చేయొద్దు.**

**డి 8 కెనాల్ ను పరిశీలించిన మంత్రి జూపల్లి కృష్ణారావు.**



**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 20):**
చివరి ఆయకట్టు భూములకు సాగునీరు అందించాలని కాలువలు డిస్ట్రిబ్యూటర్లకు నీతి విడుదలపై ఆరా తీసి ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టాలని నేటి వృధా చేయొద్దని, డి8 కెనాల్ ను గురువారం మంత్రి జూపల్లి కృష్ణారావు పరిశీలించారు. నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన డి8 కెనాల్ పరిధిలోని కాల్వలను గురువారం రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు బైక్ పై తిరుగుతూ స్వయంగా పరిశీలించారు. నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి సమీపంలో ప్రధాన కాలువ నుంచి సాకల్ పల్లి మీదుగా గోపాల్పేట, రేమద్దుల, సింగయపల్లి తుర్కపల్లి గోపులాపురం, ప్రాంతాలలోని కాలువలను సందర్శించి నేటి ప్రవాహం కాలువ పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా కాలువలు, డిస్ట్రిబ్యూటర్లకు విడుదల అవుతున్న నీరు ఆయకట్టు పరిస్థితిపై సాగునీటి పార్థుల శాఖ అధికారులను మంత్రి జూపల్లి కృష్ణారావు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా కార్యకర్త చివరి భూముల వరకు సాగునూరు చేరుతున్న తీరుపై వివరాలను అడిగి సేకరించారు. ప్రభావంతో నీటి లభ్యతపై అప్రమత్తంగా ఉండాల్సిన పరిస్థితి ఉందని మంత్రి పేర్కొన్నారు. అందుబాటులో ఉన్న ప్రతి నీటి బొట్టు సాగునీరు పొదుపుగా వినియోగించుకోవాలని సాగునీరు వృధా కాకుండా కట్టుదిట్టమైన చర్యలు చూసుకోవాలని అధికారులకు సూచించారు. కాల్వలో డిస్ట్రిబ్యూటర్లలో నేటి ప్రవాహం విడుదల ఆయా కట్టు పరిస్థితి పై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని మంత్రి సూచించారు. పరిమితంగా ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించి సాధ్యమైనంత సాగు విస్తీర్ణానికి సాగునీరు అందేలా ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. నేటి ప్రవాహం విడుదల ఆయకట్టు పరిస్థితిపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని మంత్రి స్పెషల్ చేశారు. ఎక్కడైనా నీరు వృధా అవుతున్న కాలువలకు నష్టం జరిగిన వెంటనే స్పందించి మరమ్మతులు చేపట్టాలని సూచించారు. సక్రమంగా మీరు చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మంత్రి వెంట వనపర్తి జిల్లా గ్రంథాలయం చైర్మన్ గోవర్ధన్, కోడేరు మాజీ ఎంపీపీ రామ్మోహన్రావు, సాగునీటి పారుదల శాఖ అధికారులు తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేసే నాయకుడికే డీసీసీ అధ్యక్ష పదవి

**- ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి**




**నారాయణఖేడ్, ఆగస్టు 20**
: కాంగ్రెస్ పార్టీ సమన్వయంతో పాటు క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్న సమర్థవంతమైన నాయకుడికే సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్ష పదవి ఇవ్వాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. డీసీసీ అధ్యక్షుడి నియామక ప్రక్రియలో భాగంగా గురువారం నారాయణఖేడ్ పట్టణంలోని మహా ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల అభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఏఐసీసీ పరిశీలకులు దీపక్ రాథోడ్, టీపీసీసీ పరిశీలకులు దుద్దిళ్ల శ్రీనుబాబు, రియాజ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పరిశీలకులు నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, మండల అధ్యక్షులు, అనుబంధ సంఘాల బాధ్యులు, సీనియర్ నాయకులు, ముఖ్య కార్యకర్తలతో సమావేశమై డీసీసీ అధ్యక్ష పదవికి సంబంధించి వారి అభిప్రాయాలను సేకరించారు. క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేస్తూ, కార్యకర్తలకు అందుబాటులో ఉండే నాయకుడిని డీసీసీ అధ్యక్షుడిగా ఎంపిక చేయాలని పలువురు నాయకులు అభిప్రాయపడ్డారు. సేకరించినఅభిప్రాయాలు, సూచనలను పార్టీ అధిష్టానానికి నివేదిస్తామని పరిశీలకులు తెలిపారు. పార్టీ శ్రేణుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని ఏకాభిప్రాయంతో త్వరలోనే డీసీసీ అధ్యక్షుడి ఎంపికపై తుది నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. అనంతరం సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే సంజీవరెడ్డి, ఏఐసీసీ పరిశీలకులు దీపక్ రాథోడ్, టీపీసీసీ పరిశీలకులు దుద్దిళ్ల శ్రీనుబాబు, రియాజ్, మున్సిపల్ చైర్మన్ నగేష్ కుమార్ శేట్కర్ పాల్గొన్నారు. లఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, మండల స్థాయి అధ్యక్షులు, సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, మహిళా కాంగ్రెస్ ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అక్రమ మట్టి దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా

# ప్రశ్నించిన విలేకరులపైనే బరితెగింపు

**అనుమతులు లేని మట్టి దందా ఖాళీ అవుతున్న ఖజానా.**

**దెబ్బతింటున్న రోడ్లు.. కాలుష్యంతో అతలాకుతల మవుతున్న పర్యావరణం.**



**సూర్యాపేట మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్: ఆగస్టు 20.**
సూర్యాపేటలో అధికారిక అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా మట్టిని తరలిస్తూ ప్రభుత్వ ఖజానాకు గండికొడుతున్న మాఫియా అంతు చూసేందుకు పాత్రికేయులు కదిలారు. రెక్యా నాయక్ తండాలో జరుగుతున్న అక్రమ తవ్వకాలను ప్రశ్నించిన విలేకరులపైనే మట్టి మాఫియా మూకలు అసభ్య పదజాలంతో దూషించి డబ్బులు డిమాండ్ చేశారంటూ దిగజారి దుష్ప్రచారం చేయడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ దౌర్జన్యకాండపై ఆగ్రహం వ్యక్తం చేసిన పాత్రికేయులు మైనింగ్ కార్యాలయంలో ఈరోజు అధికారులకు ఘాటుగా వినతిపత్రం అందజేశారు.

**నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు:**
మైనింగ్ అధికారులు విలేకరులపై దౌర్జన్యం మరియు అక్రమ మట్టి దందాపై అధికారులు ఎట్టకేలకు స్పందించారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా మట్టిని తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న అక్రమార్కులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని మైనింగ్ అధికారులు స్పష్టం చేశారు. నిబంధనలను ఉల్లంఘిస్తే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదనీ తేల్చి చెప్పారు. రాత్రి వేళల్లో తనిఖీలు ముమ్మరం చేసి అక్రమంగా తరలిస్తున్న వాహనాలను సీజ్ చేస్తాం . అని వారు హెచ్చరించారు. ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టి, ప్రశ్నించిన వారిపైనే బురదజల్లుతున్న ఈ ముఠా భరతం పట్టాలని పలువురు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలించడం వల్ల ప్రభుత్వానికి రావాల్సిన రాయల్టీ మరియు రెవెన్యూ ఆదాయానికి భారీగా గండి పడుతుంది... అంతే కాకుండా దీనివల్ల ప్రభుత్వ ధనం దుర్వినియోగం కావడంతో పాటు, సహజ వనరులు హరించిపోయి పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని ప్రకృతి ప్రేమికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అటువంటి అక్రమ రవాణాపై అధికారులు మరింత నిఘా పెట్టి, పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని, అదేవిధంగా రోడ్లు ధ్వంసం కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ప్రజలు మరోసారి గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వాన్ని మోసం చేస్తూ, ప్రశ్నించిన వారిపైనే అబద్ధాలు ప్రచారం చేస్తున్న ఈ అక్రమార్కుల ఆట కట్టించి కఠినంగా శిక్షించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# అచ్చంపేట ఆర్టీసీ డిపో నుండి అరుణాచలం క్షేత్రానికి ప్రత్యేక బస్సు.

**మీడియా టుడే అచ్చంపేట (ఆగస్టు 20):**



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట ఆర్టీసీ డిపో నుండి బుధవారం రాత్రి అచ్చంపేట నుంచి అరుణాచలం క్షేత్రానికి ఆర్టిసి డిపో మేనేజర్ ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు. స్పెషల్ టూర్ ప్యాకేజీ తో ఏర్పాటు చేసిన సూపర్ లగ్జరీ బస్సులు ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ మూడు రోజులపాటు ఈ యాత్ర కొనసాగుతుందని, కానిపాకం, గోల్డెన్ టెంపుల్, అరుణాచలం, గిరి ప్రదక్షణ, భక్తుల దర్శనానికి అవకాశం కల్పించామని తెలిపారు. భక్తులకు తక్కువ ఖర్చుతో ప్రత్యేక టూర్ ప్యాకేజీని ఏర్పాటు చేశామన్నారు. ఏ టూర్ ప్యాకేజ్ ని డిపో పరిధిలోని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### శంకరాజుపల్లిలో బాధిత కుటుంబానికి 'మా చేయూత ఫౌండేషన్'

# ఆర్థిక సాయం, బియ్యం పంపిణీ



ఆగష్టు20(మీడియా టుడే)

ఏటూరునాగారం మండలం లోని శంకరాజుపల్లిగ్రామానికి చెందిన ఆత్మూరి ఏలీయా గారి కుమారుడు ఆత్మూరి సందీప్ ఇటీవల అకాల మరణం చెందడం పట్ల 'మా చేయూత ఫౌండేషన్' ప్రతినిధులు తీవ్ర దిగ్భ్రాంతిని, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. సందీప్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారు ఆకాంక్షించారు. అత్యంత కష్టసమయంలో ఉన్న ఆ కుటుంబాన్ని మానవతా దృక్పథంతో ఆదుకోవాలనే ఉద్దేశంతో, 'మా చేయూత ఫౌండేషన్' తరఫున బాధిత కుటుంబానికి ?1500/- నగదు ఆర్థిక సహాయంతో పాటు 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడమే తమ ఫౌండేషన్ యొక్క ముఖ్య లక్ష్యమని ఈ సందర్భంగా నిర్వాహకులు తెలిపారు. ఈ సేవా కార్యక్రమంలో చేయూత సంస్థ ప్రతినిధులు దేవులపల్లి సమ్మయ్య, తీగల క్రాంతి, అంతటి సంతోష్, అల్లంల రాజశేఖర్, అనుము రమేష్, అల్లంల చంటి, నూకల లక్ష్మీనారాయణ, తీగల వినోద్, ఎరవేణి నాగేష్, ఆత్మూరి రాంబాబు, ఆత్మూరి వెంకటేష్, ఆత్మూరి బిక్షపతి మరియు గ్రామ యువకులు, సంస్థ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పారు

## మున్సిపల్ కమిషనర్ కి ఏఐటీయూసీ జిల్లా సమితి ఆధ్వర్యంలో వినతి పత్రం

### ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి, మారేడు శివశంకర్

**మీడియా టుడే అచ్చంపేట (ఆగస్టు 20):** నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మున్సిపల్ కమిషనర్ మురళి కి తెలంగాణ మున్సిపల్ అండ్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అచ్చంపేట తాలూకా సమితి ఆధ్వర్యంలో గురువారం సిడిఎంఏ కమిషనర్ సర్క్యులర్ జారీ చేశారు, ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ మాట్లాడుతూ కార్మికులకు వారాంతపు సెలవులు, నెలసరి సెలవులు, క్యాజు వాల్ సెలవులు, ఇయర్ సెలవులు, పిఎఫ్, ఈఎస్ఐ కార్మికులకు పకడ్బందీగా అమలు చేయాలని నగరాన్ని శుభ్రం చేసే కార్మికులు బాగుంటేనే నగరం బాగుంటుందని, తదితర అంశాల మీద కార్మికులు, మున్సిపాలిటీ పరిధిలో పనిచేసే అందరికీ వేతనాలు పెంచాలని వివిధ సమస్యలపై మున్సిపల్ కమిషనర్ కి వివరించారు మున్సిపల్ కమిషనర్ మురళి సానుకూలంగా స్పందించి పకడ్బందీగా అమలు చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి మాడుగుల నరసింహ, ఏఐటీయూసీ నాగర్ కర్నూల్ పట్టణ నాయకులు వంకేశ్వరం శ్రీనివాసులు, కొత్త రామస్వామి, ఈర్ల హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు,




## సాగర్ఎడమ కాలువకు త్రాగునీరు వెంటనే విడుదల చేయాలి

### బిఆర్ఎస్ ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోతు సందీప్ నాయక్

**గరిడేపల్లి మీడియా టుడే ఆగస్టు 20:** మండల కేంద్రంలో ఉన్న తహసిల్దార్ కార్యాలయంలో ఈరోజు మండల తహసీల్దార్ స్రవంతి గారికి సాగర్ ఎడమ కాలువ కింద త్రాగునీరు వెంటనే విడుదల చేయాలని కోరుతూ బిఆర్ఎస్ పార్టీ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోతు సందీప్ నాయక్ గార కుంట తండా గ్రామ శాఖ అధ్యక్షులు నరేందర్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామ రైతులతో కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది సాగర్ ఎడమ కాలువ కింద ఈ ప్రాంత గ్రామాలలో



తాగునీటి కొరకు నీటిని విడుదల చేసి చెరువులు నింపాలనిపశువుల కొరకు తాగునీటిని వెంటనే విడుదల చేయాలని గారకుంట తండ గ్రామ రైతులుతో కలిసి వినతి పత్రం ఇచ్చారు అదేవిధంగా ఈ ప్రాంత రైతుల సౌకర్యార్థం కొరకు నెలకు పది టీఎంసీలు చొప్పున మూడు నెలల పాటు 30 టీఎంసీలు సాగర్ ఎడమ కాలువ కింద విడుదల చేయాలని వారు అన్నారు సాగర్ ఎడమ కాలువ కింద త్రాగునీరు ఇవ్వని పక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గిరిజన సంఘ ఆధ్వర్యంలో అనేక రకమైన ధర్నాలు రాస్తారోకలు నిర్వహించి పెద్ద ఎత్తున ఆందోళనలు చేసి అసెంబ్లీ కూడా ముట్టడి చేస్తామని వారు అన్నారు తక్షణమే సాగర్ ఎడమ కాలువ కింద త్రాగునీటి అవసరాల కొరకు నీటిని విడుదల చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో గార కుంట తండా గ్రామ శాఖ అధ్యక్షులు నరేందర్ నాయక్ మాజీ నీటి సంఘం డైరెక్టర్ వెంకట్రాం నాయక్ గ్రామ రైతులు పుల్ సింగ్ నాయక్ గాయకుడు నరసింహలాలు నాయక్ రత్తి రామ్ నాయక్ సైదా నాయక్ లింగ నాయక్ కాలా నాయక్ మహిళా రైతులు మంగతి నాగమ్మ వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు

## విద్యా, వైద్య, అంగన్‌వాడీ కేంద్రాల్లో సబ్ కలెక్టర్ తనిఖీలు

### - విద్యార్థుల వసతి, భోజనం, పరిశుభ్రతపై ఆరా

**మణుగూరు,ఆగస్టు 20(మీడియా టుడే)** విద్యాసంస్థలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ వైద్యశాలలో ప్రజలకు, విద్యార్థులకు, చిన్నారులకు అందుతున్న సేవలు, వసతులు, పరిశుభ్రత, పనితీరును పరిశీలించేందుకు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట తెలిపారు. గురువారం మణుగూరులోని శివలింగాపురం బాల సదనం చిన్నారుల గృహాన్ని సబ్ కలెక్టర్ సందర్శించారు. అక్కడి వసతి గదులు, వంటగది, మరుగుదొడ్లు, భోజనశాలను పరిశీలించారు. భోజనశాలలో తగినన్ని బల్లలు, కుర్చీలు లేకపోవడాన్ని గుర్తించి, అదే రోజు అవసరమైన భోజన బల్లలు, కుర్చీలు, ట్యూబ్‌లైట్లు, ఫ్యాన్లు సమకూర్చేందుకు చర్యలు తీసుకోవాలని మణుగూరు మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్‌ను ఆదేశించారు. అనంతరం శివలింగాపురంలోని ఎంపీయూపీఎస్ పాఠశాలను తనిఖీ చేసిన సబ్ కలెక్టర్ తరగతి గదులు, గ్రంథాలయం, మరుగుదొడ్లను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యసన స్థాయి, పాఠశాలలోని వాతావరణం, అందుతున్న సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. తదుపరి అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారులకు అందుతున్న సౌకర్యాలు, పౌష్టికాహారం, బాలామృతం లభ్యతను పరిశీలించారు. చిన్నారులకు ప్రభుత్వం నిర్దేశించిన విధంగా పౌష్టికాహారం అందేలా చూడాలని సూచించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన సబ్ కలెక్టర్ వార్డుల్లో పరిశుభ్రత, రోగులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు. ఫార్మసీలో మందుల నిల్వలు, గడువు తేదీలు, స్టాక్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని మరుగుదొడ్లను కూడా పరిశీలించి పరిశుభ్రతపై సూచనలు చేశారు. ప్రభుత్వ సంస్థల్లో ప్రజలకు అందుతున్న సేవల్లో నాణ్యత, పారిశుద్ధ్యం, మౌలిక వసతులపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని సబ్ కలెక్టర్ సూచించారు. ఈ తనిఖీల్లో మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్, వార్డెన్, అంగన్‌వాడీ సిబ్బంది, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



### ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ సన్నద్ధతకు

# ప్రత్యేక వెసులుబాటు కల్పించాలి

### రోజుకు రెండు గంటల ముందుగా విధుల నుంచి మినహాయింపు ఇవ్వాలి

### పీఆర్‌టీయూ తెలంగాణ జిల్లా నాయకుల విజ్ఞప్తి



**మీడియా టుడే నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (ఆగస్టు 20):** సెప్టెంబర్‌లో నిర్వహించనున్న 2026 ఇన్ సర్వీస్ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్)కు హాజరయ్యే ఉపాధ్యాయులకు పరీక్షా సన్నద్ధత కోసం ప్రత్యేక వెసులుబాటు కల్పించాలని పీఆర్‌టీయూ తెలంగాణ నాగర్‌కర్నూల్ జిల్లా నాయకులు కోరారు. జిల్లాలోని పలువురు ఎస్‌జీటీలు, లాంగ్వేజ్ పండిట్లు, స్కూల్ అసిస్టెంట్లు, వివిధ సబ్జెక్టులకు చెందిన ఉపాధ్యాయులు ఇన్ సర్వీస్ టెట్ పరీక్షకు హాజరుకా నున్నారని పీఆర్‌టీయూ తెలంగాణ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. సాయి రెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షులు సమరసింహారెడ్డి, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ శివరామకృష్ణ గౌడ్ తెలిపారు. ఉపాధ్యాయులు ప్రతిరోజూ పాఠశాలల్లో తమ బోధనా విధులను నిర్వర్తించడంతో పాటు టెట్ పరీక్షకు సిద్ధం కావాల్సి వస్తోందన్నారు. దీంతో పరీక్షకు సమగ్రంగా సన్నద్ధం కావడానికి తగినంత సమయం లభించడం లేదని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల వృత్తిపరమైన పురోగతికి టెట్ పరీక్ష కీలకమైనందున, పరీక్షకు సన్నద్ధం కావడానికి అవసరమైన సమయం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నేపథ్యంలో ఆగస్టు 20వ తేదీ నుంచి టెట్ పరీక్షలు పూర్తయ్యే వరకు, ప్రతిరోజూ పాఠశాలల నిర్ణీత పని వేళలు ముగియడానికి రెండు గంటల ముందుగా టెట్ పరీక్షకు హాజరయ్యే అర్హత కలిగిన ఉపాధ్యాయులను విధుల నుంచి మినహాయించి ఇంటికి వెళ్లేందుకు అనుమతిం చాలని వారు కోరారు. ఈ సమయాన్ని ఉపాధ్యాయులు పరీక్షా సన్నద్ధతకు వినియోగించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు ఇప్పటికే పాఠశాలల్లో తమ బాధ్యతలను నిర్వర్తిస్తున్నందున, వారి వృత్తి అభివృద్ధికి ఉపయోగపడే టెట్ పరీక్ష విషయంలో ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయుల భవిష్యత్ వృత్తి పురోగతి, టెట్ పరీక్ష ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని నాగర్‌కర్నూల్ జిల్లా విద్యాధికారి సానుకూలంగా స్పందించి, సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేయాలని పీఆర్‌టీయూ తెలంగాణ జిల్లా నాయకులు కోరారు. ఉపాధ్యాయులకు రోజుకు రెండు గంటల ప్రత్యేక వెసులుబాటు కల్పిస్తే వారు ఒత్తిడి లేకుండా టెట్ కు మెరుగ్గా సిద్ధమై, మంచి ఫలితాలు సాధించేందుకు అవకాశం ఉంటుందని వారు పేర్కొన్నారు.

# సీఎంఆర్ గడువులోగా ఇవ్వాలి

### యాక్షన్ ప్యాడీ బకాయిలు చెల్లించని మిల్లర్లపై కఠిన చర్యలు

### జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

### పౌరసరఫరాల శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష

**రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్ : మీడియా టుడే , ఆగస్టు 20**
గత మూడు సీజన్లకు సంబంధించిన సీఎంఆర్ డెలివరీ గడువులోగా అందించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సీఎంఆర్ డెలివరీ, యాక్షన్ ప్యాడీ బకాయిల చెల్లింపు, ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోళ్ల ఏర్పాట్లు తదితర అంశాలపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, పౌరసరఫరాల శాఖ అధికారుల తో కలిసి గురువారం సమీక్ష సమావేశంనిర్వహించారు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. జిల్లాలోని రైస్ మిల్లర్లు గత మూడు సీజన్ల సీఎంఆర్ డెలివరీ గడువులోగా అందించాలని ఆదేశించారు. గతంలోని యాక్షన్ ప్యాడీ బకాయిలు గడువులోగా చెల్లించాలని సూచించారు. సకాలంలో బకాయిలు చెల్లించని రైస్ మిల్లులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు సంబంధించి చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు కలెక్టర్ సలహాలు సూచనలు చేశారు. ఈసమీక్ష సమావేశంలో పౌర సరఫరాల శాఖ అధికారి బుచ్చిబాబు, పౌర సరఫరాల శాఖ మేనేజర్ గోపాల్ తదితరులు ఉన్నారు.

## పెద్ది విగ్రహం విషయంలో రాజకీయ రాద్ధాంతం వద్దు

### అనుమతులతో విగ్రహం ఏర్పాటు చేసుకుంటే ఎలాంటి ఇబ్బందులు లేవు

### పెద్ది పేరుతో చిల్లర రాజకీయాలు చేస్తే ప్రజలే బుద్ధి చెబుతారు

### తలా కొంత డబ్బులు వేసుకొని పెద్ది కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం: టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్




**నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఆగష్టు 20(మీడియా టుడే న్యూస్ )**
నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, కాంగ్రెస్ నాయకులపై బీఆర్ఎస్ నాయకులు చిల్లర రాజకీయాలు చేయడం సరికాదని టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ అన్నారు. గురువారం నర్సంపేటలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దివంగత మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ ఉద్యమ నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డికి అనారోగ్యం కలిగిన సమయంలో మెరుగైన వైద్యం కోసం హనుమకొండ నుంచి హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రికి తరలించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేసిందని తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డితో పాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు హైదరాబాద్‌లో పెద్ది కుటుంబ సభ్యులను పరామర్శించారని గుర్తు చేశారు. అనంతరం పెద్ది సుదర్శన్ రెడ్డి మృతి చెందడంతో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారని పేర్కొన్నారు. అయినప్పటికీ కొందరు చోటామోటా నాయకులు తమ రాజకీయ గుర్తింపు కోసం పెద్ది విగ్రహం తొలగింపు అంశాన్ని రాజకీయంగా వాడుకుంటున్నారని రామానంద్ ఆరోపించారు. విగ్రహం తొలగింపుతో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి ఎలాంటి సంబంధం లేదని, అది అధికారుల నిర్ణయమని అన్నారు. విగ్రహాన్ని ఏర్పాటు చేయాలంటే నిబంధనల ప్రకారం అనుమతులు తీసుకోవాలని సూచించారు. అనుమతులు తీసుకుని విగ్రహం ఏర్పాటు చేసుకుంటే ఎలాంటి ఇబ్బందులు ఉండవని తెలిపారు. అనుమతులు లేకుండా విగ్రహాన్ని ఏర్పాటు చేసి అనంతరం ఎమ్మెల్యే దిష్టిబొమ్మలు దహనం చేయడం, శవయాత్రలు నిర్వహించడం సరైన పద్ధతి కాదన్నారు. బీఆర్ఎస్ నాయకులకు చేతకాకపోతే తమకు చెప్పాలని, తామంతా కలిసి తలా కొంత డబ్బులు వేసుకొని పెద్ది సుదర్శన్ రెడ్డి కాంస్య విగ్రహాన్ని ప్రధాన రహదారిపై ఏర్పాటు చేస్తామని అన్నారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ పాలనలో స్థానికంగా జరిగిన అక్రమాల చిట్టాను ఒక్కొక్కటిగా బయటకు తీస్తామని రామానంద్ హెచ్చరించారు. నీచ రాజకీయాలకు పాల్పడితే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు.

## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలను అమలు చేయాలని టిఆర్ఎస్ మహా ధర్నా.



**మీడియా టుడే నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (ఆగస్టు 20):** గతంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలోని గాంధీ పార్క్ లో టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ధర్నా చేపట్టారు. ధర్నాకు ముందుగా మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో మహిళలతో పెద్ద ఎత్తున భారీ ర్యాలీ నిర్వహిస్తూ ఆర్డీవో కార్యాలయం వద్దకు చేరుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ధర్నా చేపట్టిన అనంతరం ఆర్డీవో అర్చనకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం సమర్పించారు అనంతరం మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ. నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని, సంక్షేమ పథకాలు అమలు చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. కెసిఆర్ హయాంలో 14. 50 లక్షల మంది ఆడపడుచుల పెళ్లిళ్లకు కళ్యాణ లక్ష్మి ద్వారా ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు. కళ్యాణ లక్ష్మి పథకం అమలుపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, ఆరోపించారు. టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం పై ఒత్తిడి ఆందోళన వల్లే ప్రభుత్వం స్పందించిందని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం తొలి క్యాబినెట్ లోనే 42 సంక్షేమ పథకాలకు ఆమోదం తెలిపిందని ప్రస్తుత ప్రభుత్వం వాటిని ఒక్కొక్కటిగా తొలగించేందుకు ప్రయత్నిస్తుందని ఆరోపించారు. తాను నాగర్కర్నూల్ నియోజకవర్గాన్ని విడిచి వెళుతున్నట్లు కొందరు చేస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని పార్టీ కార్యకర్తలను కోరారు. నేను నాగర్ కర్నూల్ జిల్లాను కందనూరు కుటుంబాన్ని విడిచి పెట్టానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ప్రస్తుత ఎమ్మెల్యే పార్టీలను చూసే సంతకాలు పెడుతున్నారని ఆరోపించారు. కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకాలను పూర్తిస్థాయిలో కొనసాగించాలని, లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బాధ్యతల స్వీకరణ



**మేడిపల్లి-మీడియా టుడే-ఆగస్టు 20:**
మేడిపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన ప్రిన్సిపాల్‌గా కొంక వేణు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు, సిబ్బంది ఆయనను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కళాశాల సమగ్ర అభివృద్ధికి, విద్యార్థుల ఉత్తమ ఫలితాల సాధనకు నిరంతరం కృషి చేస్తానని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపన్యాసకులు సాయికృష్ణ, రాంబాబు, అనీష్, రాజు, విశ్వప్రసాద్, లక్ష్మణ్, జ్ఞానేశ్వర్, నాగేశ్వరి, అరుణ్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లి దేవాలయానికి భూమి పూజ



రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 20:
రాయికల్ పట్టణంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో గురువారం పెద్దమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికీ భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి, మాజీ జడ్పి చైర్పర్సన్ దావ వసంత సురేష్ లు పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముదిరాజ్ సంఘ సభ్యులు జీవన్ రెడ్డిని, వసంతను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కట్కం రవి, కమిషనర్ మనోహర్ గౌడ్, కౌన్సిలర్ బత్తిని మహేశ్వరి నాగరాజు, మారంపల్లి రాణి సాయి కుమార్, తురగ శ్రీధర్ రెడ్డి, బర్కం మల్లేష్, గోపి రాజిరెడ్డి, బత్తిని భూమయ్య, కొయ్యడి మహిపాల్, కునారపు భూమేష్, వేముల రాము, నల్లాల స్వామి, గుమ్మడి సంతోష్, సుధీర్, హరీష్ రావు, మండ రవి, మ్యాకల రమేష్, కడకుంట నరేష్, గడ్డం గంగారెడ్డి, సోహెల్, మహేందర్, రాజీవ్, సాగర్, మంజూరు ఖాన్, రాజేందర్ గౌడ్, అది రెడ్డి, లక్ష్మణ్, రాంప్రసాద్, మహేందర్, ఏనుగంటి రవి, కడతల లక్ష్మీనారాయణ, సుధాకర్, గంగారెడ్డి బొమ్మకంటి నవీన్, గంగాధర్, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక భారతావనికి పునాదులు వేసిన ఘనత రాజీవ్ గాంధీదే



**రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 20:**
ఆధునిక భారతావనికి పునాదులు వేసిన ఘనత రాజీవ్ గాంధీదేనని కాంగ్రెస్ మండల అధ్యక్షులు రవీందర్ రావు అన్నారు. రాయికల్ పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద దివంగత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఓటు వేసే వయస్సును 21నుండి18 సంవత్సరాలకు తగ్గించింది రాజీవ్ గాంధీ అన్నారు. ఐటీ పితామహుడు అతిపిన్న వయసులోనే భారతదేశాన్ని అగ్రరాజ్యాల సరసన నిలబెట్టిన గొప్ప యోధుడు, ఆధునిక భారతవానికి పునాదులు వేసి అణగారిన బతుకుల్లో వెలుగులు నింపి తుది శ్వాస వరకు దేశం కోసమే బతికిన మహానేత రాజీవ్ గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి, సింగిల్విండో చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, కౌన్సిలర్ పల్లికొండ గంగాధర్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు వాసం రాజేందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు, హనుమాన్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్, జిల్లా ఎస్టి సెల్ అధ్యక్షులు లౌవుడియా సురేందర్, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ బొద్దుల శివ, నాయకులు కోల శ్రీనివాస్, తంగేళ్ల రమేష్, పడిగెల రవీందర్, గన్నె రాజారెడ్డి, అచ్యుతరావు, బాపురపు నర్సయ్య, పిప్పోజి మహేందర్ బాబు, మున్ను, సుధావేణి మురళి, మరిపెల్లి శ్రీనివాస్, కటుకం రాజేశం, సామల్ల వేణు, మోహన్ రెడ్డి, లింగన్న, ఆరె శీను, కృష్ణ, భూమేష్, దీపక్, అనుమండ్ల చంద్ర తేజ, కాసవేని రాజేష్, జలపతి, పడిగెల నరసింహ, కొత్తపెల్లి అరవింద్, కటుకం సాయి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాలో అంతరాయం

రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 20:
రాయికల్ పట్టణంలో 11కేవీ కొత్త లైన్ పనుల దృష్ట్యా శుక్రవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు జగిత్యాల రోడ్ నుండి బస్టాండ్ వరకు...శివాజీ విగ్రహం నుండి భీమన్న గుడి మైతాపూర్ రోడ్ వరకు... బస్టాండ్ నుండి వడ్డెర కాలనీ షాదిఖానా ప్రభుత్వ ఆసుపత్రి వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఏఈ నవీన్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని కోరారు.

# పాఠశాలకు మైక్ సెట్ అందజేత

## విద్యార్థుల సౌకర్యానికి లయన్స్ క్లబ్ స్నేహ గజ్వేల్ చేయూత

**జగదేవ్ పూర్ : ఆగష్టు 20, (మీడియా టుడే)**
జగదేవ్‌పూర్: వెంకటాపూర్ బి.జి. గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు లయన్స్ క్లబ్ స్నేహ గజ్వేల్ ఆధ్వర్యంలో మైక్ సెట్‌ను పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ పరమేశ్వర్ ముఖ్య అతిథిగా హాజరై మైక్ సెట్‌ను అందజేశారు.పాఠశాలలో నిర్వహించే విద్యా, సాంస్కృతిక కార్యక్రమాలకు మైక్ సెట్ ఎంతో ఉపయోగపడుతుందని సర్పంచ్ తెలిపారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి లయన్స్ క్లబ్ చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు .కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు కుమారస్వామి, పరమేశ్వర్ చారి, మల్లేష్, భాస్కర్, ప్రధానోపాధ్యాయుడు బొద్దు నాయక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# కార్మికులకు పెట్రోల్ సౌకర్యం పునరుద్ధరించాలి

## - గ్యాస్ బుకింగ్ 21 రోజులకే కల్పించాలి: ఏఐటియుసి



**మణుగూరు,ఆగస్టు 20(మీడియా టుడే)**
మణుగూరు ఏరియాలోని సింగరేణి కంపెనీ పెట్రోల్ బంక్ నుంచి కార్మికులు, అధికారులకు ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతున్న పెట్రోల్ సౌకర్యాన్ని పునరుద్ధరించాలని ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి వై. రాంగోపాల్ డిమాండ్ చేశారు. కంపెనీ బంక్‌లో నాణ్యమైన పెట్రోల్ అందుబాటులో ఉండటం కార్మికులకు ఎంతో ఉపయోగ కరంగా ఉండేదని, సరఫరా నిలిపివేయడంతో ఇబ్బందులుఎదురవుతున్నాయని తెలిపారు. యాజమాన్యం వెంటనే పెట్రోల్ బంక్‌ను పునరుద్ధరించి కార్మికులకు యథావిధిగా సౌకర్యం కల్పించాలని కోరారు.అదేవిధంగా హెచ్‌పీ గ్యాస్ బుకింగ్‌ను ప్రస్తుతం ఉన్న 45 రోజుల పరిమితి నుంచి 21 రోజులకు తగ్గించాలని డిమాండ్ చేశారు. హెచ్‌పీ గ్యాస్ వినియోగదారులు 45 రోజుల వరకు బుకింగ్ కోసం వేచి చూడాల్సి వస్తుండగా, భారత్ గ్యాస్ వినియోగదారులకు 21 రోజులకే బుకింగ్ సౌకర్యం అందుబాటులో ఉందని తెలిపారు. ఈ వ్యత్యాసం వల్ల కార్మికులు, వారి కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని పేర్కొన్నారు. పెట్రోల్ సరఫరా, గ్యాస్ బుకింగ్ సౌకర్యాలు కార్మికులు, వారి కుటుంబాలకు నిత్యావసరమైనవని, యాజమాన్యం వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని వై. రాంగోపాల్ కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి మేకల ఈశ్వరరావు, జీఎం కమిటీ సభ్యుడు ఆవుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# కరివిరాల గ్రామంలో గంగమ్మ అమ్మవారి ప్రతిష్ఠా మహోత్సవం ఘనంగా నిర్వహణ

**నడిగూడెం, ఆగస్టు 20(మీడియా టుడే)-**
నడిగూడెం మండలం కరివిరాల గ్రామంలో శ్రీ పోతురాజు సహిత శ్రీ గంగమ్మ అమ్మవారి ప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కోదాడ మాజీ శాసనసభ్యులు శ్రీ బొల్లం మల్లయ్య యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై శ్రీ పోతురాజు సహిత శ్రీ గంగమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు.ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు మాట్లాడుతూ, గ్రామాల్లో ఆధ్యాత్మికతతో పాటు ఐక్యత, సోదరభావం పెంపొందించడంలో దేవాలయాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించే ఇలాంటి పుణ్య కార్యక్రమాలు ప్రజల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించడంతో పాటు గ్రామ ప్రజల మధ్య ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు.శ్రీ గంగమ్మ అమ్మవారి ప్రతిష్ఠా మహోత్సవాన్ని



ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులను, గ్రామ పెద్దలను, నిర్వాహకులను ఆయన అభినందించారు.

# పర్మిషన్ ఒకటి.. నిర్మాణం మరొకటి!

## అమీన్‌పూర్‌లో 'హెచ్‌ఎండీఏ పర్మిషన్' పేరుతో ఇష్టారాజ్య నిర్మాణం

## సెట్‌బ్యాక్‌కు చోటేది..? ఫైర్ ఇంజన్ తిరిగేదెక్కడ..? అధికారుల మౌనం ఎందుకు.

**అమీన్‌పూర్, ఆగస్టు 20 (మీడియా టుడే):**
నుమతి ఉందంటున్నారు.. కానీ నిర్మాణంలో నిబంధనలు కనిపించడం లేదనే ఆరోపణలు అమీన్‌పూర్‌లో కలకలం రేపుతున్నాయి. హెచ్‌ఎండీఏ పర్మిషన్ ఉందని చెబుతూ ఆరు అంతస్తుల భవన నిర్మాణం చేపడుతున్నప్పటికీ.. భవనం చుట్టూ కనీస సెట్‌బ్యాక్ లేకుండా నిర్మాణం కొనసాగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. అనుమతి పొందిన ప్లాన్‌కు, క్షేత్రస్థాయిలో జరుగుతున్న నిర్మాణానికి తేడా ఉందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**సెట్‌బ్యాక్ ఎక్కడ..అత్యవసర మార్గం ఏది?**
భవన నిర్మాణానికి అనుమతి తీసుకున్నామని చెబుతున్న నిర్మాణదారులు.. అత్యవసర పరిస్థితుల్లో ఫైర్ ఇంజన్, అంబులెన్స్ వంటి వాహనాలు సులభంగా చేరుకునేంత స్థలాన్ని వదిలారా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. భవనం చుట్టూ అవసరమైన ఖాళీ స్థలం లేకపోతే అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు సహాయక చర్యలు చేపట్టడం ఎలా సాధ్యమవుతుందని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.ఒకవేళ భవనంలో అగ్ని ప్రమాదం జరిగితే ఫైర్ ఇంజన్ అక్కడికి చేరుతుందా? భవనం చుట్టూ తిరిగి సహాయక చర్యలు చేపట్టేందుకు తగిన స్థలం ఉందా? అనే అంశాలపై అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు.

**'హెచ్‌ఎండీఏ పర్మిషన్ ఉందా'.. మరి నిబంధనలు పాటిస్తున్నారా?**
నిర్మాణదారులు హెచ్‌ఎండీఏ అనుమతి ఉందని చెబుతున్నప్పటికీ.. ఆ అనుమతి ఏ మేరకు ఉంది? ఎన్ని అంతస్తులకు అనుమతి ఇచ్చారు? ఆమోదించిన భవన నిర్మాణ ప్లాన్ ఏమిటి? అందులో చూపిన సెట్‌బ్యాక్‌లు క్షేత్రస్థాయిలో అమలవుతున్నాయా? ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటిస్తున్నారా? అనే విషయాలను సంబంధిత అధికారులు బహిర్గతం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

**మ్యాప్ ఒకటి.. నిర్మాణం మరొకటా?**
అనుమతి పొందిన మ్యాప్‌కు అనుగుణంగానే నిర్మాణం జరుగుతోందా? లేక అనుమతి సమయంలో ఒక విధంగా చూపించి.. క్షేత్రస్థాయిలో మరో విధంగా నిర్మాణం చేపడుతున్నారా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అనుమతులు, నిర్మాణ నిబంధనల అమలును పరిశీలించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులదేనని స్థానికులు పేర్కొంటున్నారు.

**అధికారుల క్షేత్రస్థాయి తనిఖీ ఏది?**
భవన నిర్మాణం కొనసాగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు ఇప్పటివరకు క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారా? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. సీఎంసీ, టౌన్‌ప్లానింగ్, హెచ్‌ఎండీఏ అధికారులు సంయుక్తంగా పరిశీలించి వాస్తవాలను వెల్లడించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.నిర్మాణం అనుమతులకు విరుద్ధంగా ఉంటే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని, అనుమతులకు అనుగుణంగానే నిర్మాణం జరుగుత ున్నట్లయితే ప్రజల్లో ఉన్న అనుమానాలను నివృత్తి చేయాలని కోరుతున్నారు.

**భద్రతా ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి అవసరం**
బహుళ అంతస్తుల భవనాల విషయంలో నిర్మాణ నాణ్యతతో పాటు అగ్నిప్రమాదాల సమయంలో ప్రజలను సురక్షితంగా బయటకు తరలించే మార్గాలు, అత్యవసర వాహనాల రాకపోకలకు అవసరమైన స్థలం, ఫైర్ సేఫ్టీ ఏర్పాట్లు తదితర అంశాలు కీలకమని స్థానికులు అంటున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కంటే నిర్మాణ దశలోనే నిబంధనలు పాటించేలా అధికారులు పర్యవేక్షించాల్సిన అవసరం ఉందని పేర్కొంటున్నారు.పర్మిషన్ ఉంటే ప్లాన్‌ను పరిశీలించాలిహెచ్‌ఎండీఏ అనుమతి నిజంగానే ఉంటే.. ఆమోదించిన ప్లాన్, అనుమతించిన అంతస్తుల సంఖ్య, సెట్‌బ్యాక్ వివరాలు, ఫైర్ సేఫ్టీ నిబంధనల అమలును అధికారులు పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు. అనుమతులకు విరుద్ధంగా నిర్మాణం జరుగుతున్నట్లు తేలితే వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.



**అధికారుల మౌనం వీడుతుందా?**
అమీన్‌పూర్‌లో జరుగుతున్న ఈ నిర్మాణంపై ప్రజల్లో నెలకొన్న అనుమానాలకు సీఎంసీ, టౌన్‌ప్లానింగ్, హెచ్‌ఎండీఏ అధికారులు వెంటనే సమాధానం చెప్పాలని స్థానికులు కోరుతున్నారు. "పర్మిషన్ ఉంది" అనే మాటతో వ్యవహారం ముగించకుండా.. అనుమతి పత్రాలు, ఆమోదిత ప్లాన్ ప్రకారం నిర్మాణం జరుగుతోందో లేదో స్పష్టం చేయాలని అంటున్నారు."సెట్‌బ్యాక్ నిబంధనలు పాటిస్తున్నారా? ఫైర్ ఇంజన్ చేరుకునేంత స్థలం ఉందా? అనుమతించిన ప్లాన్ ప్రకారమే నిర్మాణం జరుగుతోందా?" అనే ప్రశ్నలకు అధికారులు సమాధానం చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని స్థానికులు పేర్కొంటున్నారు. నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే చర్యలు తీసుకుంటారా.. లేక 'పర్మిషన్ ఉంది' అనే మాటతోనే వ్యవహారం ముగుస్తుందా? అన్నది వేచి చూడాలి.

# జిల్లా స్థాయి విజిలెన్స్ కమిటీ సభ్యురాలిగా పంజా కల్పన నియామకం

**తొర్రూరు, ఆగస్టు 20 (మీడియా టుడే)**
మహబూబాబాద్ జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీల నివారణకు ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీలో తొర్రూరు పట్టణానికి చెందిన పంజా కల్పన కు సభ్యురాలిగా అవకాశం లభించింది. ఈ సందర్భంగా పంజా కల్పన హర్షం వ్యక్తం చేశారు.ఎస్సీ మాల సామాజిక వర్గానికి చెందిన తనకు ఈ కీలకమైన కమిటీలో సభ్యురాలిగా అవకాశం కల్పించిన పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి కి, ఝాన్సీ రాజేందర్ రెడ్డి కి పంజా కల్పన ప్రత్యేక



కృతజ్ఞతలు తెలిపారు.తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన ఎమ్మెల్యే యశస్విని, ఝాన్సీ రాజేందర్ రెడ్డికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని ఆమె పేర్కొన్నారు. కమిటీ సభ్యురాలిగా తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ఎస్సీ, ఎస్టీ( వర్గాల హక్కుల పరిరక్షణకు, అట్రాసిటీ బాధితులకు సకాలంలో న్యాయం అందేలా తన వంతు కృషి చేస్తానని తెలిపారు.మహబూబాబాద్ జిల్లా కలెక్టర్, కమిటీ చైర్‌పర్సన్ స్నేహ శబరిష్ ఆధ్వర్యంలో ఈ కమిటీ పనిచేయనుంది. ఎస్సీ, ఎస్టీ(అట్రాసిటీల నివారణ) చట్టం అమలు, బాధితులకు న్యాయం, పరిహారం, పునరావాసం తదితర అంశాలపై కమిటీ సమీక్షించి, బాధితులకు అండగా నిలవనుంది.తనకు లభించిన ఈ అవకాశాన్ని సామాజిక బాధ్యతగా భావించి, అణగారిన వర్గాల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తానని పంజా కల్పన స్పష్టం చేశారు. అనంతరం కమిటీ సభ్యురాలిగా ఎన్నికైన పంజా కల్పనను తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, కమిషన్ సభ్యులు, ఎస్సీ కార్పొరేషన్ జిల్లా అధికారి శ్రీనివాసరావు, ఇతర జిల్లా అధికారులు శాలువాతో సన్మానించి అభినందించారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103